ప్రజాశక్తి

Vol. 1, no. 177

(Jun. 2, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 177

(Jun. 2, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No. 4486

16 పేజీలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 2—6—46 ఆదివారం [సంచిక 177

గమనిక
★
ఈవారం నుండి వారపత్రిక
వెల 3 అణాలు
మిగిలిన చందా వివరాలలో
మార్పులులేవు.
— మేనేజరు

2నెలల్లో ధాన్యం విడుదలచేస్తే బోనసులు

మద్రాసు, మే 31

ఆహార సమస్యనుగూర్చి శాసనసభలో వివిధ సభ్యుల గావించిన విమర్శలకు ప్రధాని జవాబుచెప్పారు. ప్రారంభంలో, రైతులకు కొన్ని సౌకర్యాలు కలుగజేస్తామని ప్రకటించారు. అవి:

1. జూన్, జులై నెలలలో తమవద్దనున్న అదనపు ధాన్యాన్ని విడుదలచేసే రైతులకు మణుగు 18 రు. 1 చొప్పున ప్రభుత్వం బోనసు యిస్తుంది.

2. సెప్టెంబరు అక్టోబరు నెలలలో కోతకువచ్చే పిదపపంటలకు [illegible] కొంత బోనసు అని యిస్తారు. రేట్లు తరవాత నిర్ణయిస్తారు. రహస్యంగా విల్వచేసుకోబడిన అదనపు స్టాకులు ఎక్కడెక్కడ ఉన్నాయో భోగట్టా చెప్పినవారికి ఉచితరీతిని బహుమానాలు యివ్వబడతాయని కూడా తెలియజేశారు.

యూరోపియన్లకు జవాబు

మొదట యూరపియన్ గ్రూపు సభ్యుల విమర్శలకు ప్రకాశంగారు జవాబుచెప్పారు. దేశంలో తగినన్ని స్టాకులు ఉండగానే ప్రొక్యూర్‌మెంటు చేయవలసిన అవసరం ఏమిటని ఫెరెల్లీ(యూరపియన్) ప్రశ్నించారు. ప్రకాశంగారు ఇంతవరకు ఆచరణలో ఉన్న పద్ధతివల్ల రైతుయొక్క అవసరాలు చూడకుండా ప్రొక్యూర్ చేయుడం జరిగిందనీ, రైతు అసంతృప్తితోనూ అనుమానంతోనూ సరుకును విడుదల చేయడంలేదనీ చెప్పారు. అందువల్ల కొత్త పద్ధతిని చేపట్ట వలసివచ్చిందన్నారు. మన రాష్ట్రంలో ఉన్న 3 కోట్ల 10 లక్షల యకరాలలో 1 లక్ష 80 యకరాలు మాత్రమే ఎందుకు అదనంగా సాగులోకి తేబడిందనే ప్రశ్నకు జవాబుచెబుతూ, ఇంతకుపూర్వంఉన్న ప్రభుత్వం యీ విషయంలో ఎక్కువశ్రద్ధ చూపెట్టలేదనీ ప్రస్తుత ప్రభుత్వం ఇంకా ఎక్కువభూమిని సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తుందనీ చెప్పారు. రైతులకూ, ఇతరులకూ ఒకేకొలత ప్రకారం రేషన్లు నిర్ణయించాలనికూడా ఫెరెల్లీ సూచించారు. దీనికి ప్రకాశంగారు, కష్టపడి పంటపండించే రైతుకు ఎక్కువరేషను ఇవ్వకపోతే, యితరులు మాడవలసి వస్తుందని జవాబుచెప్పారు. ధాన్యపుధరలు ఎక్కువచేస్తే, ప్రజలు బియ్యానికి ఎక్కువఖర్చు పెట్టుకోవాలిగనుక ధాన్యపుధరలు ఎప్పటిలాగే ఉంచవలసిందని ఫెరెల్లీ మరొక సూచనచేశారు. ప్రధాని జవాబు చెబుతూ, రైతుకూ అన్యాయం జరక్కుండా, ఇతర ప్రజలకూ అన్యాయం జరక్కుండా చూస్తామని హామీ యిచ్చారు. ఇప్పుడు అమల్లో ఉన్న వ్యాపారపద్ధతులనే ప్రభుత్వం ఉపయోగించుకోవలసిందంటూ ఫెరెల్లీచేసిన సూచనకు ప్రకాశంగారిలా జవాబు చెప్పారు.

ప్రభుత్వం: ప్రైవేటు వ్యాపారం

"ప్రభుత్వం ప్రైవేటువ్యాపారాన్ని అదుపు ఆజ్ఞలలో ఉంచనందువల్లనే దేశం ఇప్పుడీ స్థితిలో ఉంది. రేపు ప్రభుత్వం ప్రవేశపెట్టే చర్యలవల్లకూడా పెద్ద వ్యాపారస్థుల చర్యలు ఎంతవరకు అరికట్టబడునో చెప్పలేను. ప్రజలకు అపకారం జరగనివిధంగా వర్తకులు ప్రవర్తించాలి."

బ్లాకు మార్కెట్ చేసే మిల్లులను లాక్కుంటాం

మద్రాసు ప్రధాని ప్రకటన

ఎడ్వైజర్ల పరిపాలన పట్ల ప్రధాని వైఖరి

చాలామంది సభ్యులు ఎడ్వైజర్ల పరిపాలనను విమర్శిస్తూ ఉపన్యాసాలిచ్చారు. వాటికి ప్రధాని జవాబుచెబుతూ, నేరం అంతా వైస్రాయిదే నన్నారు. ఎందుకంటే, ఆహార సమస్యకూ, బట్టల కరువుకు, సంబంధించిన అధికారమంతా వైస్రాయి చేతుల్లో ఉందని చెప్పారు. ఐతే, ఎడ్వయిజర్లు కూడా, మార్పులు జరిగేటట్లు జాగ్రత వహించవలసిందన్నారు. కనుకనే యిప్పుడు కొత్త పద్ధతు లవలంబిస్తున్నామని చెప్పారు. గ్రామ కమిటీలే స్వయంగా ఆహార సమస్యను పరిష్కరించుకో వచ్చునన్నారు. దొంగమార్కెట్లను, అధికారులలంచగొండితనాన్ని గ్రామకమిటీలు నిర్మూలించ వచ్చునన్నారు. అధికారమంతా యీ కమిటీల చేతుల్లో ఉన్నట్లు మాట్లాడారు. పూర్వకాలపు గ్రామ స్వపరిపాలనా విధానం త్వరలోనే రాబోతూందనికూడా చెప్పారు.

ముస్లిం లీగర్లకు జవాబు

గ్రామ కమిటీలపట్ల ముస్లింలీగ్ సభ్యులు ప్రదర్శించిన వ్యతిరేక వైఖరికి ప్రకాశంగారు చక్కని జవాబు చెప్పారు. అందరికీ సంబంధించిన ఆహార సమస్య విషయంలో హిందువులు - ముస్లింలు సోదర భావంతో కలిసి పనిచేయడం అవసరమన్నారు. అట్టి ఐక్యత తప్పకుండా కుదురుతుందనే నమ్మకం తమకున్నదని చెప్పారు.

ధాన్యం మిల్లులలో దొంగ మార్కెట్లు జరగకూడదు.

ధాన్యం మిల్లులు, ఏధరకు కొన్నదీ, ఏధరకు అమ్మినదీ, సరియైన లెక్కలు చూపేటట్లు జాగ్రత్త వహిస్తామని ప్రకాశంగారు చెప్పారు.

"దొంగ వ్యాపారంచేసే మిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుంది. ప్రభుత్వమే వాటిని నడుపుతుంది."

అని కూడా వాగ్దానం చేశారు.

ఆహార పైరులకు బదులు లాభాల పైరులు పెంచే విషయంలో, యిక మీదట లాభాల పైరులు వృద్ధి కాకుండా ప్రభుత్వం చర్య తీసుకొంటుందనీ; దేవస్థానాల భూమినీ ఇతర ధర్మాదాయాలనూ ప్రభుత్వం తీసుకొని స్వయంగాసాగు చేయిస్తుందనీఅన్నారు. నీటి పారుదల సౌకర్యాలు లేనికారణంవల్ల బంజరుగా పడిఉన్న భూమిని స్వయంగాగాని, కౌళ్ళకిచ్చిగాని, సాగుచేయిస్తుం దన్నారు. వ్యవసాయదారులకు ఇనుపపనిముట్లు, పంపులు, మేలురకపు విత్తనాలు చౌకధరలకు, న్యాయమైన మొత్తాలలో అందజేయబడతాయి. బావులు త్రవ్వుకొని అదనపు పంటలు పండించే రైతులకు సబ్సిడీలు ఎక్కువ చేసే విషయం ఆలోచిస్తామన్నారు. బియ్యం అమ్మకంలో పొరపాట్లు లేకుండా చేసే విషయంఆలోచించి,యేర్పాటుచేస్తామన్నారు.

గ్రామకమిటీల విషయం ప్రసంగిస్తూ ఎట్టిపిర్యాదులురాకుండా చూచుటకు, ప్రజలందరికీ కమిటీలలో ప్రాతినిధ్యం ఉండేలా చూచుటకు, ఉత్తర్వులు పంపుతామన్నారు.

తర్వాత, ముస్లింలీగర్ల సవరణ వోటుకు పెట్టబడింది. అత్యధిక సంఖ్యాకులవోట్లతో అదివీగిపోయింది. కుమారరాజా ముత్తయ్య చెట్టియార్ ప్రవేశపెట్టిన సవరణను మంత్రివర్గం అంగీకరించింది. కామ్రేడ్ పిల్లలమర్రి తన సవరణను ఉపసంహరించుకున్నారు.

★

రాజ్యాంగ నిర్మాణసభకు జులైలో ఎన్నికలు

మదరాసు, మే 31

మదరాసు ప్రధానిప్రకాశంగారుకౌన్సిల్‌లో ఇలా ప్రకటించారు.

"రాజ్యాంగ నిర్మాణ సభకు ప్రతినిధులను ఎన్నుకొనేందుకు మదరాసు శాసన సభ జులై మూడోవారం సమావేశం కావలసి ఉంటుంది. ఎన్నిక వివరాలు ఇంతలోనే సిద్ధం చేయబడతాయి. ఏమైనా రాజకీయ పరిష్కారం కుదిరితేనే ఈ ఎన్నిక జరుగుతుంది."

కొందరు లీగు సభ్యులు ప్రశ్నించగా నామినేషన్లు జూన్ మధ్యలోజరుగుతాయని ఎన్నిక జులై మధ్యలో జరుగుతుందనీ, మాత్రమే తనకు తెలుసు నన్నారు. అంతకన్నా తన కెక్కువ తెలియదన్నారు.

చార్జీలు హెచ్చించాలని మేము కోరలేదు

రైల్వే కార్మికనాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, మే 31

అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ ఏక్షన్‌కమిటీ సభ్యులు డి. యన్. వైద్య, జ్యోతిబసు, మీర్జామహమద్ ఇబ్రహీం గారలు ఈక్రింది ప్రకటన చేశారు.

"రైల్వే చార్జీలు ఎక్కువ చేస్తేనే రైల్వే కార్మికుల కోర్కెలను తీర్చడానికి వీలవుతుందని రైల్వేబోర్డు, ప్రభుత్వ ఆర్థికసభ్యుడు వాదించడంసరికాదు. రైల్వేచార్జీలనుఏమాత్రం ఎక్కువ చేయకుండానే పదిలక్షల రైల్వే కార్మికుల స్థితిని బాగుపరచడానికి తగినంత డబ్బు ఇప్పుడుఉన్నది.

"మేము రైల్వేచార్జీలు ఎక్కువ చేయమని అడగనేలేదు. ఇంకా రైల్వే ప్రయాణీకులకు సౌకర్యాలు హెచ్చించమనే అడిగాము. ఈవిషయంలో ప్రజలకు స్పష్టపరుస్తున్నాము.

"మిషన్లు మొదలైనవాని అరుగుదలవల్ల ఏర్పడే నష్టాన్ని పూర్తి చేయడానికని ఏర్పరచిన అరుగుదలనిధి (డిప్రిసియేషన్ ఫండు)లో నూరుకోట్ల రూపాయలకుపైగా ఉన్నాయి. కొన్నాళ్ళయిం తరవాత ఉప్పుడున్న యంత్రాలనుమార్చి కొత్తవానిని ఏర్పరచేందుకని ఈ నిధిని ఉంచారు. ఉదాహరణకు చూడండి. ఒక ఇంజను లక్షరూపాయలకు కొంటారనుకోండి. అది నలభై ఏళ్ళు పనిచేస్తుంది. ఆ తర్వాత తిరిగి కొత్త ఇంజను కొనడానికి కావలసిన లక్షరూపాయలను, ఈనలభై యేళ్ళలో సంవత్సరానికి ఇంత అని డబ్బును తీసి ఉంచుతారు.

"ఇలాంటి పద్ధతి సాధారణంగా వ్యాపారములో ఉండదు. ఇంతేకాదు. అసలు అవసరమైన ఖర్చులకన్నా ఇందులో ఎక్కువ డబ్బే సమకూడుస్తున్నారు. 1944–45 లో యంత్రాల మార్పులకై వెచ్చించింది 8 కోట్ల 18 లక్ష లయితే 17 కోట్లు ఒక లక్ష డిప్రిసియేషన్ ఫండు క్రింద తీసుకున్నారు. ఇలా ఏటా మిగులుతున్నది. యాభై కోట్లకుపైగా రైల్వే కార్మికులకై ఇందులోనుంచి తీసుకోవచ్చును.

వడ్డీలు: ఇక వడ్డీగా రైల్వేలు వేరుచేసే డబ్బు విపరీతంగా ఉంది. రైల్వేలు వడ్డీకని ప్రతిఏటా 28 నుండి 30 కోట్ల వరకు పోయిన నలభై ఆరేళ్ళనుంచీ కేటా యిస్తున్నారు. అంటే ఇప్పటికి 1288 కోట్లయింది పెట్టుబడికన్నా, ఒకటిన్నరంతలు యిచ్చినా, ఇంకా ఏటా ఇన్నికోట్లు ఇవ్వవలసిందేనా? ఒకవేళ విదేశపెట్టుబడిదారులు పాలనఉందనుకున్నా ఇతర బ్యాంకులిచ్చే వడ్డీనే ఇవ్వవచ్చు. అలాఅయితే మరో పదికోట్లు మిగిలించ వచ్చును."

(వార్త పూర్తిగా రాలేదు)

లంచగొండి ఉద్యోగులపై తీవ్రచర్య తీసుకోవాలి

ధాన్య సేకరణలో ప్రభుత్వం అవలంబించవలసిన పద్ధతులు

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ప్రకటన

మే 27 వ తేదీన సమావేశమైన మద్రాసు శాసనసభలో ప్రధాని ప్రకాశంగారు ప్రస్తుత ఆహారపరిస్థితినిగూర్చి ఒక ప్రకటన గావించారు. దానిప్రకారం మన రాష్ట్ర ఆహారపరిస్థితి చాల విషమరూపం దాల్చిందని స్పష్టమౌతోంది.

ఈసంవత్సరం రాయలసీమజిల్లాలలో వర్షాభావం వలనను, సర్కారుజిల్లాలలో తుపాను వలనను పంటలు నాశనమయ్యాయి. మొత్తం ఆహారధాన్యాల తరుగు 16 లక్షల 80 వేలటన్నుల వరకూ పెరిగింది. ఇప్పుడున్న 12 ఔన్సుల రేషనునైనా నిలబెట్టడానికి అక్టోబరు నెలాఖరువరకు 12 లక్షల 72 వేలటన్నులు అవసరం. డిసెంబరు నెలలోగాని ప్రధానపంటలురావు గనుక డిసెంబరు నెలాఖరువరకు లెక్కకడితే 17 లక్షల 80 వేలటన్నులు కావాలి.

దిగుమతులు అదనంగా రావాలి

ఈ మొత్తం ధాన్యాన్ని సప్లయి చేయడానికి వున్న అవకాశాలను ప్రకాశంగారు తమ ప్రకటనలో ఈ విధముగా పేర్కొన్నారు:—

1. ప్రస్తుతం ప్రభుత్వం స్వాధీనంలో వున్న ఆహార ధాన్యాల స్టాకు మొత్తం. 6 లక్షల 21 వేల టన్నులు: వీటిలో బియ్యం 4 లక్షల 85 వేల టన్నులు: జొన్నలు వగైరా తృణధాన్యాలు 25 వేల టన్నులు: గోధుమలు గోధుమ పదార్థాలు కలిపి 12 వేల టన్నులు.

2. విదేశాలనుండి లేదా యితర రాష్ట్రాలనుంచి 1 లక్ష 16 వేల టన్నుల బియ్యం, 30 వేల టన్నుల గోధుమలు, 600 టన్నుల తృణధాన్యాలు మొత్తం 1 లక్ష 46 వేల 5 వందల టన్నుల ఆహార ధాన్యాలు సంపాదించుతాయని వాగ్దానాలున్నాయి.

3. ధాన్య సేకరణద్వారా 3 లక్షల టన్నుల బియ్యం, 36 వేల టన్నుల తృణధాన్యం లభిస్తుందని అంచనా వేయబడింది.

ఈ అవకాశాలన్నిటిని వినియోగించుకొన్నా అక్టోబరు నెలాఖరు వరకైనా కావలసిన 12 లక్షల 72 వేల టన్నులు లభించవు: రైతులవద్దనుండి ధాన్యాన్ని 3 లక్షల 36 వేల టన్నులు సేకరించినా మొత్తం 10లక్షల 4వేల టన్నులుమాత్రమే లభిస్తాయి. ఇంకా తరుగు 2 లక్షల 68 వేల టన్నులను సంపాదించాలి. ఈ తరుగు భర్తీ చేసుకోవడానికి, డిసెంబరులో గాని మన ప్రధాన పంటలు రావుగనుక అప్పటివరకు ప్రజలకు ఆహారాన్ని అందజేయడానికి యితర మిగులు రాష్ట్రాలనుంచిగాని, విదేశాలనుండిగాని దిగుమతులు రావడం చాల అత్యవసరమని. లేకపోతే ప్రమాదం తప్పదని ప్రకాశంగారు హెచ్చరించారు.

ఈసంవత్సరం వర్షాభావం, తుపాను వలన పంటలు బాగా నష్టపడడంతో యీసంవత్సరం యేర్పడినంత ఆహారధాన్యాల తరుగు ఏర్పడింది. ఈ ప్రత్యేక పరిస్థితులలో ఇతరప్రదేశాలనుండి రావలసిన ఆహారధాన్యాల దిగుమతులయొక్క ప్రాముఖ్యతను యెవరూ తక్కువ అంచనా వేయలేము. అయినప్పటికి ప్రధానంగా ఇతర ప్రదేశాలనుండి వచ్చే సహాయం కొరకే వేచియుండడం ప్రమాదకరం. ఈవిషయం ప్రధాన మంత్రిగారుగూడ తమ ప్రకటనలో అంగీకరించారు. విదేశాలనుండి అప్పటి క్రొత్త పంటలు పండకపోవడంవలన గాని, రవాణాసౌకర్యాలు సకాలంలో లభ్యంగాకపోవడంవలనగాని, యింక మరి యే యితర కారణాలవలనగాని

ధాన్యం స్టాకులు వశపర్చుకోవాలి
రేషన్ కొలతలు ఒకే ప్రమాణంలో వుండాలి

దిగుమతులు సకాలంలోను కావలసినంత రాకపోవచ్చు: అందుచేత రాష్ట్రంలో ధాన్యసేకరణపై సర్వశక్తులను కేంద్రీకరించాలి.

దొంగవ్యాపారుల స్టాకును వశపర్చుకోవాలి

ఈ సందర్భంలో ప్రకాశంగారి ప్రకటన కొంతవరకు లోపభూయిష్ఠంగావుంది. ధాన్యసేకరణ అవసరాన్ని గుర్తించినా, దానిని సంపూర్ణంగా జయప్రద మొనర్చి మిగులు ధాన్యాన్నంతా సేకరించడానికి ధైర్యయుతమైన సూచనలు పేర్కొనలేదు. ఈ రోజు ధాన్యంలో చాలభాగం మిల్లు యజమానుల, హోల్‌సేల్ వర్తకుల, జమీందార్ల, పెద్దపెద్ద భూస్వాముల చేతుల్లో వుండిపోయింది. వారి వద్దనున్న ధాన్యం స్టాకుయొక్క సరియైన లెక్కలను ప్రభుత్వ లంచగొండి ఉద్యోగులను కట్టుకొని ప్రభుత్వానికి ఇవ్వలేదు. తక్కువ అంచనాలు ఇచ్చి తతిమా ధాన్యాన్ని దొంగమార్కెట్టులో హెచ్చుధరలకు అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు. ఆహార ధాన్యాలలో దొంగ వ్యాపారాన్ని నిర్మూలించడానికి రాష్ట్రంలోని మిగులు ధాన్యాన్నంతా సేకరించడానికి ప్రభుత్వం ధైర్యంగా ముందుకు రావాలి. మిల్లుయజమానుల, హోల్‌సేల్ వర్తకుల, భూస్వాముల, జమీందారుల బహిరంగంగాను, రహస్యంగాను దాచబడి వున్న ధాన్యాన్నంతా కంట్రోలు ధరలకు ప్రభుత్వం వెంటనే స్వాధీన పర్చుకోవాలి. ఈ విషయంలో ప్రభుత్వ చర్యను తప్పించుకోవాలని ప్రయత్నించే వారిపైన, దొంగవ్యాపారం సాగించేవారి పైనకఠినచర్య గైకొనాలి. లంచాలుతీసుకొని తప్పుడు లెక్కలు తయారుచేయడానికి తోడ్పడిన ప్రభుత్యోగులను కఠినముగా శిక్షించాలి. నిరంకుశత్వానికీ, లంచగొండితనానికి దీర్ఘకాలంగా అలవాటుపడిన ప్రభుత్వోద్యోగుల హృదయాలు మార్చుకోమని విజ్ఞప్తి చేయడంవలన ఏమాత్రం పరిస్థితులు చక్కబడవు.

ప్రభుత్వంయొక్క బాధ్యతతోపాటు ప్రజలు తమ బాధ్యతలనుగూడ గుర్తించాలి. ప్రజాప్రభుత్వంగావించే ప్రజాచర్యలతో సహకరించాలి. దొంగవ్యాపారం ప్రభుత్వోద్యోగుల లంచగొండితనానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని, ఆందోళనను నిర్మించి ప్రజాప్రభుత్వానికి తోడ్పడాలి. ముఖ్యంగా రైతులు తమ దగ్గర వున్న మిగులు ధాన్యాన్నిఅంతా ప్రభుత్వానికి యిచ్చి ధాన్యసేకరణ జయప్రదం గావడానికి పూర్తిగా తోడ్పడాలి.

కష్టపడి పని చేసేవారికి అర్ధశేరు బియ్యం

బియ్యం రేషను 12 ఔన్సులనుంచి 10 ఔన్సులకుతగ్గించి మిగతా 2 ఔన్సులు గోధుమల రూపంలోగాని గోధుమ పదార్థాల రూపంలోగాని జూన్ 2 వ తేదీ నుండి యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు ప్రకాశంగారు ప్రకటించారు. గోధుమ రూపంలో రేషను తీసుకొనే వారికి బియ్యంకంటె చౌకగాగూడ సప్లయి చేయబడుతుందని ప్రకటించారు. గోధుమలవాడుకను అలవాటుపడని పేద ప్రజా సామాన్యం విషయంలో కొంత చిక్కువున్నా, ప్రభుత్వం గావించిన యీ నిర్ణయం ప్రస్తుతపరిస్థితులలో సరియైనదే. మధ్యతరగతి, పై తరగతుల ప్రజలందరూ గోధుమ రూపంలో 2 ఔన్సులు తీసుకొనేటట్లు బాగా ప్రచారం చెయ్యాలి. ఆవిధంగా జేసినప్పుడు కాయకష్టం గావించే కార్మికులు, యితరవృత్తిదారులకు ప్రభుత్వంఇస్తానన్న 4 ఔన్సుల అదనపు రేషను బియ్యంలో ఇవ్వడానికి అవకాశం వుంటుంది. అంతవరకు జొన్నలు వగైరా తృణధాన్యముల రూపములో నైనా 4 ఔన్సుల అదనపురేషను కాయకష్టం జేసే కార్మిక తరగతులకు సప్లయి చేయాలి. లేకపోతే 12 ఔన్సుల రేషనుతో కాయకష్టంగావించే కార్మికులు జీవించడం దుర్లభమౌతుంది. బియ్యంలో సప్లయి అయ్యేంతవరకు 4 ఔన్సుల అదనపు రేషను తృణధాన్యాలలోనైనా తప్పనిసరిగా కార్మికులు తీసుకొనేటట్లు ప్రచారం చెయ్యాలి.

రేషను కార్డుల సౌలభ్యంకొరకు, డిపోల వర్తకులు దగాచేయకుండా వుండేందుకు ప్రజల కర్థమయ్యేటట్లు రేషను కొత్త ప్రమాణాలను అన్నిప్రదేశాలలో ఒకేమాదిరి ప్రవేశపెట్టడం అవసరం. బేసిక్ రేషను (బియ్యం, గోధుమలు, యితర తృణధాన్యాలు కలిపి) 3/8 శేరు (మూడునవుటాకులు లేక గిద్దలు) కాయకష్టంజేసే కార్మికులకు అదనపురేషనుతో గూడకలిపి అర్ధశేరు అన్ని ప్రదేశాలలో యిచ్చేటట్లు ప్రభుత్వం నిర్ణయించాలి. అప్పుడు అన్నిప్రదేశాలలోను ప్రజలకందరికీఅర్థమయ్యే ఒకే కొత్తమానం వుంటుంది.

గోధుమలను ఆహారంలోఒకభాగంగా తప్పక వాడాలనడంతోపాటు ప్రజలలో వేరుశనగ, చిలగడదుంపలు, కర్రపెండలం వగయిరా ఉపాహారాలను ప్రతిదినం ఉపయోగించడానికి అలవర్చుకోవాలని తీవ్రప్రచారం చెయ్యాలి. రేషనుడిపోల ద్వారా యీ ఆహారపదార్థాలు చాలినంత సప్లయి అయ్యేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. ఉపాహారాలను విరివిగా వాడమంటూ వాటి సప్లయి బాధ్యత తీసుకోకపోవడంలోఅర్థంలేదు. విరివిగా వాటిని సప్లయిచేయడానికి పూనుకొంటామని ప్రకాశంగారు తమ ప్రకటనలో వాగ్దానంచేయడంవలన యిక ముందు అవిసప్లయిఅవుతాయని ఆశించవచ్చును.

ప్రస్తుతం ధాన్యం ధరలు పెంచవసరం లేదు

వడ్లు, బియ్యం, జొన్నలు వగైరా తృణధాన్యాల ప్రస్తుతపు ధరలు పండించే రైతులకు గిట్టుబాటుగా లేవు కాబట్టి పెంచాలని మిల్లు యజమానులు, జమీందార్లు, పెద్దపెద్దభూస్వాములు, దక్షిణాదిన మిరాశీదార్లు ఆందోళన ప్రారంభించారు. ఇటీవల మద్రాసులో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసువారు గూడ ధాన్యంబస్తా కనీసం రు 13 ల వరకైనా పెంచాలని తీర్మానించారు. ఈ విషయంలో ప్రధాని ప్రకాశంగారు ధరలు పెంచడం యీ సంవత్సరానికి అనవసరమని, కష్టించిపండించిన రైతు ప్రజాసామాన్యం చాలవరకు ధాన్యాన్ని అమ్మేసారని, అందుచేత ధరల పెంపుదల వారికేమీ లాభించదని, తెల్పుతూ

(మిగతా 4 వ పేజీలో)

బ్రిటిష్ - ఇండియన్ పెట్టుబడిదార్ల ఒడంబడిక

బ్రిటిష్ ప్రతిపాదనల వెనకనున్న ఆర్థిక సంబంధాలు

అరుణ్ బోస్

బ్రిటిషు మంత్రుల ప్రతిపాదనలవల్ల మనకు స్వాతంత్ర్యమొస్తుందా? దీనికి జవాబు తెలుసుకోవాలంటే, ముఖ్యంగా మూడు విషయాలను పరిశీలించాలి.

1. ఫలానా తేదీనాటికి స్వాతంత్ర్యం ఇస్తామని బ్రిటిష్ మంత్రులు ప్రకటించారా?

2. ఫలానా తేదీనాటికి బ్రిటిష్ సైన్యాలను తరలింపుకు పోతామని స్పష్టీకరించారా?

3. రాజకీయాధిపత్యానికి ఆర్థిక శక్తి మూలంకాబట్టి, భారతదేశంలో బ్రిటిష్ పెట్టుబడి యొక్క పట్టును వదలిస్తామని విశదీకరించారా?

ఇందులో మొదటి రెండు ప్రశ్నలకూ సమాధానం అందరికీ తెలుసు. భారత స్వాతంత్ర్యానికిగానీ, బ్రిటిష్‌సేనలు ఉపసంహరణకుగానీ తేదీ నిర్ణయంలేదు.

ఇక భారతదేశంలో బ్రిటిష్ పెట్టుబడిని గూర్చిన సమస్య ఢిల్లీ, సిమ్లా సమావేశాలలో చాలా తక్కువగా చర్చించబడింది.

ఆర్థిక ఒడంబడిక

ఇందుకు కారణం వేరెవ్వరో కాదు. బ్రిటిష్ పెట్టుబడిదార్లకూ, ఇండియా పెట్టుబడిదార్లకూ మధ్య ఒక ఒడంబడిక కుదిరింది. దీనితో బ్రిటిష్ పెట్టుబడిదార్లు ఇండియానుంచి వెళ్ళిపోవడంకాక, ఇండియాలో తమ వర్తక వ్యాపారాలను పెంపొందించుకుంటారు.

1945 జూన్‌లో కాంగ్రెస్ నాయకులు జైళ్ళలోవుండగానే నప్ఫీల్డు - బిర్లా ఒడంబడిక జరిగింది. డిసెంబరులో ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్‌వారికి టాటా కంపెనీకి మధ్య మరో ఒడంబడిక జరిగింది.

బ్రిటిష్ పెట్టుబడిదార్లతో చేసుకున్న ఈ ఒడంబడికలను, ఇండియా పెట్టుబడిదార్లు ప్రజాభిప్రాయానికి వెరచి, ఇంకా బయట పెట్టలేదు. ఏదో ఒక రాజకీయ ఒడంబడిక కూడా కుదిరాక, ఏదో జాతీయ ప్రయోజనాలను కాపాడిన వారిలాగా బయటపెడదామని వారి ఉద్దేశం.

ఈ ఒడంబడిక అసలు ఎలా కుదిరిందో, దీనిమీద బ్రిటిష్‌మంత్రుల ప్రతిపాదనలు మనల్ని రాజకీయంగా ఎక్కడికి తీసుకుపోతున్నాయో పరిశీలించుదాం.

ఇండియా పెట్టుబడిదార్లు తలెత్తారు

భారత ప్రజానీకంలో పొంగిలువారుతున్న బ్రిటిష్ వ్యతిరేకతతోపాటు, తమ సైన్యంలోను పోలీసు బలగంలోనుకూడా తలెత్తుతున్న స్వాతంత్ర్య చైతన్యాన్ని బ్రిటిష్‌వాళ్లు గమనించారు. ఇంకా భారత పారిశ్రామికాభివృద్ధిని పాత పద్ధతులలో అడ్డగించుతూ ఇండియాను మార్కెట్టుగా మాత్రమే పరిగణిస్తే తమ ప్రయోజనాలన్నింటినీ వదలుకోవలసి వస్తుందనీ భయపడ్డారు. రాజకీయంగాకూడా తమ పాత పంథాను మార్చుకోకపోతే భారతదేశాన్నే కోల్పోవలసి వస్తుందని కూడా గుర్తించారు.

అదీకాక, యుద్ధకాలంలో ఇతర దేశాలనుండి సరఫరాలు లేకపోవడంవల్ల బ్రిటిషువాళ్ళు భారతదేశంనుంచే అధికంగా తమకు కావలసిన వస్తువులన్నీ అంతులేని ధరలకు కొనుక్కోవలసివచ్చింది. ముడిపదార్థాలేగాక బట్టలూ, గోనెసంచులూ, యంత్రభాగాలు కూడా కొనుక్కున్నారు.

దీనితో భారత పెట్టుబడిదార్లు విపరీత లాభాలు తీశారు. మధ్యరకం వ్యాపారసంస్థలు పెద్దపెద్ద సంస్థలయినాయి. బొంబాయిలో వున్న 61 బట్టల మిల్లులు వాటి మొత్తం పెట్టుబడికి 6½ రెట్లు అధికంగా 1940-44 లలో లాభాలు తీశాయి. యుద్ధానికిపూర్వం 1939 లో వీళ్ళు సంపాదించిన లాభాలతో పోల్చినట్లయితే 1941లో 9 రెట్లు, 1942 లో 20 రెట్లు, 1943 లో 50 రెట్లు, 1944 లో 40 రెట్లు ఎక్కువగా లాభాలు వచ్చాయి.

ఇంజనీరింగు సంస్థలు సగటున సంపాదించిన లాభాలు, 1939 లాభాలకు రెట్టింపు వుంటాయి.

భారత పెట్టుబడిదార్లకు బ్రిటిష్ సంకెళ్లు

దీన్ని బట్టి, భారత పెట్టుబడిదారులు ఇండియానంతటినీ చేతబట్టుకొని పెద్ద పెద్ద పరిశ్రమల్ని సాగించడానికి చాలినంత ధనం సంపాదించారు.

తమ వస్తువులను బ్రిటిష్‌వాళ్ళకు అమ్మడముద్వారా రు. 1750 కోట్ల విలువగల

బ్రిటిష్ మోటార్లకు స్వదేశీ పేర్లు
ఇంగ్లీషు మందులకు ఇండియా ముద్రలు

స్టెర్లింగు నిల్వలను సంపాదించారు. ప్రపంచంలోని గుత్తపెట్టుబడిదారులలో భారత పెట్టుబడిదార్లకూడా స్థానం ఏర్పడింది.

ఇదంతాచూస్తే, ఇంగ్లీషువాళ్ళకు తల కంటగించింది. భారత పారిశ్రామికాభివృద్ధిని అరికట్టబూనుకున్నారు. భారత పెట్టుబడిదార్లకు కాగితపునోట్లు ఇచ్చి, పరిశ్రమలను పెంపొందించడానికి వీలులేకుండా యుద్ధకాలపు చట్టాలు చేయించారు.

యంత్రాల సరఫరాకు అవకాశం లేదనే సాకుతో, యుద్ధకాలంలో విమానాలు, కార్లు, రైల్వేఇంజన్లు చేసే పరిశ్రమలు భారతదేశంలో ఏర్పడకుండా బ్రిటిషువాళ్లు అడ్డువచ్చారు.

కొత్త ఒడంబడికకు సన్నాహాలు

కాని: 1942—43 లలో కొంతమంది అమెరికన్ పెట్టుబడిదార్లు తమ యంత్రాలను అమ్ముకోడానికిగాను, భారతదేశంలో పరిశ్రమలను పెంపొందించవలసిందని భారత పెట్టుబడిదార్లను ప్రోత్సహిస్తూ వచ్చారు. దీంతో భారతప్రభుత్వానికి తల తిరిగిపోయి, లండన్‌లో వున్న భారతదేశపు స్టెర్లింగు నిల్వలు అమెరికన్ డాలర్లకోసం మార్చడానికి వీలులేదని స్పష్టపరచింది.

కాని, ఈతాత్కాలికఏర్పాట్లు ఎంతోకాలం పనిచెయ్యవనే వుద్దేశంతో, బ్రిటిష్ వాళ్ళు 1944లో దీర్ఘకాలం పద్ధతులకోసం ఆలోచనలు సాగించారు.

అప్పుడప్పుడే బ్రిటిష్‌వాళ్ళు యుద్ధంలో గెలుపొందసాగారు. భారతదేశం యుద్ధప్రమాదం నుంచి బయటపడింది. అదివరకే బ్రిటిష్‌వాళ్ళు అగస్టు తిరుగుబాటును అణచివేసి భారత పెట్టుబడిదార్లు తమ రాజకీయాధి

వేవెలుతో ఒక రాజకీయ ఒడంబడిక కోసం ప్రయత్నించారు. కాని వైస్రాయి ఆ విషయం కారాన్ని గుర్తించేలాగా చేసారు. వీటన్నిటినీ బట్టి ఇక ఇండియాపెట్టుబడిదార్లు తమతోనే సంప్రదిస్తారని బ్రిటిష్ వాళ్ళనుకున్నారు.

సరిగా అంతే జరిగింది. పాత జాతీయవాది బిర్లా, 1942 లోనే జాతీయవాదిగా తయారయిన టాటా బ్రిటిష్‌వాళ్ళతో త్వరత్వరగా సంప్రదింపులు సాగించారు. 1943 చివరకల్లా చాటుమాటు ఏర్పాటులన్నీ పూర్తి అయినాయి.

బిర్లా టాటాల నాయకత్వాన 1945 మేలో బ్రిటన్ అమెరికాలకు వెళ్ళిన భారత పారిశ్రామిక రాయబారవర్గం తన పాత్రను నిర్వహించింది. బ్రిటిష్ పెట్టుబడిదార్లు తమ వైఖరిని మార్చుకున్నారని ఈ రాయబార వర్గం కొనియాడింది; అమెరికావాళ్ళు పట్టీ పట్టనట్లు ఊరకున్నారని నిందించింది.

1943—44 లలో లార్డు నప్ఫీల్డు ఇండియాకు దొంగచాటుగా వచ్చి పోయాడు.

గాంధీగారి వ్యతిరేకత

1946 ఏప్రిల్, మే నెలలలో గాంధీజీ

లో చర్చించడానికి తిరస్కరించి, భారతదేశ ఆర్థిక పునర్నిర్మాణకార్యక్రమంలో తన షరతులమీద సహకారం చేయవలసిందని కోరాడు.

వేవెలు గాంధీజీని మోసగించలేకపోయాడు గాని, భారత పారిశ్రామికులను మాత్రం వలలో వేసుకున్నాడు.

ఈ విషయంలో గాంధీజీ 1946 మే 7 వ తేదీన ఒక ప్రకటన చేశారు:

"ఇండియాలోని చిన్న పెట్టుబడిదార్లుగానీ, పెద్దపెట్టుబడిదార్లుగానీ బ్రిటిష్‌వాళ్ళతో భాగాలు కలిసినందువల్ల స్వరాజ్యంరాదు. ఇండియాలో బ్రిటిష్ ప్రభుత్వం దోచుకొనేదాంట్లో భాగం లాభాలను వదులుకోగలిగినప్పుడే స్వాతంత్ర్యం వస్తుంది.

"కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు జైలు గోడల మధ్య వున్నంతకాలం ఇంగ్లాండు, అమెరికాలకు పోకూడదని చెప్పిందే ఈ అనధికార రాయబారవర్గం (బిర్లా మొదలగువారు) బ్రిటిష్ పారిశ్రామిక పరిస్థితిని పరిశీలించడానికి గాని, బ్రిటిష్‌వాళ్ళతో లజ్జాకరమైన ఒడంబడిక చేసుకుంటానికిగానీ ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యకూడదు."

బిర్లా దీనికి మాటిగా సమాధానం చెప్పారు: "పీరాక రాజకీయ ఒడంబడిక చేసుకోలేకపోతే, నేను ఎల్లకాలంవేచి వుండలే"నన్నాడు

భారత పారిశ్రామికుల లొంగుబాటు

ఈ పరిస్థితుల్లో వైస్రాయి వేవెలూ, బొంబాయి కొత్తగవర్నరు కోల్విల్లీ ఇంగ్లీషు పెట్టుబడిదార్లు, ఇండియా పెట్టుబడిదార్లు— అంతా భాగాలు కలిసి, భారతపరిశ్రమల వలి

వృద్ధి పొందించడానికి సుముఖత్వం చూపించారు. ఇందు కనుకూలంగా వేవెలు 1945 డిసెంబరులో కలకత్తాలో జరిగిన భారత వాణిజ్యమండలి సమావేశంలోను, కోల్విల్లీ 1946 మార్చిలో జరిగిన బొంబాయి వాణిజ్య మహాసభలోనూ ఉపన్యసించారు.

బిర్లాగారి దినపత్రిక "హిందూస్థాన్ టైమ్సు" లో 1946 ఏప్రిల్ 11 న అతని ఈక్రింది ఉపన్యాసం ప్రకటించబడింది.

"ఇండియాలో బ్రిటిషు పెట్టుబడి నేడు మొత్తం రు 300 కోట్లుంది. దీన్ని భారత భారతదేశం స్వాధీనం చేసుకుంటుందని నేను నమ్మను. బ్రిటిషు సంస్థలు యధాప్రకారం పనిచేస్తునేవుంటాయి. (నిజానికి బ్రిటిషు పెట్టుబడి బిర్లా చెప్పినదానికి రెట్టింపువుంది.)

నప్ఫీల్డు - బిర్లా కూటమి

భారతదేశంలో బట్టలమిల్లులు, జ్యూట్ మిల్లులు, ఓడల పరిశ్రమ, పంచదార, సైకిళ్లు, ఇన్సూరెన్సు, పత్రికలు మొదలుకొని కాఫీహోటళ్ళదాకా బిర్లాలకు పెద్దపెద్ద కంపెనీలమొత్తంపాతికవున్నాయి. యుద్ధకాలంలో ఎక్కువగా లాభాలుతీసి, యివి మరీ పెరిగాయి.

ఇక - అటు ఇంగ్లాండులోను, బ్రిటిషు సామ్రాజ్యంలోను నప్ఫీల్డు స్థానంకూడా ఇలాంటిదే. కార్లు మొదలయిన యంత్రాలు తయారుచేసే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు వీళ్ళ చేతుల్లో వున్నాయి.

ఈ ఒడంబడికల ఫలితంగా నిజానికి నప్ఫీల్డులే మన పరిశ్రమ లన్నింటినీ తమ చేతిలో పెట్టుకుంటారు: ఈ క్రింది సంగతులు చూస్తే యిది బోధ పడుతుంది.

★ ఒక నియమిత కాలంవరకు, అంటే 15 ఏళ్ళకు మించకుండా లాభాల్లో నప్ఫీల్డులకు «మంచివాటా» రావాలి.

★ నమూనాల క్రిందా, ఉత్పత్తిహక్కుల క్రిందా నప్ఫీల్డులకు రాయల్టీ లివ్వాలి. అంటే నిజంగా భారతదేశంలో మోటారు ఉత్పత్తి చేయాలంటే (యంత్రభాగాలు కాకుండా) నప్ఫీల్డులకు పెద్ద మొత్తాలు ముట్టజెప్పాలి.

బ్రిటిష్ కార్లకు స్వదేశీపేర్లు!

అసలు భారతదేశంలో మోటారు పరిశ్రమను నెలకొల్పాలనేవుద్దేశం నప్ఫీల్డులకులేదు.

"ఆర్థిక పరిస్థితుల్నిబట్టి భారతదేశంలో ఏ యంత్రభాగాలను తయారు చెయ్యడానికి వీలులేదో వాటిని నప్ఫీల్డు సంస్థలు ఇంగ్లాండులో తయారుచేసిపంపాలి. ఏ యే భాగాలు ఇండియాలోచెయ్యవలసిందీ నప్ఫీల్డువిశ్వాలు నిర్ణయించాలి" అని బ్రిటిష్ పెట్టుబడిదార్ల పత్రిక «కాపిటల్» 1946 జనవరి 8 న వ్రాసింది.

అంటే, భారతదేశంలో కార్లు తయారు కావన్నమాట. ఇంగ్లాండులో నప్ఫీల్డు తయారుచేసి పంపిన యంత్రభాగాలను మనదేశంలో అతికించి, వాటికే ఇండియాలో తయారైన కార్లని పేరు పెడతారన్నమాట.

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్‌తో టాటా తతంగం

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీసు బ్రిటిష్ సామ్రాజ్య పరిపాలనకు వెన్నెముకలాంటిది. బ్రిటిష్ సామ్రాజ్యంలోకల్లా ఇదే పెద్దవ్యాపార సంస్థ. దీనికి జర్మనీతోను, అమెరికాతోను కూడా గట్టి సంబంధాలున్నాయి. బ్రిటిషు

(మిగతా 4 వ పేజీలో)

ఆహారకమిటీలను ప్రజలే ఎన్నుకోవాలి

(2 వ పేజీ తరువాయి)

యీ సంవత్సరం ధాన్యం ధరలు పెంచబడవని ప్రభుత్వ నిర్ణయంగా ప్రకటించారు. ఇది సరియైన దృక్పధము. ఎందుచేతనంటే ప్రకాశంగారే చెప్పినట్లు ఎటువంటి ధరల పెంపుదల ధాన్యవర్తకులకు లాభించుతుందిగాని కష్టించిపండించిన రైతుప్రజాసామాన్యానికి లాభించదు. అంతేగాకుండా పేదప్రజాసామాన్యానికి బియ్యం ధరలు అందుబాటులో లేకుండా పోతాయి. చాలీచాలని రేషనుతో బాధపడే పేద ప్రజాసామాన్యానికి గోరుచుట్టమీదరోకటి పోటుగా పరిణమిస్తుంది. ధాన్యం ధరలను పెంచితే.

అధికాహారోత్పత్తికి జమీందార్ల అడ్డంకులు తొలగించాలి

అధికాహారోత్పత్తి విషయంలో అడ్వైజర్ల పరిపాలననాటి అసంతృప్తికరమైన సూచనలనే ప్రకాశంగారుగూడ యేకరువు పెట్టడం విచారించవలసిన విషయం. ఆహారసమస్యను సమగ్రంగా పరిష్కరించడంలో అధికాహారోత్పత్తి పాత్ర యెంతేనివుంది. అడ్వైజర్ల పరిపాలనక్రింద అధికాహారోత్పత్తి నామమాత్రమేనని చెప్పాలి. ఇంతకన్నా ఎన్నోరెట్లు ప్రజాప్రభుత్వం ముందుకు పోవాలి. ప్రభుత్వం, జమీందార్లక్రింద వున్న ప్రతి సెంటు బంజరుభూమిని సాగులోనికి తేవడానికి వెంటనే పూనుకోవాలి. ఇందుకు జమీందార్లు, లంచగొండి ప్రభుత్వోద్యోగులు కల్గించే అడ్డంకులన్నిటిని ధైర్యోపేతంగా తొలగించాలి.

ఎస్టిమేటు అయిన జమీందారీ చెరువుల మరమ్మతులన్నిటిని వెంటనే ప్రభుత్వమే ప్రారంభించాలి: మైనరు ఇర్రిగేషన్ ప్రాజెక్టులను అన్ని ప్రాంతాలలోను ప్రారంభించాలి. మేజరు ఇర్రిగేషను ప్రాజెక్టుల నిర్మాణానికి ఒక స్కీము తయారుచెయ్యాలి.

పిదప పంటలు ఉత్సాహకరంగా పండించడానికి రైతులు ముందుకురావాలంటే యిప్పుడు ప్రభుత్వం యిచ్చే (యెకరం 1కి రు 15/- లు) నామమాత్రం సబ్సిడీ చాలదు. వ్యవసాయదారులకు కావలసిన పెట్టుబడి కొంత ఉచితంగాను తక్కువవడ్డీతో సప్లయిచేయాలి: వ్యవసాయపనిముట్లను విరివిగాను చౌకధరలకు సప్లయిచేసే బాధ్యతనుతీసుకోవాలి. అధికంగా పండించే రైతులకు బోనసు యివ్వాలి: పిదప ధాన్యాల ధరలు మామూలు ధాన్యాల ధరలతోపాటు గ్యారంటీ చెయ్యాలి. పిదప పంటలు పండించడానికి ముందుకొచ్చే రైతులకు అన్నివిధాలా తోడ్పడాలి.

సమగ్రమయిన అధికాహారోత్పత్తికి ఈవిధమైన ప్రజాప్లానుతో ముందుకు రావాలనిప్రకాశంగారిని కోరుతున్నాము. ప్రజాప్లానుకొరకు ఆందోళన సాగిస్తూనే యిప్పుడున్న కొద్ది అవకాశాలనైనా ఉపయోగించుకొని దేశభక్తితో రైతులు పిదప పంటలు పండించడానికి, యితర విధాల అధికాహారోత్పత్తి గావించడానికి ముందుకు రావాలి. అప్పుడు మన ప్రజలను కరువు రాకాసి వాతబడకుండా కాపాడుకోగల్గుతాం.

ఆహారసమస్య-ప్రజాసహకారం

ఆహారసమస్యా పరిష్కారంలో ప్రజల సహకారానికి మద్రాసుప్రభుత్వం గావించిన సూచనలను ప్రకాశంగారు ఆహార పరిస్థితిపై అసెంబ్లీలో గావించిన స్టేటుమెంటుతోపాటు ప్రకటించారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులతో గూడిన గ్రామ, తాలూకా, జిల్లా ఆహారకమిటీలు ఏర్పరచబడుతాయి. ధాన్యసేకరణ, రేషనింగు వగయిరా ధాన్యం పంపకము, పంచదార, కిరోసిన్, గుడ్డలు మొదలు వగైరా జీవితావసర వస్తువులు, వ్యవసాయమునకవసరమైన ఇనుప పనిముట్లు-పంపకం యివన్నీ గూడ సాధ్యమైనంత వరకు యీ కమిటీల అధ్వర్యముక్రిందనే నిర్వహించ ఉద్దేశింపబడింది. ధాన్యసేకరణలో రైతులకు లంచగొండులైన గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసర్లవలన గలిగే కష్టాలను తొలగించడానికి, కుటుంబానికి వ్యవసాయఖర్చులకు సరిపోయేంత ధాన్యాన్ని మిగిల్చి మిగులు ధాన్యాన్నే రైతులనుండి సేకరించడానికి, ధాన్యసేకరణ పద్ధతికి రైతులు తోడ్పడేందుకు గ్రామకమిటీలు కొంతవరకు తోడ్పడుతాయి. అదే విధంగా రేషనుకార్డుల పంపకం యేర్పాటులన్నియీకమిటీల అధ్వర్యముక్రిందనే వుంచుటవలన చాలవరకు రేషనింగులోని అనవసర యిబ్బందులు తొలగించవచ్చు. అంతేగాకుండా కిరసిన్ వగయిరా జీవితావసర వస్తువులు, వ్యవసాయమునకుపకరించు యినుప పనిముట్లు ప్రజలకు అత్యవసరమైన గుడ్డల పంపకంగూడ, యీ కమిటీల ద్వారానే సాధ్యమైనంతవరకు జరగాలనడం మూలాన కొంతవరకు వీటి పంపకంలో అక్రమాలు, యిబ్బందులుగూడ తొలగించవచ్చును. ఈ విధంగా అడ్వయిజర్ల పరిపాలనక్రింద యేర్పరచిన నామమాత్రపు ఆహారకమిటీలకంటే ప్రకాశంగారు సూచించిన ఆహారకమిటీలు యెక్కువ ప్రయోజనకారిగా వుంచవచ్చును. ఆహారసమస్యా పరిష్కారానికి ప్రజల సహకారాన్ని గడించడంలో యెంతో తోడ్పడవచ్చును.

ఆహారకమిటీలను ప్రజలు ఎన్నుకోవాలి
అధికారుల పెత్తనం తగ్గాలి

మొత్తంమీద గ్రామ, తాలూకా, జిల్లా ఆహారకమిటీలను ధాన్యసేకరణ, రేషనింగు, జీవితావసర వస్తువుల పంపకం మున్నగు ముఖ్య బాధ్యతలు, అధికారాలతో యేర్పరచబోతున్నప్పటికి, వీటికున్న హద్దులనుగూడ గుర్తించాలి. గ్రామ, తాలూకా, జిల్లా ఆహారకమిటీల నిర్మాణం హెచ్చుగా తహశీల్దారు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, జిల్లా కలెక్టర్లమీదనే ఆధారపడి వున్నాయి. ఉదాహరణకు గ్రామ కమిటీల సభ్యులను తహశీల్దారు నామినేట్ చేస్తారు. అలాంటప్పుడు ప్రజల నిజమైన ప్రతినిధులు గ్రామ కమిటీలలో లేకుండా పోవచ్చును. కాబట్టి ప్రజలు యెన్నుకున్నవారితో కూడిన గ్రామ కమిటీని తహశీల్దారు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు తప్పనిసరిగా అంగీకరించాలి.

తాలూకా కమిటీల నిర్మాణంలో లోపము ఏమంటే రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు అధ్యక్షులుగాను, తహశీల్దారు కన్వీనరు (దాదాపు కార్యదర్శి)గాను తప్పనిసరిగా వుండాలనడం. వారికి కమిటీ కంటె సర్వాధికారాలు వుండడంవలన తాలూకా కమిటీలలోని ప్రజాప్రతినిధులు సలహాదారులుగా మాత్రమే వుండిపోతారు. అంత్యనిర్ణయాలు ప్రభుత్వోద్యోగులకే అవుతాయి. అలా గాకుండా తాలూకా కమిటీకే సర్వాధికారాలు వుండాలి. తహశీల్దారు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అధ్యక్ష కార్యదర్శులుగా వున్న తాలూకా కమిటీ నిర్ణయాలను అమలుజరిపే కార్యనిర్వాహకులుగా మాత్రమే వుండాలి. అదే విధంగా జిల్లాకమిటీల నిర్మాణముగూడ వుండాలి. జిల్లాకలెక్టరుకు యివ్వబడ్డ సర్వాధికారాలు తొలగించి జిల్లాకమిటీలకు అంత్యనిర్ణయాధికారాలు యివ్వాలి. జిల్లా కలెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసరువగైరా ప్రభుత్వోద్యోగులు జిల్లాకమిటీ గావించే నిర్ణయాలను అంగీకరించి తప్పనిసరిగా అమలు జరపాలి.

అంతేగాకుండా గ్రామ, తాలూకా కమిటీలు తయారుచేసిన ధాన్యసేకరణ లిస్టులను జిల్లాకలెక్టరు నిరంకుశంగా త్రోసివేయరాదు. వాటిని హెచ్చించడంగాని, తగ్గించడంగాని, మరోవిధమైన ఎడ్జిస్టుమెంట్లను తయారు చేయడంగాని జిల్లాకమిటీకే అధికారం వుండాలి. జిల్లాకమిటీ నిర్ణయము అంత్యనిర్ణయంగా వుండాలిగాని జిల్లాకలెక్టరు నిర్ణయం అంతిమ నిర్ణయంగా వుండరాదు. ఇలా జరగకపోతే ఆహారరంగంలో ప్రభుత్వోద్యోగులు ప్రస్తుతం గావిస్తున్న నిరంకుశ లంచగొండి చర్యలు అలాగే వుండిపోతాయి. ధాన్యసేకరణ విధానంలో జరుగబడే నిరంకుశ చర్యలు తగ్గవు.

పైన పేర్కొనబడిన లోపాలను తొలగించి ఆహార కమిటీలను మరింత ప్రజాస్వామిక మొనర్చాలి. దానితోపాటు ఇంకో ముఖ్యలోపం కలుగకుండా చూడాలి. అన్ని ముఖ్య పార్టీల ప్రతినిధులు కమిటీలలో వుండడం యెంతేని అవసరం. ఒక పార్టీకి చెందినవారితో కమిటీలను యేర్పరచిన చాల ప్రమాదాలున్నాయి. ఆహార సమస్య పరిష్కరించబడక బోగా తగాదాలకు వైషమ్యాలకు దారితీస్తాయి.

ప్రభుత్వం పెట్టబోయే ఆహార కమిటీలోని పై లోపాలను తొలగించుటకు ఆందోళన గావిస్తూ వాటిని జయప్రదంగా పనిచేయించడానికి నిర్మాణాత్మకమైన దృక్పధంతో పూనుకోవాలి. ప్రజలు ఆహార కమిటీలతో సహకారం చేసేటట్లు చూడాలి. గ్రామ, తాలూకా, జిల్లా ఆహార కమిటీలు వాటికున్న బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే చాలవరకు ఆహార సమస్యా పరిష్కారానికి ప్రజా సహకారం సంపాదించడానికి యెంతో చక్కని అవకాశ మేర్పడుతుంది.

ప్రజా ప్రభుత్వంతో సహకరించాలి

మొత్తంమీద ప్రధాని ప్రకాశంగారు ఆహార పరిస్థితిపై గావించిన ప్రకటన సూచనలు ఆహార సమస్యా పరిష్కారానికి సమగ్రమైనవి గాకపోయినా కొంతవరకు తోడ్పడుతాయి. వాటిలోని లోపాలను కేవలం విమర్శనా దృక్పధంతోనే చూడడం ప్రయోజనకారి గాదు. ఆచరణలో యెంతవరకు ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడుతాయో నిర్మాణాత్మకంగా పరిశీలించాలి. ఆహార సమస్యను పరిష్కరించడానికి ప్రజా ప్రభుత్వం గావించే ప్రతి చర్యకు ప్రజాబలాన్ని, సహకారాన్ని చేకూర్చాలి. ధాన్య సేకరణ, రేషనింగు జయప్రదంగా సాగడానికి, క్రొత్తగా యేర్పడే కమిటీలను నిజమైన ప్రజాసంస్థలుగా పని చేయించడానికి ప్రజలందరం పూనుకుందాం. నేడు మనలనెదుర్కొంటున్న భీషణ ఆహార విషమపరిస్థితినుండి జయప్రదంగా బయటపడుటకు సర్వశక్తులను కేంద్రీకరించి కృషిచేద్దాం:

పెట్టుబడీదార్ల ఒడంబడిక

(3 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రయోజనాలూ, ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ ప్రయోజనాలూ ఒకటే నని దీని అధ్యక్షుడు మాక్‌గోవెన్ ప్రకటించారు.

వీళ్ళకు కలకత్తాలోను, శ్వేరాలోను రెండు ఫ్యాక్టరీలున్నాయి. ఇప్పుడు భారతదేశంలోని రసాయనిక వ్యాపారాన్నంతటినీ వీళ్ళు హస్తగతం చేసుకున్నారు. బ్రిటిషు ప్రభుత్వం వీళ్ళకు గుత్త అధికారాలిచ్చేసింది.

టాటా కంపెనీ డైరెక్టరు ఎ. డి. ష్రాఫ్ తమకూ—కెమికల్ ఇండస్ట్రీస్‌వారికీ మధ్య జరిగిన ఒడంబడికలోని ఈక్రింది షరతులను 1946 జనవరిలో ప్రకటించారు.

★ ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ వారికి భారత పరిశ్రమల్లో నూటికి 24 భాగాలుంటాయి. మిగతాని టాటాలే కొనేస్తారు.

★ ఒక వ్యాపారసంస్థకూడా తెరవబడుతుంది. దీని పెట్టుబడిలో వీళ్ళకు నూటికి 50 భాగాలుంటాయి.

★ భారతదేశంలో శాస్త్రజ్ఞులు లేని లోపం వల్ల బ్రిటిష్‌సంస్థకు భాగమివ్వవలసివచ్చింది. ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్‌వారే భారత నిపుణులను తయారుచేసే బాధ్యతవహిస్తారు.

కాని ప్రభుత్వం నియమించిన సైన్టిఫిక్ ఎక్స్‌ప్లొరేషన్ కమిటీవారు, భారతదేశంలో ఈపరిశ్రమ పెంపొందడానికి 15, 20 సంవత్సరాలు పడుతుందన్నారు. దీన్నిబట్టి చూస్తే ఇంగ్లాండునుంచి తయారైవచ్చిన వాటికి ఇండియా ముద్రవేసుకొని అమ్మకోటం జరుగుతుంది.

బ్రిటిష్‌వాళ్లకు అమ్ముడు పోకూడదు

భారత దేశాన్ని పారిశ్రామికం చెయ్యాలంటే ముందు ఇండియాలోవున్న రు 400 కోట్ల బ్రిటిష్ పెట్టుబడిని స్వాధీనం చేసుకోవాలి. ప్రతి సంవత్సరమూ వడ్డీల రూపంలోను, కమీషన్ల రూపంలోను ఇంగ్లాండుకు పోతున్న రు 300 కోట్ల కనక ప్రవాహాన్ని అరికట్టాలి. మన స్టెర్లింగు నిల్వలలో ఎక్కువ భాగాన్ని వెంటనే బ్రిటిష్‌వాళ్లు ఇచ్చేటట్లు ఒత్తిడి చేయాలి. దీనితో భారతదేశానికి కావలసిన పెట్టుబడి ఏర్పడుతుంది.

ఇక యంత్ర నిపుణుల విషయం అవసరమయితే తక్కిన స్వతంత్ర దేశాలు యంత్ర నిపుణులను తెచ్చుకొనే విధంగానే మనమూ తెచ్చుకోవాలి.

వెంటనే తాత్కాలిక జాతీయ ప్రభుత్వం నిర్వహించవలసిన కనీసకర్తవ్యం ఏమంటే, ఇకముందు బ్రిటిష్ - ఇండియన్ పెట్టుబడిదార్లకు ఎట్టి ఒడంబడికలూ జరుగకుండా అరికట్టాలి. లోగడ జరిగిన ఒడంబడికలను పరిశీలించాలి.

బ్రిటిషు వాళ్లు మన స్టెర్లింగునిల్వలను మనకు ఇచ్చేటట్లు ఒత్తిడిచెయ్యాలి. అలా చేసినప్పుడే, మన దేశాన్ని పరిశ్రమలమూలంగా అభివృద్ధిచేసుకోవడానికి మనకు కావలసిన యంత్రాలు ఎక్కడ దొరికితే అక్కడినుంచి తెప్పించుకోగలం.

—"పీపుల్సుఏజ్"నుంచి

అజాదుఫౌజు పుట్టుపూర్వోత్తరాలు

ప్రస్తుత సమస్య - బ్రిటిష్‌వాళ్లకు వ్యతిరేకంగా అన్నిపార్టీల ఐక్యత

మొట్టమొదట ఆజాద్‌ఫౌజును నిర్మించిన జెనరల్ మోహనసింగు, ఆయన సహోద్యోగి కల్నల్ గిల్ లాహోరు పత్రికా విలేఖరుల సమావేశంలో మే 11 న ఉపన్యసించారు.

"ఇవాళ మన సమిష్టి శత్రువుకు వ్యతిరేకంగా దేశంలోని అన్నిపార్టీలు ఏకం కావలసిన అవసరం వుంది. ప్రస్తుత విభేదాలు అంతరించాలి"అన్నారు.

తనను మొదట్లో జపానువాళ్ళు, తర్వాత బ్రిటిషువాళ్ళు 5 సంవత్సరాలు నిర్బంధించారనీ. జపానువాళ్ళ నిర్బంధంలో వుండగా తనకేపత్రిక వచ్చేదికాదనీ. బ్రిటిష్ నిర్బంధంలో మాత్రం చివరినెలలో ఏవో వాళ్ళకిష్టమైన పత్రికలు రెండుమాత్రం ఇచ్చేవాళ్ళనీ జెనరల్ మోహనసింగు చెప్పారు.

"ఐదేళ్ళు ప్రపంచంతో సంబంధంలేకుండ వుండి, మళ్ళీ నేను నా ప్రజలమధ్యకు వచ్చాను. ఈ ఐదేళ్ళలో మహత్తరమైన మార్పులువచ్చాయి. భారతదేశంలో ఇవాళటి పరిస్థితులు చాలా క్లిష్టంగాను, సందిగ్ధంగాను ఉన్నాయి.

"నేను దేశంలోని అన్నిపార్టీల నాయకులతోను సంప్రతించి జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల్ని అవగాహన చేసుకునేందుకు ప్రయత్నిస్తాను. ఒక నిర్ణయానికి వచ్చాక, నాఅభిప్రాయాలను ప్రజలముందు పెడతాను.

"1941 డిశంబరులో జపానువాళ్ళు యుద్ధం ప్రకటించినప్పుడు, నేను వాళ్ళుదాడిచేస్తున్న ప్రాంతాల్లోనేవున్నాను. 3 రోజులు నేను బ్రిటిషువాళ్ళ పక్షాన పోరాడాను.

"మమ్మల్ని ద్రోహులుగాను, బ్రిటిషు ఏజంట్లుగాను మా ప్రజలు చూస్తున్నారనేది ఎక్కువగా బాధించేది. భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించడానికి ఇదే అదను అనుకున్నాం. మేము జపానువాళ్ళకు కబురు పంపాం."

తర్వాత మూడురంగుల జెండావున్న కారులో ఒక జపాను ఆఫీసరువచ్చి తమతో మాట్లాడడం, జపానువాళ్ళ సహాయంతో భారత స్వాతంత్ర్యం సంపాదించవచ్చునని తాము నమ్ముతూవుండడం, చివరకు తాము బ్రిటిష్‌సైన్యాన్ని వదలివేయడము, మోహనసింగు వివరించారు.

దీన్ని అవకాశంగా తీసుకొని కమ్యూనిస్టుపార్టీని తిట్టించుదామని "ట్రిబ్యూన్" విలేఖరి "మీరంతా దేశద్రోహులని ఒకపార్టీ ప్రచారం చేసింది. ఆజాద్‌ఫౌజ జపాను చేతిలో కీలుబొమ్మకాదనీ, సంపూర్ణంగా స్వతంత్ర సంస్థఅనీ స్పష్టపరుస్తారా?" అని ప్రశ్నించాడు.

దానిమీద మోహనసింగు "జపానుతొత్తులము కావాలని మాఉద్దేశంకాదు. కాంగ్రెస్ ఆశయంలాగానే మాఆశయంకూడా భారత దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడమే" నన్నారు.

"అందువల్లనే తర్వాత క్లిష్టపరిస్థితు లేర్పడ్డాయి." అని కల్నల్‌గిల్ అన్నారు. ఈ క్లిష్టపరిస్థితులు జపానువాళ్ళు మొదటి ఆజాద్ ఫౌజును రద్దుచేయడం, మోహనసింగును, అతని అనుచరులనూ నిర్బంధించడమూ మొదలైనవి.

టోకియో సమావేశం

తర్వాత జెనరల్ మోహనసింగు ఇలా అన్నారు:

"ఆజాద్ ఫౌజ ప్రారంభోత్సవంచెయ్యడానికి టోకియోలో ఒక సమావేశం జరిగింది. మేము అక్కడికి వెళ్ళాక జపానువాళ్ళను గూర్చిన అనుమానాలు ధృవపడ్డాయి. వాళ్ళు ఫాసిస్టులని తేలిపోయింది. స్టాలిన్‌గ్రాడ్‌మీద దాడి జరుగుతున్న రోజులు అవి. తమ జర్మన్ ఫాసిస్టు సోదరులతో కలిసి జపాను వాళ్లు ప్రపంచాన్ని ఆక్రమించ జూస్తున్న రోజులు.

"ఆ సమావేశంలో తీసుకున్న ఏ నిర్ణయాలకుగానీ, చేసిన ప్రకటనలకుగానీ మేము బద్ధులంకామని అప్పుడే స్పష్టపరిచాం. ఎన్నుకోబడిన ప్రతినిధులచేత ఒక తటస్థమైన ప్రదేశంలో తీసుకున్న నిర్ణయాలకుమాత్రమే మేము బద్ధులమవుతామని చెప్పాం.

"కనుక. మేము అక్కడనుంచి వచ్చేసి, బాంకాక్‌లో ఒక సమావేశం జరిపి ఆజాద్ ఫౌజ ప్రారంభోత్సవం చేశాం. పదిహేను వేల మందితో మాత్రమే సైన్యాన్ని నిర్మించమని మాకు జపానువాళ్ళు చెప్పారు. కాని వాళ్ళకు చెప్పకుండానే మేము [illegible] మందిని తయారుచేశాం. ఇంకా చాలా ఎక్కువ సైన్యాన్ని తయారుచేసేవాళ్ళమేకాని జపానువాళ్లు మా దగ్గర ఆయుధాలుండ నివ్వ లేదు.

జపాను నిజస్వరూపం

"జపానువాళ్లు మోసగాళ్ళనీ, భారతదేశం మీద తమపరిపాలన నెలకొల్పుకోడానికిగాను మమ్మల్ని ఉపయోగించుకో జూస్తున్నారనీ మరీమరీ స్పష్టపడింది. ఆజాద్‌ఫౌజ జపాను వాళ్ళకంటె బలవత్తరమైనదై జపానువాళ్ళను ప్రతిఘటించ గలిగితేనే గాని, అది భారత స్వాతంత్ర్యాన్ని సాధించలేదని మేము గుర్తించాం. అప్పుడు మా మీద జపానువాళ్ళు తమ ఇనుప సంకెళ్ళను బిగిస్తూ ఆజాద్ హింద్ ప్రభుత్వం నిర్మిస్తామని చెబుతూ వచ్చారు." అని మోహనసింగు అన్నారు.

మా మీద మీకు సందేహం ఎందుకు కలిగిందని జపానువాళ్లు అడిగిన ప్రశ్నకు "మా సొంత అనుభవాన్నిబట్టి, మీ ప్రవర్తనను బట్టి మీ పరిపాలనక్రింద వున్న దేశాల్లో మీ ప్రవర్తనను బట్టి" అని మోహనసింగు జవాబిచ్చినట్లు కల్నల్‌గిల్ చెప్పారు.

జపానువాళ్లు "మా మీద నమ్మకం వుంచండి. మంచూకోకు మేమెలా స్వాతంత్ర్య ప్రదానం చేసామో చూడండి" అని అన్నారు. మోహనసింగు ఉగ్రుడయిపోయాడు. "మంచుకో కిచ్చిన రకం స్వాతంత్ర్యం వగవాడికికూడా వద్ద"న్నాడు.

సోషలిజం విజయం

ఈ స్వతంత్రవైఖరిని జపానువాళ్ళు సహించలేకపోయారనీ, తర్వాత రాష్ బిహారీ బోసు మొదటి ఆజాద్‌ఫౌజునుంచి చీలిపోయారనీ, 1942 డిసెంబరులో తనను కల్నల్ గిల్‌ను జపానువాళ్ళు అరెస్టుచేశారనీ, అప్పటినుంచీ నిన్న మొన్నటివాకా తాను జైల్లోనే వున్నాననీ జెనరల్ మోహనసింగు చెప్పారు.

తర్వాత కల్నల్‌గిల్ ఇలా అన్నారు. "మేము జపానులో వుండవలసి రావడం శోచనీయం. మేమే కనుక చైనాలోగానీ, రష్యాలోగానీ వుండి వున్నట్లయితే, ఈపాటికి భారతదేశం స్వతంత్ర మయ్యేది. ఎర్రకోటమీద స్వాతంత్ర్యపతాకంఎగురుతూ వుండేది.

"మేము భారత దేశానికి ఏదైనా ఒకసేవ చేయదలచుకున్నాం. కాని జపాను ఫాసిస్టులను తెచ్చిపెట్టి, భారతదేశాన్ని ఇంకా గోతిలోకి త్రోయదలచుకోలేదు. రష్యా, చైనా ప్రజలను బలపరుస్తు కాంగ్రెస్ చేసిన తీర్మానం మా కళ్ళముందు వుంది."

జపానువాళ్లు ఫాసిస్టులని మీరిప్పటికి భావిస్తారా అన్న ప్రశ్నకు మోహనసింగు ఇలా జవాబుచెప్పారు. "జపానువాళ్లు ఫాసిస్టులనేది సరిఅయిందే అయితే, జపాను ప్రజలమీద నాకేమీ క్రోధంలేదు. వాళ్ళ ప్రభుత్వమూ, వాళ్ళ సైన్యమూ నా దృష్టిలో వున్నాయి."

యుద్ధ ఫలితాన్నిగూర్చి మీరు ఏమను కున్నారు? అని మరోప్రశ్న వచ్చింది.

"ఫాసిజం శాశ్వతంగా నాశనమైపోయి, సోషలిజం విజయం పొందినందుకు మేము ఆనందించాం. భారతదేశంలో సోషలిస్టు విధానం రావాలని మేము చూస్తాం. ఆవిధానంలో మాత్రమే ప్రజలందరూ సుఖంగా జీవించగలుగుతారు. అదే న్యాయమైన విధానం" అని కల్నల్‌గిల్ సమాధానం చెప్పారు.

నావికుల సమ్మెకు రాజకీయాలే కారణం

బొంబాయిలో దర్యాప్తు సంఘం ముందు సాక్ష్యాలు

నావికుల సమ్మెకు కారణాలను గూర్చి దర్యాప్తుచేయుటకు నియమించబడిన కమిటీ ముందు బొంబాయిలో మే 20వ తేదీని కమాండర్ కింగ్ సాక్ష్యమిచ్చాడు. తిరుగుబాటురోజుల్లో ఆయన "తల్వార్" అనే ఓడమీద కమాండింగు ఆఫీసరుగావున్నాడు.

నావికులలో పై అధికార్లను చిక్కులలో పెట్టి ఏడ్పించుకుతినాలనేభావం వుందనీ, వారి తిరుగుబాటుకి న్యాయ్యమైన కోర్కెలకంటె విప్లవకరమైన రాజకీయ ప్రచారమే కారణమని కింగ్ అన్నారు. గోడలమీద విప్లవనినాదాలు రాయడం ఎక్కువ అయిందనీ, తాను చేసినదల్లా దత్తుగారిని అరెస్టు చేయడమేనని చెప్పారు. ఆఫీసర్లు ఇంకా ఎక్కువమంది వుండివుంటే సమ్మె రాకుండా వుండేదని ఆయన అభిప్రాయం.

సర్దార్ పటేల్ సలహా

మే 21వ తేదీ విచారణలో, నావికులను, ఎట్టి షరతులు లేకుండా లొంగిపోవలసినదని సర్దార్ పటేల్ యిచ్చిన సలహా ప్రస్తావన వచ్చింది. "తల్వార్" ఓడమీద డివిజనల్ ఆఫీసరుగా పనిచేసిన లెఫ్టినెంటు టి. యం. నందా సాక్ష్యమిస్తూ, తిరుగుబాటు అణిచేసిన తరువాత తాను మరికొందరు కలసి పటేల్ వద్దకు వెళ్ళారట. సమ్మె చేయుడంమూలంగా రేటింగ్సు చాల ప్రమాదకరమైన తప్పు చేశారని పటేలు అన్నారట. ఎట్టిషరతులు లేకుండా లొంగిపొమ్మని కాంగ్రెసు తరపున చెప్పవలసివచ్చినందుకు పటేలు చాల ఖిన్నుడైనాడట. "తల్వార్" ఓడలోనిపరిస్థితులను గురించి చెబుతూ రెండున్నరసంవత్సరాలక్రితం ఒక రేటింగు, టెలిగ్రాఫ్ తీగతో ఉరితీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు.

"డాల్హౌసీ" అనే ఓడమీద పనిచేసే సబ్ లెఫ్టినెంట్ ఎ. జె. ఓజా సాక్ష్యమిస్తూ, బొంబాయిలో అసిస్టెంటు చీఫ్‌ఆఫీసరుగావున్న లెఫ్టినెంటు ఎ. జి. పెరిన్ తనను మే 10వ తేదీని పిలిచి, నాటీసైనికుల సంఘంవారి చర్యలను పరిశీలిస్తూ ఆ సమాచారం తనకు చేరవేస్తూ వుండమని కోరాడని చెప్పాడు.

దీనిపై ఎ. జి. పెరిన్ సాక్ష్యమిస్తూ ఈ నాటీసైనికుల సంఘం, నావికుల తిరుగుబాటును బలపరుస్తూ తీర్మానం చేసిందని చెప్పాడు. అందుచేత తానలాంటి పనికి పూనుకోవలసి వచ్చిందట.

దర్యాప్తు సంఘాధ్యక్షుడు ఆ నాటీసైనిక సంఘంలో ప్రముఖుల్నికూడా పిలిచి సాక్ష్యాలు తీసుకుంటానని ప్రకటించాడు.

తరువాత "అడయార్" అనే ఓడపై కమాండింగు ఆఫీసరుగావున్న హార్పర్ సాక్ష్యమిస్తూ ఒకసారి ఒకబస్తా బియ్యంలో 25 పౌనుల రాళ్లు వున్నాయని చెప్పాడు.

ఎడ్మిరల్ రాటరీ సాక్ష్యం

22వ తేదీని జరిగిన దర్యాప్తులో బొంబాయిలో ఫ్లాగ్ ఆఫీసరు రేర్ అడ్మిరల్ రాటరీ సాక్ష్యమిచ్చారు. నావికుల సమ్మెకు మూలకారణం వారు చెప్పే కష్టాలేనన్నాడు. కాని, 1945 చివరి రోజులలో దేశంలోవచ్చిన రాజకీయ క్లిష్టపరిస్థితుల ప్రభావం వీటిమీద వుందన్నాడు. నావికులలోను బైటకూడా కొన్నిశక్తులు రహస్యంగా పనిచేశాయని కూడ చెప్పాడు. తనకు ఫిబ్రవరినెలలో సంతకంలేని ఉత్తరం ఒకటి నావికులవద్దనుండి వచ్చిందనీ, అందులో 2 వారాలలో తమ కష్టాలు తీర్చకపోతే సమ్మెచేస్తామనివుందనీ అన్నాడు. అది [illegible] మాటల ఉత్తరమట. యుద్ధానంతరం తమ భవిష్యత్తునుగురించి నావికులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు.

మేం బానిసలం - మాకు రాజకీయాలు కావాలి

24వ తేదీ దర్యాప్తు సంఘంముందు "హమ్లా" ఓడమీద పనిచేసిన లెఫ్టినెంట్ కోటని, "కతియావార్" ఓడమీదపని చేసిన లెఫ్టినెంట్ పాల్‌గార్లు సాక్షమిచ్చారు. కోటని ప్రస్తుతం డిస్మిస్ చేయబడివున్నాడు. నావికోద్యోగులలో తమ గోడు వినేవారు లేకపోబట్టి శాసనసభలో తమ విషయం చర్చకు తేవలసిందని మనూసుబేదారును తాను కోరానని కోటని చెప్పాడు.

"మాది బానిసజాతి. అందుచేత మాకు రాజకీయాలతో సంబంధంవుండాలి. మాకు ఆ అవకాశం కావాలి" అని లెఫ్టినెంట్ పాల్ అన్నాడు.

రహస్య విచారణ కావాలట!

"హమ్లా" ఓడకమాండరు సింద్పర్ ఆప్రే సాక్ష్యమిస్తూ, తన ఓడమీద జరిగిన సంగతులు, తిరుగుబాటు తరువాత వాటిని, తిరుగుబాటుకు పూర్వమే వున్నట్లు తారుమారు చేసి చెబుతున్నారని అందుచేత రహస్య విచారణ జరపాలని కోరారు.

దానిపై జస్టిస్ మహాజన్ సమాధానమిస్తూ ప్రభుత్వ యుద్ధకాల ప్రకటనలో బహిరంగ విచారణ జరపబడుతుందని వుంది. అందుచేత అది వీలుపడదని చెప్పారు.

(దర్యాప్తు సంఘం బొంబాయి విచారణ పూర్తిచేసుకొని కరాచీ వెళ్లారు. 28వ తేదీ నుంచి కరాచీలో దర్యాప్తు సాగుతోంది. ఆ వివరాలు వచ్చేవారం ఇస్తాం.)

కాశ్మీర ప్రజల వీరోచిత పోరాటాలు

జలియన్‌వాలాబాగ్‌ను మించిన దారుణ హింసాకాండ

బ్రిటిష్ ప్రతిపాదనలో సంస్థానాధిపతులకు సర్వస్వతంత్రం వాగ్దానం చేశారు. సార్వభౌమాధికారాలు భారతస్వతంత్ర ప్రభుత్వానికి అప్పగించడానికి వీల్లేదని బ్రిటిష్ మంత్రులన్నారు.

అంతేకాదు. భారత రాజ్యాంగ భవిష్యత్తును నిర్ణయించే రాజ్యాంగ నిర్మాణసభలో నాలుగో వంతు స్థానాలు సంస్థాన ప్రతినిధులకు నిర్ణయించారు. వారి ద్వారా నాటక మాడాలని బ్రిటిష్‌వారి ఎన్నాగం.

ఆ ప్రతినిధులను ప్రజలనుండికాక, తామే పంపాలని సంస్థానాధీశులు ఉబలాటం. అందుకు ఆయా సంస్థానాలలోని ప్రజా ఉద్యమాలను అణచివేసి భయభ్రాంతులను చేయాలని సంస్థానాధీశ్వరులు కార్యక్రమ మారంభించారు. వీరి పాలన యెలా ఉంటుందో మరొకసారి ప్రజలకు జ్ఞాపకం చేసే సంఘటనలు ఈ వారంలో తీవ్రరూపం దాల్చాయి.

కాశ్మీర సంస్థానంలో ప్రజా ఉద్యమం జాతీయమహాసభపేర వేరుగాసాగి ప్రజావాంఛలకై పోరాడుతున్నది. దీని అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబ్దుల్లా అఖిలభారత సంస్థాన మహాసభకుకూడ ఉపాధ్యక్షుడు ఈయన.

ప్రజామంత్రి రాజీనామా

కాశ్మీర మహారాజా 1944 అక్టోబరులో మంత్రివర్గంలోకి ప్రజాప్రతినిధిని తీసుకుంటానని ప్రకటించారు. జాతీయ మహాసభవారు ప్రజా పక్షంగా మీర్జా మహమ్మద్ అఫ్జల్ బేగును మంత్రిగా పంపారు. ఈయనకు పబ్లిక్‌వర్క్సు మునిసిపాలిటీలపై అధికారమిచ్చారు. కాని ఇది కేవలం, బూటకమని త్వరలో స్పష్టమైపోయింది. పంచాయితీల మీద ఇతనికి అధికారం లేదన్నారు. అంతే కాక ప్రధాని కాక్ ఈయనకు తెలియకుండానే ప్రజల హక్కులను అపహరించే ఆర్డినెన్సులు తేవడానికి ప్రయత్నించారు. ఆ పరిస్థితిని సహించలేక ప్రజామంత్రి రాజీనామా ఇచ్చారు.

ప్రజలు తమ హక్కులను నిల్పుకునేందుకు ధైర్యంగా నిలబడ్డారు. ఇంతలో బ్రిటిష్ మంత్రుల మంతనాలు ఆరంభమయ్యేప్పటికి ప్రజావాంఛలు స్పష్టంగా వ్యక్తీకృతం కాసాగాయి.

అమృతసర్ సంధి

జాతీయ మహాసభ కమిటీ బ్రిటిష్ మంత్రుల కొక నివేదిక పంపింది. అందులో కొన్ని సంగతులు తెలిపింది. కాశ్మీర సంస్థాన మంతటిపై అక్కడి ప్రజల అభిప్రాయాని కేమాత్రం సంబంధం లేకనే బ్రిటిష్ ప్రభుత్వం, ఇప్పటి రాజకుటుంబానికి 75 వేల సొమ్మలకు అమ్మివేశారు. ఆ విక్రయ పత్రానికే అమృతసర్ సంధి అని పేరుపెట్టారు. ఇది విక్రయపత్రమే కాని ఇందులో ఏపవిత్ర సంధి బాధ్యతలు లేవని. అదికాక అక్కడి ప్రజలందరిని కేవలం డబ్బుకోసం నిరంకుశ ప్రభువంశానికి దారాదత్తం చేయడం అన్యాయమని. కాశ్మీర ప్రాంతాన్ని బ్రిటిష్‌వారు వైదొలగేటప్పుడు ప్రజలకు అప్పగించి వెళ్ళాలని ఆ నివేదిక సూచించింది. అసంధును రద్దుచేయమని ప్రచారం ప్రారంభమైంది. రాజా కాశ్మీరం వీడిపోవాలి. అనే నినాదరూపంతో ప్రజావాంఛ నిశిత రూపం దాల్చింది.

షేక్ అబ్దుల్లా అరెస్టు

ఇక ప్రభుత్వదమననీతి ప్రారంభమయింది. శ్రీనగర్‌నుంచి మే 21 న దారుణ వార్త వచ్చింది. హఠాత్తుగా జాతీయ మహా సభాధ్యక్షుడు నెహ్రూతో సంప్రదించేందుకు ఢిల్లీకి వెళుతుండగా దారిలో అరెస్టుచేశారు. ఆవార్త వ్యాపించకముందే జాతీయ మహాసభ కార్యవర్గాన్ని ఇతర స్థానిక నాయకులను అరెస్టు చేశారు. శ్రీనగరము లోయను మిలిటరీకి అప్పగించివేశారు. ఊరేగింపులు సభలు నిషేధించారు. సొంతంగా ఏర్పాటు చేసుకున్న టెలిఫోన్‌లనన్నిటిని తీసివేశారు. ప్రపంచానికి కాశ్మీరానికి సంబంధం తెంచివేశారు.

800 నిర్బంధాలు

కాశ్మీరంలో నిరంకుశవిధానం చెలరేగిందనడంలు అరెస్టులు చేశారు. ఇప్పటికి వచ్చిన వార్తలనుబట్టి 800 పైగా ప్రజాసేవకులను నిర్బంధాల్లో ఉంచినట్లు తెలుస్తోంది.

ఈఅరెస్టుల వార్తలు పట్టణంలో వ్యాపిస్తూనే. స్త్రీలు పురుషులు వేలాదిగా ప్రదర్శనాలు జరిపారు. ఈప్రభుత్వదాడి నెదుర్కొనేందుకు ముందుకువచ్చారు.

ఈ దమననీతి జలియన్‌వాలాబాగును జ్ఞప్తికి తెస్తున్నదంటూ నెహ్రూ చేసినప్రకటనలో అక్కడి పరిస్థితి నిలా వివరించారు.

శ్రీగనర్ స్మశానభూమిఅయింది

"మార్షల్‌లా అమలులోఉంది. ఎన్నో చోట్ల కాల్పులు జరిగాయి. గాయపడినవారిని ఆసుపత్రికి తీసుకుని పోక జైళ్ళకు పంపారు.

"శ్రీనగరం స్మశానమైపోయింది. జైళ్ళలో సేవినవారుగాక ఎందరినో యిళ్ళలోనే నిర్బంధించారు. రోజాపుర్షణలే. ఎందరో స్త్రీలు కూడ చనిపోతున్నారు.

"ప్రజల్ని భయపెట్టాలని పంజాబులో జరిగిన (జలియన్‌వాలాబాగ్) సంగతులనే తిరిగి అనుసరిస్తున్నారు. వీధుల్లో ప్రజలను పడుకొని ప్రాకమంటున్నారు. వారితలపాగాలతో వీధులను ఊడ్పిస్తున్నారు. చంపుతామని మహారాజాకు జై అనిపిస్తున్నారు. శవాలను బంధువులకివ్వకుండా పెట్రోలులో తడిపి కాల్చివేశారు. మసీదులన్నీ సైన్యము ఆక్రమించివేసింది"

అధికారులు తమ నిరంకుశ చర్యలకు అండగాఉండాలని మత సమస్యను రెచ్చగొడుతున్నారు. హిందూరాజ్యం ప్రమాదస్థితిలోఉన్నదని ప్రచారంచేసేందుకు ప్రభుత్వ ప్రతినిధులు లాహోరుకు వచ్చి కొందరు పత్రికాసంపాదకులతో ఏర్పాట్లు చేసుకున్నట్లు కూడ వార్తలు వస్తున్నవి.

పోలీసులు కాల్చ నిరాకరించారు

ఈ దారుణ దురంతాలుచూచి ప్రజలకు కాదు, ఆఖరు పోలీసులకే అసహ్యంవేసింది. తమ సోదరి సోదరులను నిరంకుశ ప్రభుత్వానికని కాల్చివేయడానికి, లాఠీచార్జిచేయడానికి పోలీసులకు మనసు ఒప్పలేదు. మేము ప్రజలను లాఠీఛార్జీ చేయలేమని నిరాకరించారు.

ప్రభుత్వం మిలిటరీని తీసుకవచ్చింది. మధ్యప్రాచ్యంలోవున్న కాశ్మీర దళాలన్ని కూడ ఈదాడికై కొనివచ్చారు. పోలీసులందరిని నిరాయుధులనుచేశారు. ముఖ్యులని 40 మందిని అరెస్టుచేశారు.

కమ్యూనిస్టుల నెందరినో అరెస్టుచేశారు. డాక్టర్ మింటో అనే కమ్యూనిస్టును 38 గంటల్లోగా సంస్థానాన్ని విడిచి వెళ్ళాలని ఉత్తర్వులు చేశారు.

నిజమైన వార్తలను బయటికి రానీకుండా ప్రభుత్వమే ప్రకటనలను చేస్తోంది. కాని నిజవార్తలు బయటికివస్తూనేవున్నవి.

మొత్తం (30-6-46) నేటికి అరెస్టు చేయబడినవారిసంఖ్య 803. కాల్పులలో చనిపోయినవారు 81 మంది ఇందులో ముగ్గురుస్త్రీలు. ఇద్దరు కాశ్మీర పండితులుకూడ వున్నారు. గాయపడినవారిసంఖ్య 200 కు దాటింది. వివిధ ప్రాంతాలలో హర్తాళ్ సాగుతూనే వున్నది.

జూన్ 2 కాశ్మీరదినోత్సవం

కాశ్మీర ప్రజాపోరాటానికి సాయపడుతూ వివిధ ప్రజాసంస్థలు జూన్ 2 ఆదివారం కాశ్మీర దినోత్సవాన్ని జరపాలని, కాశ్మీర నిధిని వసూలు చెయ్యాలని, అవసరమైతే వాంటీర్లనుకూడ తయారుచేయవలసివస్తుందని నెహ్రూగారు ప్రకటించారు.

కమ్యూనిస్టు నాయకుడు జోషీగారిలా ప్రకటించారు.

"కాశ్మీరంలోజరుగుతున్నపోరాటంకేవలం కాశ్మీరానికి చెందినదికాదు. మధ్యయుగపు నిరంకుశ ప్రభువుల క్రింద నలిగిపోతున్న సంస్థానప్రజలు బాధ్యతాయుత ప్రభుత్వానికై పౌరసత్వ హక్కులపై చేసేపోరాటానికిది నాంది"

అబ్దుల్ గఫార్‌ఖాన్ మొదలైన నాయకులీ సంస్థానాధీశ్వరుల అవర్థక చర్యలను తీవ్రంగా గర్హించారు.

హైదరాబాదు సంస్థాన ప్రజానాయకులు ఈచర్యలను ప్రతిఘటిస్తూ ప్రకటనలుచేశారు. ఆంధ్రమహా సభాధ్యక్షుడు రావి నారాయణ రెడ్డిగారిలా అన్నారు.

"భారతదేశ స్వాతంత్రంతోపాటు తమకు కూడా స్వయం నిర్ణయ హక్కుండాలని సంస్థానప్రజలు కోరుతున్న ఈ సమయంలో ఈ ప్రభుత్వ దండయాత్ర గమనింప దగిన విషయం.

"ఏ రాజకీయ విభేదాలున్నా ప్రజా సేవకులందరు ఏకమై ఈ సామ్రాజ్యవాద సంస్థానాధీశుల కుట్రను ఎదుర్కోవాలి."

★

ఫరీదుకోటలో ప్రజా విజయం

ఫరీదుకోట సంస్థానంకూడ ప్రజా సంస్థలపై దాడి జరిపింది. అసోసియేషన్లన్నీ రిజిస్టరు కావాలని ఏవేవో నిబంధనలు పెట్టి ప్రజా మహాసభను అణచాలని చూచింది. ప్రజ లొప్పుకోలేదు.

పౌరసత్వ హక్కులను తొలగించి నిర్బంధాజ్ఞలను అమలు జరిపింది. నాయకులను అరెస్టుచేసింది. సంస్థానమంతటా సంపూర్ణముగా హర్తాలు నెలరోజులు సాగింది. వ్యవహారా లన్నీ స్తంభించిపోయాయి.

ప్రజాశక్తికి ప్రభుత్వం లొంగకతప్పలేదు. నెహ్రూజీ ఫరీదుకోటకు వెళ్ళి రాజాగారితో సంప్రతించారు. ఈ క్రింది షరతులకు ప్రభుత్వం అంగీకరించింది.

1. సంఘాలన్నీ రిజిస్టర్ కావాలనే చట్టం రద్దు చేయబడుతుంది. 2. 144 సెక్షను మొదలైన నిర్బంధాజ్ఞలు రద్దయినవి. 3. జైల్లోఉన్నవారందరిని వదులుతామన్నారు. 4. ఫరీదుకోట ప్రధాన న్యాయాధిపతి ఉద్యమంలో జరిగిన పైదురంతాల నిష్పాక్షికవిచారణ జరుపుతారు.

పోలీసు దౌర్జన్యాలపై నిజాంప్రభుత్వ విచారణ

(7 వ పేజీ తరువాయి)

రిజర్వు పోలీసులు తమను మానభంగం చేసినట్లు వాస్తవిక విషయాలను వెల్లడించిరి. దీనిపై జనగాం సబ్‌యినస్పెక్టరుగారు ఉగ్రులై వారిని కొట్టుటకు కాలుచెప్పు దీసిరి. వారిని అతిమొరటు తిట్లుతిట్టి మిమ్ముగూడా జైలుకు పంపించుతామని బెదిరించుతూ తమ యిష్టమొచ్చినట్లు వ్రాసుకొని సంతకాలు తీసుకొనిరి.

తర్వాత నా వైపు తిరిగి నీ వల్లనే ఈ రిపోర్టుఅంతా ఆంధ్రకాన్ఫరెన్సువారికి చేరినదని తిట్టుచు నన్ను బర్తరఫ్ చేస్తానని. చాలాన్ చేస్తానని బెదరించారు. చెప్పుతో కొట్టుటకు లేచినాడు. పోలీసు అధికారుల ఈప్రవర్తనతో విసిగి నేను చ 10 తీరు 55 ఫ॥ తారీఖున నా పోలీసు పదవికి రాజీనామా పెట్టినాను.

ప్రభుత్వం వారికి నా మనవి ఏమంటే అధికారుల ఈ చర్యలు భరింపరాకుండా పోతున్నవి. శ్రీ రావి నారాయణరెడ్డిగారి ప్రకటన వాస్తవిక పరిస్థితులపైన ఆధారపడినది. ఈలాంటి సంతాపకర విషయములనుచూస్తు పోలీసు పటేలుగా నేను భరించలేకున్నాను. నేను శ్రీ రావి నారాయణరెడ్డిగారు కోరిన బహిరంగ విచారణ కమిటీ నేర్పాటు చేయవలసినదిగా కోరుచూ, ఆకమిటీముందు సాక్ష్యమిచ్చుటకు సిద్ధంగా ఉన్నాను.

నారాయణరెడ్డిగారి ప్రకటన

నిజాం ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు పోలీసు దౌర్జన్యాలపై నిజాంప్రభుత్వ ధోరణిని విమర్శిస్తూ యిలా ప్రకటించారు.

"నైజాంలో జరుగుతున్న పోలీసు దౌర్జన్యాలపై ప్రజాసంస్థలు ప్రకటిస్తున్న వార్తలు నిజంకాదంటూ నైజాం ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

"నిజానికి ప్రభుత్వంనామమాత్రమైన విచారణచేసిందేకాని, యదార్థపరిస్థితుల్ని గురించి సరైన విచారణజరిపించలేదు.

"నామమాత్రపు విచారణకూడ జరపకముందే మాచిరెడ్డిపల్లి దురంతాలపై వచ్చిన ప్రకటనలను అక్రమ ఆరోపణలంటూ ప్రభుత్వం ప్రకటించటంతో అసలురంగుబయటపడుతోంది. విచారణ జరిపినచోట్ల కూడ కేసుకు సంబంధించిన వుద్యోగస్తులచే విచారణ చేయించటం వల్ల దాన్ని నమ్మటానికి వీల్లేదు. ఈ విచారణలో అనుకూల సాక్ష్యాలకై పోలీసులు ప్రజల్ని నిర్బంధించినట్టుగూడ తెలుస్తోంది.

"ఇట్టిపరిస్థితుల్లో ప్రభుత్వ ధోరణి ప్రజాసంస్థలను బలహీన పర్చుటకూ, పోలీసులదౌర్జన్యాలను కప్పిపుచ్చుటకూ, ప్రజాసేవకులను బెదరించుటకూ పూనుకొన్నట్లుగా కన్పడుతోంది. నిష్పాక్షికమైన బహిరంగవిచారణలోనే వాస్తవిక పరిస్థితులు బయటపడతాయి. అట్టి విచారణలో నేను ప్రకటించిన విచారణలను రుజువుపరుస్తాను."

పోలీసు దౌర్జన్యాలపై నిజాంప్రభుత్వ విచారణ

బూటకమని పోలీసు పటేలు రాజీనామా

నైజాంలో అకునూరు, మాచిరెడ్డి పల్లి, ఖమ్మం మొదలైనచోట్ల పోలీసుల దౌర్జన్యాలు మిక్కుటంగా జరిగినట్టు లోగడ వార్తలు వచ్చాయి. నిజాం ఆంధ్ర మహాసభాధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు, కర్ణాటక మహాసభా కార్యదర్శి శ్రీకృష్ణమాచారి జోషి మొదలైనవారు పోలీసుదౌర్జన్యాలను ఖండిస్తూ పత్రికా ప్రకటనలు చేశారు. దానిపై మే 5వ తేదీన ప్రజానాయకుల ప్రకటనలు అసత్య పూరితాలనీ. నిందా గర్భితమైన ఆరోపణలనీ నైజాం ప్రభుత్వం ప్రకటించింది. అందులో అకునూరులో జరిగిన పోలీసుఅఘాయిత్యాలపై నారాయణ రెడ్డిగారి ప్రకటన అసత్యమంటూ యిలా వ్రాశారు.

ఆ నిందలేమన: (1) అకునూరు గ్రామంలో రిజర్వుపోలీసులు స్త్రీలను మానభంగ మొనరించిరనుట (2) మరి యొక రిజర్వు పోలీసుదళము మొటకుదురులో యిండ్లను లూటీచేసి స్త్రీలను చెరచిరనుట. ఈ నేరములనుగూర్చి పిర్యాదులేమియును పోలీసు ప్రధాన స్థానమునకు చేరలేదు. ఈ చర్యల విషయమైన తేదీలుగానీ, ఇతరవివరాలుగానీ తెలుపబడలేదు. అయినను దర్యాప్తుచేసి రిపోర్టును పంపమని నల్లగొండ జిల్లా పోలీసు సూపరెండెంటు కోరబడెను. విచారణానంతరము యీ నిందారోపణలు అసత్యములని తేలినచో ఇట్టి అక్రమప్రచారమునకు బాధ్యులగువారిపై ప్రభుత్వమువారు కఠిన చర్య తీసికొందురు."

విచారణ చేయకుండానే "నిందారోపణలనీ, 'అసత్యములనీ' 'అక్రమ ప్రచారమ'నీ ప్రభుత్వం ప్రకటించటంలో ఎంత నిరంకుశత్వమూ, ఎంత తొందరపాటు వుందో వేరే చెప్పనక్కరలేదు.

విచారణలో తేలిన అంశాలు

ప్రభుత్వ ప్రకటనప్రకారం విచారణకై 5. తీరు 1355 తేదీనాడు మదద్‌గారు మొహతమీమ్, (అసిస్టెంటు డి. యస్. పి.) జనగాం పోలీసు సబిన్స్పెక్టరు మరియు మొహర్రీరు, జమేదారు, ఒక కానిస్టేబుల్ అకునూరు వెళ్ళారు. పోలీసు పటేలును పిలిపించి జనగామ పోలీసు సబిన్స్పెక్టరు విపరీతంగా తిట్టాడు. తర్వాత మొహర్రరు పటేలును వెంటబెట్టుకొని హరిజన యిళ్ళకువెళ్ళి జమాన్లు తీసుకున్నారు.

చొల్లు పిద్దమ్మ-వయస్సు 25 సం.

మొహర్రరు ప్రశ్న: నీ యింటికి ఎంతమంది పోలీసులు వచ్చారు?

జవాబు: సాయంత్రం 5½ గంటలకు నా యింటికి యిద్దరు పోలీసులు వచ్చారు?

ప్రశ్న: నీ విక్కడ ఏంచేస్తున్నావు

జవాబు: నేను ఇంట్లో వండుకుంటున్నాను.

ఆంధ్రమహాసభాధ్యక్షునిపై నిసిత విమర్శ

ప్ర: ఎందుకువచ్చినారు: ఏమన్నారు?

జ: నీ మగడు వున్నాడా యని వచ్చారు. ఇంట్లోజొరబడ్డారు. రావడంతోటే నాపైబడి నా చేతులు గట్టిగా పట్టారు. భయంతో నా భర్తలేడని అరిచాను. కాని వినలేదు. ఒకరు బయట ఉండి ఒకరు నన్ను చెరచాడు. నాచంకలో పిల్లవుంటె క్రిందగుంజి పారవేశారు.

తర్వాత మొహర్రరు "నీవీప్రకారం చెప్పుకుంటె నీ కులంపోతుంది. నీకు అపకీర్తివస్తుంది. ఈ విధంగా చెప్పుకో వద్దు" అని నీతి బోధచేశాడు.

—లచ్చి—

లచ్చి-జవెజె, వెంకడు, బయాన-వయస్సు 25 - జయిాది ప్ర: నీపేరేమి?

జ: నా పేరు లచ్చి.

ప్ర: ఈ గ్రామములో జరిగిన గడబడ నీకు తెలుసా?

జ: పండుగ ముందు సంక్రాంతికి పోలీసులువచ్చి గడబడచేశారు.

ప్ర: పోలీసులు చాలామంది మాదిగ ఇండ్లలోకి వచ్చారా?

జ: వచ్చారు గడబడచేశారు.

ప్ర: నీ వద్దకు వచ్చారా?

జ: ఆ వచ్చారు.

ప్ర: వచ్చి నిన్ను ఏమన్నారు?

జ: వచ్చి రెట్టబట్టారు,

ప్ర: రెట్టబట్టి ఏమిచేశారు?

జ: నన్నునెట్టి నాచెంప కొరికారు. నేను లొల్లినెటాను.

ప్ర: ఎంతమంది వచ్చారు?

జ: ఇద్దరువచ్చి ఒకడు లోపలకు వచ్చి ఒకడు బయటఉన్నాడు.

ప్ర: ఎవరన్నా చూచారా?

జ: ఎవడు లేరయ్యా మొగాళ్ళు ఎవరులేరు.

జయిాది, మంతజిం, చినాలి, అవి తిట్టి బెదరించాడు. దీనివల్ల ఆమె చాలా భయపడిపోయింది. ఏమి చెప్పజాలక పోయింది. తర్వాత బాలిని పిలిపించారు,

జమదీ ప్ర: ఈ గ్రామంలో జరిగిన గడబడలనుగూర్చి తెలుసా?

జ: ఈ గ్రామమునకు చాలమంది పోలీసులువచ్చారు. గడబడచేశారు.

ప్ర: మీ దగ్గరకు ఎవరన్న వచ్చి ఏమైనా వ్రాసుకవెళ్లారా?

జ: వచ్చి వ్రాసుకపోయినారయ్యా

ప్ర: నీవుఏమనిచెప్పినావు.

జ: మా ఇంటికివచ్చి నన్ను ఖరాబు చేసిండు. నారెట్టపట్టి నాచెంపలు కొరికారు. నేను ఒక్కదానినే ఇంట్లోవుంటిని.

ప్ర: మీదగ్గరకు వ్రాసుకపోవచ్చిన ఆయన దగ్గరకు నిన్ను ఎవరుతీసుకు వెళ్ళారు.

జ: నాదగ్గరకు నెతుసిందివచ్చి పోలీసుపటేలు రమ్మంటున్నాడని తీసుక పొయ్యాడు.

ప్ర: ఎవరింటికి.

జ: ఎలగలరామయ్య పటేలుఇంటికి

ప్ర: వచ్చినాయన ఎట్లాఉన్నాడు. కర్రెగానా ఎర్రగానా?

జ: చాలారోజులక్రింద వచ్చారు. చీకట్లోయుండబట్టి గుర్తుపట్టలేను.

ప్ర: నిన్ను, నీతోవచ్చిన తక్కిన మాదిగస్త్రీలను చాపలువేసి కూర్చోపెట్టా లేక కుర్చీలువేసి కూర్చుపెట్టా వచ్చినాయన బయాన్లు తీసుకున్నది.

జ: మాకు చాపలులేవు, కుర్చీలు లేవు. క్రిందనే కూర్చున్నా.

ప్ర: వచ్చినాయన కుర్చీమీదకూర్చున్నాడా? మీతోకలిసికూర్చున్నాడా?

జ: అరుగు మీదదీపం పెట్టుకొని కూర్చొని వ్రాసుకున్నాడు.

తర్వాత ఉర్దూలో 'చినాలి' యని 'లమిడి' యని పెద్దగా అరుస్తు తిడుతు మీదపడికొట్టవచ్చాడు జయిాదిముంతజిం బాలిచాలా భయపడిపోయింది. తర్వాత మొహర్రీరు బాలితో ఇప్పుడుండిమీరు పోలీసు వాండ్లను పిలిపిస్తే వచ్చినారు కదూ. అని ప్రశ్నించాడు?

బాలిజ: వాండ్లెబలవంతంగా, మా ఇంట్లో జొరబడి మమ్ములను పట్టుకున్నారు.

చాకలి పొట్లిపల్లి నర్సనిభార్య

జమీను ప్రశ్న: ఈఊళ్ళో గడబడ జరిగినది నీకు తెలుసా?

జ: పోలీసువాండ్లు వచ్చి గడబడ పెద్దగా చేశారు.

ప్ర: ఆరోజు నీమగడు ఇక్కడ వున్నాడా?

జ: నామగడు జైలులో ఉన్నాడు.

ఆమెనుతర్వాత "నీమగడు జైలులోకి పోయిండు. వచ్చిన వాండ్లతో చెప్పుకుంటె విడిపిస్తారనుకున్నావా అని నానాబూతులు తిట్టాడు, మమ్ములను కూడా పట్టుకొనివెళి జయిలులో పెడతా వన్నాడు.

ప్ర: నీ ఇంటికీ ఎంతమంది పోలీసులు వచ్చారు ఏమిచేశారు?

జ; ఇద్దరువచ్చి ఇంటిలో జొరబడ్డారు. నన్ను పట్టుకొని కరాబుచేశారు

ప్ర: నిన్ను ఎట్లు కరాబుచేశారు?

జబువాలేదు,

వ: బట్ట నీవుతీశావా పోలీసువాండ్లు తీశారా?

జ: లేదు

ప్ర: ఒకడువచ్చి కరాబు చేశాడా? ఇద్దరా?

జ: మొదలు ఒకడువచ్చి కరాబు చేశాడు.

ప్ర: నీకు వాడు మొదటనే చెప్పి పయిసలు ఇచ్చియుండ వచ్చుగదా?

జ: నాకు పయిసలు యివ్వలేదు బలవంతంగా చెరిచారు.

చాకలి జడలబాలి బయాను

ఆమీను ప్ర: నీయింటికి ఎంతమంది వచ్చారు?

జ: నాయింటికి యిద్దరువచ్చి నన్ను పట్టుకున్నారు.

ప్ర: పట్టుకొని ఏమిచేశారు? ఖరాబు చేశారా?

జ: అవునయ్యా. ఖరాబుచేశారు.

ప్ర: నీవు లొల్లిపెట్టినావా?

జ: అయ్యా లొల్లిపెట్టాను.

ప్ర: ఎవరన్నా వచ్చినారా?

జ: మావాండ్లు అంతకచ్చేరీ కాడనే సరబరాహీ చేస్తువుండిరి. కొట్టినాలొల్లి వినరాలేదు.

తర్వాత జిడల మల్లిగాని భార్యవద్ద బయాను తీసుకున్నారు.

ఈవిధంగ చ 9-8-55 సాయంకాలపు 4 గంటలవరకు విచారణ ముగించుకొని 5 ఘంటలనుండి చేర్యాలకు వెళ్ళిపోయినారు.

ఇంకా - జంగిటి చంద్రి, ఎల్లి, సిద్ది అనేవాళ్ళవద్ద,మరోచాకలిస్త్రీవద్ద, ఇద్దరు హరిజనస్త్రీలవద్ద బయాన్లు తీసుకున్నారు. అందరూ జరిగింది జరిగినట్లుగా చెప్పారు. కాని, పోలీసు అధికారుల విచారణ బెదరింపులతోనూ. బూతులతోనూ జరగటంవల్ల కొన్ని కొన్ని విషయాలను ఖండితంగా చెప్పసాహసించలేకపోయారు.

పోలీసు పటేలు రాజీనామా

ఈ విచారణలోని బూటకానికీ, నిర్బంధాలకూ అసమ్మతిచూపుతూ అకునూరు పోలీసు పటేలు సేతక్ ప్రసాద్ తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చారు. రాజీనామాపత్రంలో యిలా వ్రాశారు.

"అకునూరు గ్రామంలో స్త్రీలపై పోలీసులు జరిపిన అత్యాచారముల విషయమై విచారించుటకు పోలీసు అధికారులు అకునూరు గ్రామం విచ్చేసిరి. వీరు గ్రామ రైతులను పిలిపించి ఈ రిపోర్టు ఆంధ్రమహాసభ వారికి ఇచ్చిన వారు ఎవరని బెదరించిరి. పిదప అవమానింపబడిన స్త్రీలను ఒకరినొకరిని బలవంతంగా పిలిపించిబూతులదిట్టుచు పోలీసువారు ఈవిధమైన పనులు యేమీ చెయ్యలేదని వాఙ్మూలములు బలవంతంగా యిప్పించుకొని సంతకాలు తీసుకొనిరి. స్త్రీల వాఙ్మూలములు తీసుకొనబడునప్పుడు నేవచ్చటనే యుంటిని. అస్త్రీలు

(మిగతా [illegible]వ పేజీలో)

అక్టోబరు నెలాఖరులోగా

ప్రస్తుత స్టాకులు 5 లక్షల ట

ఆహార సమస్యపై మద్రాసు

మద్రాసు, మే 27

ఈవేళ ప్రస్తుత ఆహారపరిస్థితినిగూర్చి శాసన సభలో ప్రకాశం పంతులు గారొక స్టేట్‌మెంటు చదివారు. అందులోని ప్రధాన భాగాలివి:

యుద్ధానికి పూర్వం మన రాజధానిలో ఏటేటా 40 లక్షల 80 వేల టన్నుల బియ్యం, 20 లక్షల 80 వేలటన్నుల తృణధాన్యాలు. పండేవి. ఇతర రాష్ట్రాలనుంచి, లేదా యితర దేశాలనుంచి, 4,61,000 టన్నుల బియ్యం, 9,600 టన్నుల తృణధాన్యాలు దిగుమతి అయేవి. ఇవి గాక, 60,000 టన్నుల గోధుమలుగాని, గోధుమపిండి గాని, మాకగాని, దిగుమతి అయేవి. ఇక పప్పు ధాన్యాలవిషయం మన రాష్ట్రంలో 2½ లక్షల టన్నులు పండితే, మరో 2½ లక్షల టన్నులు దిగుమతి అయేవి.

కాబట్టి, యుద్ధానికి పూర్వం మన రాష్ట్రంలో ప్రతి యేడు 80 లక్షల 70 వేల టన్నుల ఆహారధాన్యాలు తినేవాళ్ళ మన్నమాట.

యుద్ధకాలంలో

యుద్ధం ప్రారంభమయాక మొదటి రెండు సంవత్సరాలలో ఆహారపరిస్థితి ఏమంత క్లిష్టరూపం దాల్చలేదు. 1941 లో జపాను యుద్ధంలో ప్రవేశించి, సయాం-ఇండోచైనా-జావా-బర్మా మొదలైన దేశాలను ఆక్రమించుకోవడంతో, దిగుమతులు ఆగిపోయి, క్లిష్టపరిస్థితి ఏర్పడింది. అంతేకాదు. విదేశాలపై ఆధారపడే వంటి యితరరాష్ట్రాలుకూడా మనరాష్ట్రంలోనే కొనుక్కొంటూ వచ్చాయి. ఉదాహరణకు, 1942 లో సిలోన్, తిరువాన్కూరు, కొచ్చిన్, మైసూరు, హైద్రాబాద్, బొంబాయి వంటి రాష్ట్రాలకు మద్రాసురాజధాని సప్లయిచేయవలసివచ్చింది. ఈవిధంగా 1942 లో 1 లక్ష 55 వేలటన్నులు పైరాష్ట్రాలకు వెళ్ళిపోయాయి. మామూలుగా ప్రతియేటా మనకువచ్చే 4 లక్షలటన్నులు ఆగిపోవడమేకాకుండా, సుమారు 1½ లక్షలటన్నులు బయటిరాష్ట్రాలకు రవానా చేయబడ్డాయి.

ఇదియెలా సాధ్యమైందంటే, 1942 లో, మామూలుకంటె పంటలు ఎక్కువ పండేయి. ఉదాహరణకు, బియ్యం 40 లక్షల 80 వేల టన్నుల నుంచి 50 లక్షల 20 వేలకు హెచ్చేయి.

1943 లో యితర రాష్ట్రాలకు వెళ్ళే ఎగుమతులు క్రమక్రమంగా 2 లక్షల 82 వేల టన్నులకు పెరిగేయి.

దేశం మొత్తానికి ప్లాను

1942లో బియ్యానికి తరుగు 3 లక్షల 87 వేలటన్నులు. తృణధాన్యాలకు తరుగు 4లక్షల 74 వేలు. కాని ఆసంవత్సరంలో బియ్యపుదిగుమతులు లేవు. తృణధాన్యాల దిగుమతులు 34,895టన్నులు మాత్రమే 1943 లో బియ్యపు తరుగు 46,000 టన్నులు. తృణ ధాన్యాల తరుగు 2 లక్షల 83 వేల టన్నులు. కాని ఆ సంవత్సరంలో కూడా బియ్యపు దిగుమతులు శూన్యం. తృణధాన్యాల దిగుమతులు 44,784 టన్నులు. 1944 లో బియ్యపు తరుగు 58 వేల టన్నులు; తృణ ధాన్యాల తరుగు 1 లక్ష 66 వేల టన్నులు. ఆసంవత్సరపు దిగుమతులు, బియ్యం 48741 టన్నులు; తృణ ధాన్యాల దిగుమతులు 23,324 టన్నులు మాత్రమే.

వీటితోబాటు 1942, '43, '44 సంవత్సరాలలో ఇండియా ప్రభుత్వం మద్రాసుకు గోధుమలు, గోధుమపిండి లేక మాకలు కూడా పంపింది. 1944 తర్వాత గోధుమలు, గోధుమపిండి, మాకలు ఇంకా ఎక్కువగా పంపుతోంది. ఐనా, తరుగు తరుగులాగే ఉండిపోతూంది.

1942 లో కర్నూలు, అనంతపూర్, బళ్ళారి జిల్లాలలో దారుణమైన కరువు వ్యాపించింది. కరువు పనులలో పనిచేసే కూలీలకు ధాన్యం రూపంలోనే కూలి యివ్వవలసి వచ్చింది.

ఈ కారణాలన్నింటివల్ల, మద్రాసు రాజధాని 1943 లగాయతు తన పంటలపైనే పూర్తిగా ఆధారపడవలసి వచ్చింది. పై రాష్ట్రాలనుంచిగాని విదేశాలనుంచి గాని, బహుకొద్ది మాత్రమే ఆహార ధాన్యాలు వచ్చాయి.

మొత్తంమీద మద్రాసు ప్రభుత్వం క్రింది జాగ్రత్తలు తీసుకొంది.

1. టోకువ్యాపారంపై ఆజమాయిషీ

పెర్మిట్లు లేనివారు యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయకూడదని శాసించింది.

ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు పైరివేటు వ్యక్తులు బియ్యంగాని, తృణ ధాన్యాలు గాని ఎగుమతి చేయరాదని ప్రకటించింది.

వర్తకులకు లైసెన్సు లిచ్చే పద్ధతిని ప్రవేశ పెట్టింది.

2. అధికపంటల ఉద్యమం

మద్రాసుప్రభుత్వం అదనపుభూమిని సాగు క్రిందికి తీసుకొచ్చింది. దాళవా పంటలకు నీరు యిచ్చింది. దీర్ఘకాలపు పంటలకు బదులు తక్కువకాలపు పంటలకు ప్రోత్సాహమిచ్చింది. వ్యాపారపంటలకు బదులు ఆహారధాన్యాలు వేయవలసిందిగా సలహాయిచ్చింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకొంది. ఎరువులు ఎక్కువవేసి, మేలురకపువిత్తనాలువేసి, పంటలు ఎక్కువ పండించవలసిందిగా ప్రచారం చేసింది. ఎరువులు, విత్తనాలు కొనుక్కొనేటందుకు రైతులకు ధారాళంగా అప్పులిచ్చింది.

1946 సెప్టెంబరు 30వ తేదీ నాటికి 1,80,228 యకరాలభూమి అదనంగా సాగులోకి వచ్చింది. ఐతే, యీ అధికపంటల ఉద్యమం యొక్క ఫలితంగా అదనపు పంటలు పండక పోవడానికి కారణం ఏమంటే, అతివృష్టి - అనా

రైతులు మిగులు ధాన్యాన్ని ప్రభుత్వ ఏజంట్లకే అమ్మాలి

వృష్టులవల్ల కొన్ని జిల్లాలలో పంటలు దెబ్బ తిన్నాయి.

3. ప్రొక్యూర్‌మెంటు

మిగులు ప్రాంతాల్లో పండిన ధాన్యాన్ని సేకరించుటకు 1945 లో 6 జిల్లాలలోను 1946 లో మరో 4 జిల్లాలలోను ప్రొక్యూర్‌మెంటు ఏజంట్లు నియమింపబడ్డారు. ఈ యేడు ఫిబ్రవరి మాసంలో ప్రొక్యూర్‌మెంటు పద్ధతి అన్ని జిల్లాలలోను ప్రవేశపెట్టబడింది. ప్రతి జిల్లాలోను యిప్పుడు జిల్లా సప్లయి ఆఫీసర్లు, తాలూకా సప్లయి ఆఫీసర్లు, ఫిర్కా సప్లయి ఆఫీసర్లు, ఉన్నారు. వీరు ప్రతి రైతువద్ద ఉన్న అదనపు ధాన్యాన్ని కొని, రేషనింగ్ ఏరియాలకు సప్లయి చేస్తారు.

4. రేషనింగు

1944 జూన్ నెలాఖరుకు, రాజధాని యందలి ముఖ్య పట్టణాలన్నింటిలో స్టాట్యుటరీ రేషనింగ్ ప్రవేశపెట్టబడింది. (స్టాట్యుటరీ రేషనింగ్ అంటే ప్రతివ్యక్తికీ నిర్ణీతమైన కొలత ప్రకారం ఆహార పదార్థాలు సప్లయి చేయడం) ఇప్పుడు 83 పట్టణాలలో ఇది అమల్లో ఉంది. బియ్యం తృణధాన్యాలు, గోధుమలు లేక గోధుమ పదార్థాలు యిస్తున్నారు. మొదట 16 ఔన్సులతో ప్రారంభించి, ఫిబ్రవరి 17వ తేదీనుంచి 12 ఔన్సుల చొప్పున యిస్తున్నారు. అనుకున్నన్ని స్టాకులు రావనేభయం వల్ల యిలా తగ్గించవలసి వచ్చింది. కాయకష్టం చేసేవారికి మరో 4 ఔన్సులుయిస్తున్నారు.

బాగా తరుగు ప్రాంతాలైన 6 జిల్లాలలో ఇన్ఫార్మల్ రేషనింగ్ కూడా అమల్లో ఉంది (ఇన్ఫార్మల్ రేషనింగ్ అంటే, నిర్ణీతమైన కొలత ఉండదు; వచ్చిన స్టాకులనుబట్టి హెచ్చించడం గాని, తగ్గించడం గాని, చేస్తారు) ఈ పద్ధతి ప్రకారం ఎవరూ రేషన్‌ఫారాలు పూర్తిచేయ నవసరం ఉండదు. పొరబాట్లు జరిగితే, శిక్షించరు. తంతు చాలా తగ్గుతుంది. తర్వాత ఇతర జిల్లాలకు కూడా యీ విధానం వర్తింపచేయబడింది. మిగులు జిల్లాలలో కూడా కొన్ని ప్రాంతాలలో ఇన్ఫార్మల్ రేషనింగ్ వచ్చింది; మరికొన్ని చోట్లకు వస్తూంది. ఈ విధంగా, రాష్ట్రంలో, రైతులుకానివారికి 2 కోట్ల 14 లక్షల మంది జనాభాకు రేషన్లు లభిస్తున్నాయి. రైతులు కూడా ఒక విధంగా రేషనింగ్ క్రిందికి వచ్చారు ఎందువల్లనంటే ఒకొక్క వ్యక్తికి రోజుకు 16 ఔన్సుల బియ్యం చొప్పున మిగిల్చి, మిగతా ధాన్యాన్ని ప్రొక్యూర్ చేస్తారు.

ఈ సంవత్సరపు పరిస్థితి

ఇక ఈ సంవత్సరపు పరిస్థితి ఎలా ఉందో చూదాం. వర్షాభావంవల్ల కొన్నిజిల్లాలలోపంటలు చెడిపోయాయి. తుఫానువల్ల సర్కార్ జిల్లాలలో పంటలు నాశనమయాయి. 38,27,000 టన్నుల బియ్యం10 42,000 టన్నుల తృణ ధాన్యాలు మాత్రమే ఈయేడు మనరాజధానిలో పండుతాయి. అంటే, 10,39 800 టన్నుల బియ్యానికీ, 6,40,000 టన్నుల తృణధాన్యాలకూ తరుగుఏర్పడుతుందన్నమాట. మొత్తం తరుగు 16,79,800 టన్నులు.

ఇప్పుడున్న 12 ఔన్సుల రేషను ప్రకారం, మనరాష్ట్రానికిఅక్టోబరునెలాఖరువరకు 12,72,000 టన్నుల ఆహారధాన్యాలు తెప్పించుకోవాలి.

సప్లయికి అవకాశాలు

అక్టోబరుతర్వాత విదేశాలనుంచి ఆహారపదార్థాలు విరివిగాదిగుమతిఅయ్యే అవకాశాలు ఉన్నందున, అక్టోబరువరకు మనం ఈ 12,72,000 టన్నుల తరుగును పూర్చడం ఎలాగఅనే సమస్యపై దృష్టిని కేంద్రీకరించుదాం.

మే 2 వ తేదీనాటికి మనరాష్ట్రంలో మొత్తం 5,21,000 టన్నులు ఉన్నాయి (వీటిలో 4,84,500 టన్నులు బియ్యం; 25 000 టన్నులు తృణ ధాన్యాలు; 12 000 టన్నులు గోధుమలు. గోధుమ పదార్థాలు) విదేశాల నుంచి, లేదా ఇతరరాష్ట్రాల నుంచి 1 16,000 టన్నుల బియ్యం, 500 టన్నుల తృణధాన్యాలు. 30 వేల టన్నుల గోధుమలు మొత్తం 1,46 500టన్నుల ఆహారధాన్యాలువస్తవని వాగ్దానాలున్నాయి. రైతుల వద్దనున్న మిగులు ధాన్యం, 3 లక్షల టన్నుల బియ్యం, 36,000 టన్నుల తృణధాన్యాలు. లభిస్తాయని ఆశించు తున్నాం. సెప్టెంబరు, అక్టోబరు, నెలలలో కోతకువచ్చే పిదప పంటలు కూడా దృష్టిలో ఉంచుకొని ఈ అంచనా వేస్తున్నాము. కాని, మెట్టూరు రిజర్వాయరులో నీరు తక్కువగా ఉండడంవల్ల పంటపూర్తిగా లభిస్తుందని చెప్ప లేం.

కాబట్టి, అక్టోబరు నెలాఖరులోగా మనరాష్ట్రానికి అవసరమైన 12,72,000 టన్నుల్లో 10,04 000 టన్నులు మాత్రమే మనవద్ద ఉంటాయి. 2,68,000 టన్నుల తరుగు ఏర్పడుతుంది. ఇదికూడా [illegible]

చేనేత బట్ట

100 కి 15 చొప్పున

మద్రాసు కౌన్సిల

మద్రాసు, మే [illegible]

ఈవేళ సమావేశమైన లెజిస్లేటివ్ కౌన్సిల్లో మద్రాసు ప్రధాని ప్రకాశం పంతులుగారు నూలును గురించి, బట్టల సమస్యనుగురించి ఒక ప్రకటన చేశారు. అందులోని ప్రధానాంశాలు ఇవి.

నూలు ఉత్పత్తి విషయంలో మద్రాసు మిగులు రాష్ట్రం. ఈ రాష్ట్రంలో తయారైన నూలు యీ రాష్ట్రంలోనే ఉంటే, నూలు కరువు వుండదు. కాని, 1945 ఏప్రిల్‌లో బొంబాయి టెక్స్‌టైలు కమీషనరు దేశానికంతకూ నూలు పంపక స్కీము ఒకటి అమల్లోకి తీసుకొచ్చారు. దాని ప్రకారం మన రాష్ట్రానికి 21, 305 బేళ్ళు మిగుల్చుతారు.

అందుచే ఇప్పుడిస్తున్న నూలు రేషన్ ఒక్కొక్క చేనేత పారిశ్రామికునికి నెలలో 10 రోజులు మాత్రమే పని కల్పిస్తూంది. ఇటీవల తీసిన లెక్కలుచూస్తే, ప్రస్తుతం మన రాష్ట్రంలో 4,96,000 పనిచేసే మగ్గాలు ఉన్నాయి. కాని ఫాక్టు ఫైండింగ్ కమిటీ తయారుచేసిన లెక్క ప్రకారం 3,96,101 మగ్గాలుమాత్రమే ఉన్నాయి 46,350 మగ్గాలు పనిచేయడంలేదు. ఇవి తప్పు అంచనాలైవుంటాయి. యుద్ధకాలంలో మిల్లుబట్టల కొరతఏర్పడ్డంవల్లను, నేతబట్టకు కంట్రోలు లేక పోవడంవల్లను, అదనంగా 75,000 మగ్గాలు పని చేయ నారంభించాయి.

మిల్లుబట్టల కొరత

మన రాజధానికి యికనుంచి ఒక్కొక్కనికి సంవత్సరానికి 10. 8. గజాల చొప్పున బట్టలు పంపకం చేయడానికి కోటా నిర్ణయించారు. ఈ 10. 8. గజాలలో 4. 2. గజాలు మిల్లుబట్ట 6. 6. గజాలు చేనేతబట్ట మన రాజధానియొక్క మొత్తం జనాభా 5 కోట్ల 30 లక్షలు. వీరిలో 1 కోటి 60 లక్షలమంది 12 సంవత్సరాలలోపు వాళ్ళు. ఇప్పుడివ్వబడిన కోటానుబట్టి పెద్దవారికి ఒక్కొక్కరికి 5 గజాల చొప్పున, పిల్లలకు 2 గజాలచొప్పున. మాత్రమే లభిస్తుంది. చీరలు దక్షిణదేశంలో తక్కువ తయారౌతాయి. ధోవతులు నెలకు 14,000 మాత్రమే తయారవుతాయి. అందువల్ల, మిల్లుచీరలకు, ధోవతులకు, వాయిల్సుకు, అద్దకపు చీటీలకు బొంబాయి రాజధానిమీదే ఆధారపడవలసి వస్తోంది.

ప్రజలు వీటికోసమే ఎక్కువగా ఎగబడుతూండడంవల్ల పరిస్థితి మరీ విషమిస్తోంది. ఇవి బొంబాయినుంచి తగినన్ని రావడంలేదు. అందువల్ల, 10 కుటుంబాలకు ఒకచీర అయినా (సంవత్సరానికి) దొరకడంలేదు. ఒక్కొక్కో కుటుంబానికి ఒక ధోవతి అయినా లభించడం లేదు.

మన రాజధాని చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి.

12 లక్షల టన్నులు కావాలి

...న్నులు మాత్రమే వున్నాయి

అసెంబ్లీలో ప్రధాని ప్రకటన

...ఉంచనాకాదు. వాగ్దానం చేయబడిన స్టాకులు పూర్తిగా రాకపోవచ్చు: లేదా సకాలంలో రాక పోవచ్చు. వివిధ జిల్లాలలో సేకరించిన ధాన్యము. రాకపోకలవల్ల ఆలస్యం కావచ్చు. కొన్ని చెడి పోవచ్చు.

పై వివరాలన్నీ పరిశీలిస్తే, ఒక విషయం స్పష్టంగా బోధపడుతుంది. ఎన్నికట్టుదిట్టాలు చేసుకున్నా, అక్టోబరు నెలాఖరులోగా విదేశాల నుంచిగాని, యితర రాష్ట్రాలనుంచిగాని, దిగుమతులు రాకపోతే ప్రమాదం తప్పదు. కాబట్టి రాష్ట్రంలో కరువు కాటకాలు వ్యాపించకుండా ఉండాలంటే, ఇతర రాష్ట్రాలనుంచి, ఇతరదేశాల నుంచి సహాయం చాలా అవసరం. ఇండియా ప్రభుత్వం యిందుకు పూనుకొని పనిచేస్తుందని ఆశిస్తున్నాను. అక్టోబరు నెలాఖరు తరువాత కూడా, దిగుమతులు అందువరకుదిగుమతిఅవసరం ఉంటుంది. ఎందువల్లనంటే, పంటలు కోతకు వచ్చే సమయం అదే.

తక్షణచర్యలు

వెంటనే జరుగవలసిన చర్యలు యివి:

(1) బియ్యంరేషను 12 ఔన్సులనుంచి 10 ఔన్సులకు తగ్గించి, మిగతా 2 ఔన్సులు గోధుమల రూపంలోగాని గోధుమ పదార్థాల రూపంలో గాని, ఇస్తుంది.

(2) చిలగడ దుంపలు, వేరుసెనగలు మొదలైన ఉపహారాలు కూడా వ్యాప్తిలోకి తీసుకు రావాలి.

(3) ప్రొక్యూర్‌మెంటుచేసేటప్పుడు, రైతులు తమవద్దనున్న మిగులు ధాన్యాన్ని ప్రభుత్వ ఏజంట్లకే అమ్మేటట్లు చేయడానికి ప్రజాభిప్రాయంలో మార్పు తీసుకురావాలి. 3,36,000 టన్నుల తరుగును పూర్చడానికి రైతులు చొరవతో ముందుకు రావాలి.

(4) అధికాహారోత్పత్తికి ప్రభుత్వం ప్రోత్సాహమిస్తుంది. చిరుపంటలు పండించిన వారికి యకరం 1కి రు. 15 లు చొప్పున బోనసు యిస్తుంది. నూతులు త్రవ్వి సాగుచేసుకునే వారికి కూడా బోనసు యిస్తుంది. ఎరువులు, విత్తనాలు చౌకధరలకు సప్లయిచేస్తుంది.

(5) ఆహార పదార్థాలను పొదుపుగా వాడాలి. రేషనింగు రూల్సుకు వ్యతిరేకంగావెళ్ళే వారిపై కఠినచర్య తీసుకోబడుతుంది.

(6) ఆహారధాన్యాలను ప్రొక్యూరు చేసేటప్పుడు రైతులకుగాని, కొనుక్కొనేవారికిగాని, అన్యాయం జరక్కుండా చూడాలి. రానున్న కోతలకాలంలో ధాన్యంధర ఎంత ఉండవలసిందీ తరవాత నిర్ణయం జేస్తాం. రైతుకు న్యాయంగా ఎంతధర రావాలో ఆలోచించే నిర్ణయించబడుతుంది.

(7) గోధుమల ధరలు, గోధుమ పదార్థాల ధరలు బియ్యం ధరలకంటె తగ్గింపబడతాయి. వీటికి అలవాటుపడని ప్రజలు యీ క్లిష్టపరిస్థితుల్లో విటిని ఉపయోగించేటట్లు చేయడమే దీనిఉద్దేశం.

...కు కంట్రోలు

...ధరలు తగ్గుతాయి!

...లో ప్రధాని ప్రకటన

అందువల్ల, బట్టకు కరువనేది ఉండకూడదు. ప్రజల అభిరుచులనుబట్టి, ఏ నెలకు ఆ నెల మనం చేనేత బట్టను విరివిగా సప్లయి చేయవచ్చు. ప్రజా సామాన్యం విషయం చెప్పవలసివస్తే, చేనేతబట్టకే వారు అలవాటు బడ్డారు. కాని, వారంతా నేడు మిల్లుబట్టలమీదికి ఎగబడుతున్నారు. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. చేనేతబట్ట ఖరీదు మిల్లుబట్ట ఖరీదు కంటె రెట్టింపుకు పైగా ఉంది.

ప్రజలకు ముఖ్యంగా పేదప్రజలకు మిల్లుబట్ట అందడంలేదనే ఫిర్యాదులు చాలా వస్తున్నాయి. అన్ని ప్రాంతాలలో ప్రజలందరికీ న్యాయంగా మిల్లుబట్ట అందేలా చూడ్డానికి ఒక స్కీమును ప్రభుత్వం ఆచరణలో పెట్టబోతూంది. అది సరిగా అమలుజరగడానికి గ్రామకమిటీలయొక్క, ఫిర్కా, తాలూకా జిల్లాకమిటీలయొక్క సహకారం తీసుకొనబోతూంది.

ఆహారధాన్యాల సేకరణ, పంపకం మొదలైనవి కూడా ఈ కమిటీలే చూస్తాయి.

చేనేతబట్టల కంట్రోలు

ఈ రాష్ట్రానికి యివ్వబడిన కోటాలో అధిక భాగం నేతబట్టలే కాబట్టి, నేత బట్టకు కంట్రోలు పెట్టడిదే ప్రజలకు సహాయం చేయడం అసంభవం. ఇందుకు ప్రభుత్వం ఒక స్కీమును తయారు చేస్తోంది.

ఈ స్కీముప్రకారం, చేనేత పారిశ్రామికులకు యిప్పుడిచ్చే మజూరిరేట్లలో మార్పుండదు. ధకారి వ్యాపారస్తులు అధికలాభాలు పొందకుండా చూడడమే, దీని ఉద్దేశం.

ఒక టోకు వ్యాపారస్తుడు మరొక టోకు వ్యాపారస్తునికి చేనేతబట్ట అమ్మకుండా చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రతి టోకు వర్తకుడు రిటెయిల్ వర్తకునికే బట్ట అమ్మాలి. మగ్గంమీద నేసే వారందరు ఉత్పత్తికయ్యే ఖర్చులపై 100 కి 15 చొప్పున లాభాలు తీసుకోవచ్చు. టోకు వ్యాపారస్తులైతే, 100 కి 4- రెటెయిల్ వర్తకులైతే 100 కి 10. చొప్పున పారిశ్రామికునికి గిట్టుబాటైన ఖరీదుపై లాభాలు తీసుకోవచ్చు. ప్రతి సరుకుమీద, దాని ధర ఎంతో తెలియజేస్తూ చీటీలు అంటించాలి. ఈ స్కీము అమల్లోకివస్తే, చేనేత బట్ట ధరలు 100 కి 15 చొప్పున తగ్గుతాయి. పారిశ్రామికులు నూలు కొనుక్కునేటప్పుడు, మిల్లు యజమానికి యిచ్చే లాభమే గాకుండా, 100 కి ...0 నుంచి 15 వరకు నూలు వ్యాపారస్తులు తీసుకునే లాభంకూడ కలుపుకొని కొనుక్కోవలసి వస్తుంది. అందువల్ల, నేతబట్టల ధరలు బాగా తగ్గడం సాధ్యంకాదు.

గ్రామ కమిటీలు

గ్రామ కమిటీలో 6 నుంచి 8 మందివరకు సభ్యులుంటారు. చిన్నగ్రామాలలో రెండుమూడు కలిసి ఈ కమిటీలు ఏర్పడుస్తారు. మునిసిపాలిటీలో గ్రామాలు కూడ చేరివున్నప్పుడు అక్కడ ఒక కమిటీ ఏర్పడుతుంది. అధ్యక్షుణ్ణి కమిటీయే ఎన్నుకుంటుంది. ప్రజలందరికీ నిజమైన ప్రాతినిధ్యం వహించగల కమిటీగా ఉండేటట్లు డిప్యూటీకలెక్టరు చూడాలి.

తాలూకా కమిటీలు

ఫిర్కాలోని గ్రామకమిటీలన్నీచేరి తాలూకా కమిటీకి ఇద్దరిని ఎన్నుకుంటాయి. తహసీల్దారు ఈ ఎన్నిక జరుపుతారు. అలా ఎన్నుకోబడిన దాదాపు పదిమంది సభ్యులతో తాలూకా కమిటీ ఏర్పడుతుంది. తహసీల్దారు కన్వీనరుగా ఉంటారు. ఈ కమిటీలో డివిజనల్ ఆఫీసరూ ఆ ప్రాంతంలోని శాసనసభ్యులూ సభ్యులుగా ఉంటారు.

జిల్లా కమిటీలు

జిల్లా కమిటీ ఇలా ఏర్పడుతుంది. ప్రతి తాలూకా కమిటీ ఒకొకరిని పంపుతుంది. జిల్లా కలెక్టరు, సప్లయి ఆఫీసరు అధ్యక్ష కార్యదర్శులుగా ఉంటారు, జిల్లారేషనింగుఆఫీసరు, వ్యవసాయశాఖఆఫీసరు కో-ఆపరేటివ్ రిజిస్ట్రారూ ఇందులో సభ్యులుగా ఉంటారు. శాసన సభ్యులు సభ్యులుగా ఉంటారు. వీరందరు కాక మరి ముగ్గురిని కోఆప్టు చేసుకోవచ్చును. కో-ఆపరేటివ్ హోల్‌సేల్ స్టోర్సు ఉన్నచోట వాటి ప్రతినిధిని చేర్చుకోవాలి.

ధాన్యసేకరణలో ప్రజల సహకారం

ప్రజల సహకారం

ఆహారసమస్య పరిష్కారంలో ప్రజల సహకారానికి ప్రభుత్వం ఈక్రింది సూచనలు చేసింది. గ్రామ తాలూకా జిల్లా ఆహారకమిటీలను ఏర్పరుస్తారు.

కమిటీల అధికారాలు

రైతుల భూమి, పంట మిగులు ధాన్యం గూర్చి గ్రామ కమిటీలు జాబితాలు తయారు చేస్తాయి. రైతులకు తెలుపుతాయి. ఏవైనా ఆక్షేపణలుంటే గ్రామ కమిటీలు విని ఆఖరు జాబితాను తయారు చేయాలి.

ధాన్యసేకరణలో రైతుకు అవసరమైనంత ధాన్యాన్ని ఉంచాలి. తాలూకా కమిటీల సలహాతో కలెక్టరు, ఏతాలూకాలో ఎంతధాన్యం వదలాలో నిర్ణయిస్తాడు. రైతుఅవసరాలు లెక్కవేసేటప్పుడు, కూలీలకు ధాన్యరూపేణా కూలి ఇవ్వడానికూడ చూడాలి.

రేషన్ కార్డులను కూడ యీ కమిటీలే తనిఖీ చేయాలి. ఆహారానికి తగినంతధాన్యాన్ని గ్రామ కమిటీలే సేకరిస్తాయి. వారే కోఆపరేటివ్ సొసయిటీగా ఏర్పడతారు. అలా సాధ్యపడకపోతే, తహసీల్దారు, ఈకమిటీల సలహాతో ఒకరిద్దరు ఏజంట్లను నియమిస్తాడు. వీరు రైతుల నుండి కలెక్టరు ఏర్పరచిన ధరలకు ధాన్యాన్ని కొని రేషన్‌కార్డులున్నవారికి అమ్ముతారు. ఏజంట్లున్నచోట ధాన్యం నిలవకు వారే ఏర్పాట్లు చేసుకోవాలి, కమిటీలే అమ్మేపక్షం గిడ్డంగిని తహసీల్దారు చూపిపెడతాడు. అమ్మకం సామాన్యంగా వడ్లరూపంలోనే ఉండాలి.

కమిటీలే దంపించి అమ్మవచ్చును. అవసరమైతేమిల్లుకు పంపవచ్చును.

గ్రామ కమిటీలు తయారుచేసిన జాబితాలు సరిగా ఉన్నవా లేవా తాలూకాకమిటీలు పరిశీలించాలి. గ్రామంలో మిగులు ధాన్యం గూర్చి లెక్క సరిగా ఉందా లేదా వీరు పరిశీలించాలి, అవసరమైతే లెవీని ఎక్కువ చేయవచ్చును. ఏ రైతుకైనా అన్యాయం జరిగితే, గ్రామ కమిటీమీద తాలూకా కమిటీలకు అపీలు చేసుకోవచ్చును. అదే విధంగా అపీలు అధికారికి కలెక్టర్ కమిటీ నిర్ణయం తెలుపవచ్చును. దానికి తహసీల్దారు అధ్యక్షత వహిస్తారు.

గ్రామంలో మిగిలిన ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు ఫిర్కాను అయిదారు గ్రూపులుగాచేసి ప్రతిగ్రూపుకు ఒక డిపో ను ఏర్పరుస్తారు. కోఆపరేటివ్ సొసైటీ ఉంటే అదే కాంట్రాక్టును ఏర్పరచి పనిచేస్తుంది. ప్రతి డిపో వసూలుకు ఒక ఏజంటును నియమిస్తుంది. వారు నిల్వలెక్కలు తహసీల్దారుకు పంపాలి. ఆయన తరుగు ప్రాంతాలకు పంపే ఏర్పాట్లు చేస్తాడు. కోఆపరేటివస్టోర్సు ద్వారా ఈ పని చేయించవచ్చును. లేనిచోట్లస్టోర్సును ఏర్పరచాలి.

ధరలు

ధరలను పరిశీలించి ముందుగనే ప్రభుత్వం నిర్ణయిస్తుంది. గ్రామాలలో ధరలను కలెక్టరే ఏర్పరుస్తాడు జిల్లాకమిటీ సలహాతోనేఅపని చేస్తాడు.

ఈ గ్రామకమిటీలు ఏర్పడుతూనే ధాన్యపు గిడ్డంగులు చూసుకోవాలి. అవి ఏర్పడుతూనే కిరోసిన్, పంచదార, గుడ్డలు, నూలు మొదలైన వాని అమ్మకం వాటికే ఇవ్వబడుతుంది. వ్యవసాయ పనిముట్లనుకూడ కమిటీలకేఅప్పగిస్తారు. గ్రామాలకు, తాలూకాలకు కోటానుకలెక్టరే నిర్ణయిస్తాడు. కమిటీల సలహా తీసుకుంటాడు. వీనిపంపకం తాలూకా గ్రామకమిటీలు చేస్తాయి.

గ్రామ కమిటీ పంపకం జాబితాను తయారుచేసి, ఫిర్కాసప్లయి ఆఫీసరుఅనుమతిపొందాలి. వీనిపై ఆక్షేపణలుంటే తాలూకా కమిటీలకు అపీలు చేసుకోవచ్చును.

ఇప్పటి ఆహారకమిటీలు రద్దవుతాయి. ఇంత వరకు సేకరణ విధానం కఠినంగా జరిగిందని, కేసులు అని చట్టాగా పెట్టారని తెలుస్తున్నది. కలెక్టర్లు అలాంటి కేసులలో బుద్ధిపూర్వకంగా ధాన్యమివ్వకుండా చేయ ప్రయత్నించినవి తప్ప మిగతవి ఉపసంహరించుకోవాలి.

కథ

మా ఉద్యమం

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఇప్పుడా మాఉద్యమం ప్రారంభించి మా శిబిరం నెలకొల్పి రెండు పుష్కరాలయింది. అంతకు పూర్వం ఏదో సారస్వతసేవ చేస్తూఉండేవాళ్ళం గాని విశిష్టమైన ఉద్యమంలేదు. మాకు జీవం యిచ్చింది వేదాంతిగారు.

వేదాంతి యుగపురుషుడు. కేవలమూ సరస్వతీ అవతారం ఆయన జీవిత చరిత్ర అచ్చవుతోంది. తాను వెనక శృంగారప్రబంధాలూ, అపరాధపరిశోధక నవలలూ విరివిగా చదివి సరస్వతి కెంత అపచారం చేసిందీ ఆయన అందులో దాపరికం లేకుండా చెప్పుకున్నాడు. ఆయన జీవిత వివరాలిక్కడ ఇవ్వటానికి అవకాశంలేదు.

కాని ఈ మహనీయుణ్ణి గురించి రెండుముక్కలు చెబుతాను. దేశంలో ఉన్న రచయితల ఆర్థికదుస్థితి చూసి ఈయన సర్వసంగపరిత్యాగిఅయి ఎప్పటికైనా దేశంలో భోజరాజ్యం స్థాపించాలని బద్ధకంకణుడైనాడు. సంఘంలో అన్యాయం ప్రబలి పెట్టుబడిదార్లు మొదలైనవాళ్లు రచనలకు పారితోషికాలంటూ పెట్టబట్టే సరస్వతి అధఃపతనమయిందని ఆయన విశ్వాసం. సారస్వతసేవ మానవాదర్శంగా పాటించేమహనీయుడు వినయశీలయుతమైన జీవితమూ, బ్రహ్మచర్యమూ, సాత్వికాహారమూ, తాళపత్ర గ్రంథరచనమూ మొదలైనవి రచయితను తేజపరుస్తాయి. మనసంఘంలో ప్రతి ఒక్కరూ ఒక అరగంట సేపయినా గంటంపట్టుకుని తాటాకులమీదరాయాలి.

భోజరాజ్యం ఎప్పటికైనా రావాలంటే రచయితలు విస్తారంగా రాయటం నేర్చుకోవాలి. ఏవిధమయిన ప్రతిఫలమూ కోరరాదు. ఈ ఉద్యమానికి రచయితలు బలిఅయిపోవాలి. ఇవ్వాళ మనం ఆత్మత్యాగం చూపనట్లయితే రేపు మనకతరలన్నెవరిస్తారు?

దురదృష్టవశాత్తూ మా శిబిరంలోకి అనుమానాస్పదులంతా చేరారు. కొందరు చాటుగా పత్రికలకు వ్యాసాలుపంపి డబ్బు చేసుకుంటున్నట్టు తెలిసింది. మరి కొందరు బహిరంగంగానే చేసుకునేవారు. అయితే వీరు ప్రఖ్యాతులు గనక వారు ఉద్యమంలోకి రావటమే చాలా ఘనమైన విషయంగా ఎంచబడింది.

మా వేదాంతిగారిని కొందరు విమర్శించసాగారు. ఆయనకు అనేకమంది పత్రికాధిపతులతో దగ్గిర సంబంధము ఉందని తప్పుపట్టారు. రేపు రాబోయే భోజరాజ్యంలో యీ పత్రికాధిపతులే రచయితల హక్కులను గార్డియనులవుతారనేది మూఢులు గ్రహించలేరు.

యీ ఉద్యమములో సారస్వతము ముందుకు వెళ్ళలేదని అనేకమంది ఆక్షేపించారు. ఇది కేవలమూ పొరబాటు. మేము సారస్వతంగురించి ప్రజలకెంతో బోధచేశాం. ఇవాళ ప్రజాసామాన్యంలోకి సారస్వతమూ, సాహిత్యమూ, కళా, రచయితా, పఠితా అనే మాటలు వెళ్ళినాయంటే అది మా ఉద్యమ ఫలితమే. మేము వ్రాసిన తాళపత్ర గ్రంథాలు హెచ్చుఖరీదైనా ప్రజలు త్యాగంచేసి కొన్నారు. అంతకంటె ఉద్యమం ఫలించినదనటానికింకేం కావాలి?

మాలో వామపక్షంలేచింది. ఈవామపక్షాన్ని మేమే పెరగనిచ్చామనటానికి నాకెంతో సిగ్గుగాఉంది. అచ్చుయంత్రాలుంటేనేగాని విరివిగా సాహిత్యము ప్రచారంకాదనీ, ఇన్నాళ్ళై ఉద్యమము సాగుతున్నా ప్రజలకి సాహిత్యం అందదములేదనీ వాళ్లువాదించారు. నిస్వార్థంగా సాహిత్యం సృష్టించటం ఉద్యమానికి బలంకాదనీ అన్నారు. ఇంతటితో ఆగినా సరిపోను. వీళ్లుమరోఎత్తు ఎత్తారు. రచయితల హక్కులు పెంపుచేసుకోవటానికి రచయితల్నందరినీ ఈ శిబిరంలోకి తెచ్చినసమ్మెలు జరిపించాలన్నారు.

ఇది సంస్కారహీనమైన సిద్ధాంతం. పత్రికాధిపతులమీద ఒత్తిడితెచ్చే క్రూరమైన విధానంద్వారా సంపాదించేహక్కులు సాహితికి ఉపచరించవు. పత్రికాధిపతుల హృదయాలు పరివర్తనం పొందాలి.

కాని ఈ వామపక్షంతాలూకు ప్రభావం ప్రబలమయింది. రానురాను శిబిరంలో అరాచకం ప్రబలింది. దీనికంతకీ మూలకారణులైన వామపక్షాన్ని ఏ విధంగానైన నిర్మూలించటానికి తీర్మానించాం. వాళ్ళని శిబిరంలోనుంచి వెళ్ళగొట్టాం. వాళ్లు బయటికివెళ్ళి రచయితల్లో పడి అన్నిరకాల రాతగాళ్ళనీ కూడగట్టి ఉద్యమం సాగించి మమ్మల్ని విమర్శించ సాగారు. మాకు గత్యంతరం లేకపోయింది. ప్రజలని వాళ్ళమీదికి ఉసికొల్పాం. తలకాయలు పగిలినై. హత్యలుకూడా జరిగినై. మమ్మల్నెవ్వరూ తప్పుపట్టలేదు. ఎందుచేతనంటే సమ్మెలనే క్రూరవిధానంలో విశ్వాసం ప్రకటించింది వాళ్ళే. అందుచేత వాళ్ళయెడల సాధువిధానాలెట్లా వర్తింపచేస్తై? గనకా? సాధువిధానాలు పత్రికాధిపతుల పట్ల ప్రకటించవచ్చుగాక!

అయితే చిక్కెక్కడ వచ్చిందంటే ఈ వామపక్షాన్ని వేటాడటంలో మేము అనేక రకాలవాళ్ళ సహకారం పుచ్చుకోవలిసొచ్చిందిమరి. అపరాధపరిశోధకనవల్లూ, శృంగార ప్రబంధాలూ చదివేవాళ్ళనీ, డబ్బుకు రాసేవాళ్ళనీ, తాళపత్రాల మోహమూ, గంటాల రూపము చూడని వాళ్ళనీకూడా ఉపయోగపరుచుకుని వామపక్షాన్ని వేటాడాం. ఒకవంక ప్రజలు మమ్మల్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. మరోవంక మా వేదాంతి మా పద్ధతులామోదించటంలేదు. మాలో విచ్ఛిత్తికలిగే సూచనలు కనిపించాయి. ఈసమయంలో మా మార్గదర్శి అయిన వేదాంతి మాకు మహోపకారం చేశాడు. వామపక్షాన్ని క్రూరపద్ధతుల మీద వేటాడటం గురించి వోట్లు తీసుకునేటప్పుడు ఆయన చక్కవిత్తిసన్యాసం చేశాడు. తాను ఈ పద్ధతుల నామోదించకపోయినా తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించమని సలహాఇచ్చాడు. తన అనుచరులను తటస్థంగా ఉండమన్నాడు. ఈతీర్మానాన్ని పడగొట్టటానికి ఎవరైనా ప్రయత్నిస్తే తటస్థంగా ఉండే తన అనుచరులచేత తీర్మానానికి అనుకూలంగా వోటుచేయిస్తానని బెదిరించాడు.

ఈవిధంగా వామపక్షం వాళ్ళని వెళ్ళగొట్టుతూ శిబిరం ప్రతిష్ఠ కాపాడుకోగలిగాం. కాని మాకష్టాలు పూర్తికాలేదు. ప్రజల్లో కలుగుతూఉన్న అభిప్రాయ మార్పులవల్ల మేము రచయితల్ని కూడగట్టి వారిచేత సమ్మెలు చేయించటానికి, స్వార్థరాహిత్య సిద్ధాంతాన్ని వినర్జించి రచయితలు డబ్బుచేసుకోవటానికీ, తాళపత్రలేఖనం ఐచ్ఛికం చెయ్యటానికీ వొప్పుకోవలసివచ్చింది. ఈ మూడు సూత్రాలమీదా వామపక్షం వాళ్ళు రచయితాసామాన్యంలో పలుకుబడి సంపాదిస్తున్నారు. వామపక్షం వాళ్ళని పూర్తిగా సర్వనాశనం చెయ్యాలంటే వాళ్ళ వినాదాలన్నీ తెచ్చిపెట్టుకోక తప్పేట్టు కనిపించదు.

ఇదివరకల్లా మా కాన్‌స్టిట్యూషనులో మార్పుచెయ్యటానికి ఒక్క వేదాంతిగారి ఆమోదమే లేకుండా ఉండేది. ఆయన మాకెడమై పోతున్నాడన్నదిగుణ మమ్మల్నీ ప్రజాపీఠాన్ని బాధించేదిఇప్పుడాభయం తీరిపోయింది. ఇటీవల మావేదాంతిగారు చేసిన ప్రకటన ప్రకారం మా శిబిరం ఈ మార్పులు చేసుకోవచ్చు. ఇట్లామార్చటం మా వేదాంతిగారికేమీ ఇష్టంలేదు. గనక ఆయన మా కనుమతి ఇచ్చేశారు.

కనుక మేమిప్పుడు కోరేదేమంటే ప్రజలంతా మాలో కలిగిన మార్పులు గుర్తించాలి. మీకిష్టమైన వినాదాలన్నీ మేమే పలుకుతాం. రచయితలు యూనియనులుగా చేరవచ్చు. సమ్మెలు చెయ్యవచ్చు. పత్రికాధిపతులంతా మనపక్షం ఉండటమేగాక. వారి ప్రతినిధులే యూనియనులు నడుపుతారు గనక మనం జయించితీరుతాం. విద్రోహకులైన వామపక్షం నశించుగాక.

ఇది సర్వవిధాలా డెమోక్రసీతోకూడిన సంస్థ. ఫాసిస్టు రచయితలసంఘంకూడా మనలో చేరిపోతున్నది. బూర్జువా సాహిత్యసమితివారు కూడా చేరివస్తే. ఈవిషయాలన్నీ గమనించి ప్రజలూ, రచయితాసామాన్యమూ మా ఉద్యమాన్ని బలపరుస్తారని ఆశిస్తున్నాము.

అచ్చులోఉన్న వేదాంతి స్వీయచరిత్ర అందరికీ అందుబాటులో ఉండేట్టు వది హేనురూపాయలు మాత్రమే పెట్టటమయింది. మూడేసిరూపాయలకు తాళపత్ర ప్రతులుకూడా దొరుకుతాయి. దీని మీద లాభమంటూ వస్తే దాన్ని తాళపత్ర సంఘానికివ్వబడుతుంది.

ఏం కావాలి?

శ్రీ అయ్యపు వెంకటకృష్ణయ్య

కుల, మత, వర్గమ్ముల పై రుద్యపు
బలమున పెరిగే బానిసత్వం
తలకెక్కించిన దగారిమూకల
పరప్రభుత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—


శ్రామికవర్గపు శ్రమ ఫలితాన్ని
గుత్తకుదీసి, కొంపలు దోచి,
కువ్వలుజేసి, కొట్లకుటోసి,
ఆకలిమంటల మలమలమాడే
అమాయికప్రజ గొంతునుకోసే,
విర్ధాశియ్యపు పూంజీస్వారీ,
జమీదలారీ, పెత్తందారీ
విరంకుశత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—

తిండిదొంగలను దండిగమేప
లంచగొండుల బరామరిసించి
సోమరిపోతుల స్వామికమ్ముగా
రౌడీమూకల రాచరికంబగు
అరాజకత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—

తనే శక్తుడని, తనే కర్తుడని
తనదే హక్కని, తనకె దక్కునని
తక్కినదెల్ల వృథా ప్రయత్నమని
తనకెదురాడుటె తప్పనిచెప్పే
స్వార్థపరత్వం పోవాలి
ప్రజా ప్రభుత్వం కావాలి—

ఒరునిదోచుకొని బలపడుతత్వం
పరుని వేడికొని బ్రతికేతత్వం
శిక్షార్హములుగా జేయాలంటే
శ్రామికతత్వం కావాలి
ప్రజా ప్రభుత్వం రావాలి—

ప్రతివ్యక్తికీ, ప్రతిజాతికినీ,
ప్రతిదేశమునకు స్వతంత్రమిచ్చే
ప్రజాస్వామికము కేంద్రీకృతమై
శ్రామికతత్వం కావాలి
ప్రజా ప్రభుత్వం రావాలి—



గ్రంధావలోకనం

అల్లరిసూర్యం

బాలనంఘ నాటిక. రచయితలు అప్పంశెట్టి కోటేశ్వరరావు, గంటాం అనంత లక్ష్మణాచార్యులు. 32 పేజీలు. వెల నాలుగణాలు. ప్రజాశక్తి ప్రచురణాలయం, బెజవాడ.

ఈ చిన్న నాటకంలో రచయితలు బాలసంఘ ఆశయాలను చిత్రించడానికి ప్రయత్నించారు. అల్లరి సూరి బడికి వెళ్ళడు. తోడిబాలురతో కజ్జాలు పెట్టుకుంటాడు. తలిదండ్రులకు విసుగు కలిగించుతూ, భారంగా తోస్తాడు.

తండ్రి రంగనాథానికి బాలసంఘం పేరు గిట్టదు. కాని పిల్లాడి బాధ వదుల్చుకోడానికి బాలసంఘ అధ్యక్షుడైన జరు రఘురాముకు అప్పగించుతాడు. బాలసంఘ పభ్యులతో ఆటపాటలు, చదువు 'అల్లరి సూర్యాన్ని' క్రమంగా మార్చుతాయి. ఆదర్శబాలుడై ప్రజాసేవకుడుగా తరిఫీదు పొందుతాడు. ఇదే నాటికలోని యితివృత్తం.

ఈనాటికను యిదివరకు గుంటూరు జిల్లాలో బాలసంఘ బాలురు అనేకచోట్ల ప్రదర్శించారు. పెద్దల అభిమానాన్ని పొందారు. శ్రీ కోడూరి అచ్చయ్యగారిచే యీ నాటిక సవరించబడి. 'ప్రజాశక్తి' ప్రచురణాలయంచే ప్రకటించబడింది. ఆంధ్ర బాలబాలికలకు యీనాటిక యితోధికంగా వినియోగపడుతుంది.—చంద్రం

యోగాసనములు

రచయిత:

శ్రీ శివానంద

అనువాదం:

దిగవల్లి శేషగిరిరావు

శాస్త్రీయపరిశోధనల తర్వాత యోగాసనములు చక్కటి వ్యాయామ పద్ధతిని రుజావు చెయ్యబడింది. కాని యీ పుస్తకంలో ఆసనాలు ఆధ్యాత్మిక ప్రయోజనాల కొరకని ఉద్దేశించ బడ్డాయి. అయినప్పటికీ యిందులో వున్న వేదాంతం. అనవసరము. ఆచరణ సాధ్యముకాని. భాగములు మినహాయిస్తే మిగతా ఆసనాలు సులభమైన భాషలో బొమ్మలతో సహా వివరించబడ్డాయి. — ప్రసాద్.

స్వీకారం

గ్రామస్వరాజ్యం
(ఇంగ్లీషులో)

రచయిత:
మానికొండ సత్యనారాయణ శాస్త్రిగారు.

పబ్లిషర్సు:
కళాపీఠం,
ఆంధ్ర గ్రంధాలయ ప్రెస్ బిల్డింగ్స్,
బెజవాడ.

ఆకలిపిలుపు

మునీంద్ర

ఆకలితో అంతమయిన అనదల్లారా!
మీ మట్టి గోరీల్లో మూల్గులు మానండి!!
లేండి! లేండి! మీ వికల సుషుప్తిమండి,
రాండి! రాండి!! ఆకలి గేయాల్ పాడుతూ

విరంకుశుల నెత్తుటిలో తీర్థమాడి
తలకెక్కిన నా బావుటా క్రిందకు రాండి!
రెడార్మీ రధికశ్రేణిపై పణమెత్తి ఆడిన
నా జెండామాటుకు మూగండి! లేండి!! రాండి!!!

ఈ జడాన్ని యీ క్షణమే ముగించుదాం!
ఈ కాటుక రేయిని ఒక్క త్రుటిలో అంతమొందించుదాం!
ఈ రేయికి రేడు లేడు!
ఈ రేయిక రేపు రాదు!!

ఈ వీధి అనంతయానాన్నరికట్టేందుకు కాదా మన
జాగ్రదవస్థ: చెప్పండి సోదరులారా!!
మన కాగడాల్..... మన రుధిరపు నూనెలతో
భుగభుగా..... భగభగా వెలుగుతున్నాయ్!

మన కాగడాలెత్తి యీ చీకటి వినీల కుటిల
కుంతలాలను కాల్చి కాల్చి బూదిచేద్దాం!!
మనం వీర సైనికులం! ఉగ్రజ్యోత్స్నా వికసనములో
మంగళగీతాలు విని ముందుకు విజృంభిద్దాం!

రాండి! రాండి! నా సోదరులారా!
లేండి! లేండి! నా సోదరులారా!!

ఆంధ్ర యుగపురుషుడు

వీరేశలింగం వర్ధంతి సభలు

గుంటూరు, మే 28

గుంటూరు ప్రార్థనా సమాజ మందిరంలో ప్రార్థనా సమాజం, అభ్యుదయ రచయితల సంఘముల సంయుక్తయాజమాన్యాన శ్రీ పాలపర్తి నరసింహం పంతులుగారి అధ్యక్షతన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంతి జయప్రదంగా జరిగింది.

"ఆంధ్రదేశ చరిత్రలో యీనాడు పర్వదినము, శ్రీ వీరేశలింగం పంతులుగారు, రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు వర్తమానాంధ్ర నిర్మాతలు. నేటి మహాపురుషులందరూ ఆనాడు వారి శిష్యులే"నని అధ్యక్షులు శ్రీ పాలపర్తి నరసింహంగారు ఉపన్యసించారు.

శ్రీ మిన్నికంటి గురునాథ శర్మగారు శ్రీ పంతులుగారి ప్రతిభను కొనియాడుతూ "శ్రీ పంతులుగారు దిగ్దంతుల వంటి పండితులతో వాదోపవాదాల్లో అఖండవిజయం పొందారు. ఎందరు మిత్రులు శత్రులయినప్పటికీ వెనుకంజ వేయకుండా తమ ఉద్యమాన్ని కొనసాగించా"రని చెప్పారు.

తర్వాత, శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు గంభీరోపన్యాసం చేస్తూ యిలాచెప్పారు:

"ప్రతిమనిషికీ విజ్ఞానంఅందజేయడం ఆయన లక్ష్యం. అందుకోసమే ఆయన ప్రౌఢవచనాన్ని వదలి, అందరికీ అందుబాటులోవుండే సులభశైలిలో వచన రచన ప్రారంభించారు. సంధులు విడగొట్టారు. ఇదిచూసి, పండితులు 'సరస్వతీ విలాపాలు' మొదలుపెట్టారు. కాని, శ్రీ పంతులుగారి కృషిఫలితంగానే నేడు వ్యావహారికోద్యమం వచ్చింది.

"ఇంతేకాదు. భౌతిక విజ్ఞానాన్ని గూర్చి ఆరోజుల్లో తెలుగులో అసలు పుస్తకాలేలేవు. భౌతిక శాస్త్రవిజ్ఞానాన్ని ప్రజలకు పంచిపెట్టాలని పంతులుగారి సంకల్పం. వివిధ భౌతికశాస్త్రాలను తెలుగులో వెలయించారు. సంస్కృత నాటకాలు, ఆంగ్లనాటకాలు తెనిగించారు. తెలుగులో బ్లాంక్‌వర్స్ వ్రాశారు. ఆయన పురోగామి; యుగప్రవర్తకుడు; దేశాన్నంతటినీ మేల్కొల్పిన వైతాళికుడు.

విప్లవమూ పరివర్తనమూ తేగలవాడే మనుష్యుడు: ఈ సందర్భంలో శ్రీవీరేశలింగంపంతులుగారిని సంస్మరించుకొని మనమందరం మనుష్యుల మవుదాం!" అని శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు తమ ఉపన్యాసాన్ని ముగించారు.

శ్రీ గోగులపాటి వెంకయ్యగారు పంతులుగారి ధృతిదృష్టిమతి దార్ఢ్యాలను పేర్కొని, వారి అమోఘ సేవానిరతిని ప్రశంసించారు.

షేక్ ఫరీద్‌కవిగారు తాము వ్రాసిన ఖండకావ్యాలను వినిపించిన పిదప, శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు ఉపన్యసిస్తూ, శ్రీ పంతులుగారి సమకాలికులైన పెద్దలు ఆంధ్ర వైజ్ఞానికోద్యమ చరిత్రను వెలువరించి, ఆంధ్రజాతికి అభ్యుదయపథాలు చూపాలన్నారు.

తర్వాత, పట్టణ అభ్యుదయ రచయితల సంఘకార్యదర్శి శ్రీ పోలూరి ఆంజనేయ ప్రసాద్, ఎం. ఏ. గారు వీరేశలింగం పంతులుగారిని గూర్చి, మనోహరంగా పద్యాలు పాడారు.

పెదపూడి

పెదపూడి, మే 28

పెదపూడి ఆంధ్ర సాహిత్యపాఠశాల ఆవరణలో నిన్నరాత్రి 9 గంటలకు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంతి సభ జరిగింది.

ఊరేగింపు జరిగిన తరువాత వర్ధంతి సభకు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వాసిరెడ్డి భాస్కరరావుగారు "పంతులుగారు ఆంధ్రజాతికి చేసిన అద్వితీయ సేవ"నుగూర్చి ప్రశంసిస్తూ ఉపన్యసించారు. తర్వాత శ్రీ సుంకర సత్యనారాయణ, ముక్కామల పురుషోత్తం, కొల్లి భాస్కరరావు, శ్రీమతి పట్టికొండ విశాలాక్షిగార్లు పంతులుగారి సంస్కరణోద్యమాన్నిగూర్చి, భాషాసేవనుగూర్చి ఉపన్యసించారు.

సాహిత్య పాఠశాలాధ్యాపకులు శ్రీ ఆయల సోమయాజుల నరసింహశర్మగారు "విద్యార్థులకు భాషా వాచకాలనుంచీ, పండితుల కుపయోగించే పుస్తకాల వరకూ వ్రాసి, పంతులుగారు భాషాసేవ చేసా"రని చెప్పారు.

తర్వాత అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు శ్రీ వీరేశలింగం పంతులుగారి కృషిని ప్రశంసిస్తూ, బ్రహ్మసమాజం ఫలితంగా గొప్ప మార్పులు వచ్చాయనీ, దేశంలోని అభ్యుదయోద్యమాలను శ్రీ పంతులుగారే నాయకత్వం వహించి నడిపారనీ, అందుచేతనే దేశం ముందడుగు వేసిందనీ అన్నారు.

సభానంతరం కృష్ణా జిల్లా ప్రజానాట్యమండలివారు వీరేశలింగం జీవిత చరిత్ర బుర్రకథ చెప్పారు. సభకు 1500 మంది హాజరయినారు.

లింగవరం, మే 28

లింగవరం గ్రామంలో నిన్న శ్రీ వై. వి. కృష్ణారావుగారి అధ్యక్షతక్రింద "వీరేశలింగం వర్ధంతి" సభ జరిగింది. శ్రీ జి. జగన్నాధరెడ్డి, పోతరాజుగార్లు వీరేశలింగంగారి జీవిత చరిత్రనుగూర్చి ఉపన్యసించారు. వీరేశలింగం గారు ప్రారంభించిన సాంఘిక సంస్కరణోద్యమాలను నానాటికి ముందుకు తీసుకుపోతున్న యువజన, విద్యార్థి, మహిళా సంఘాలను బలపరచవలసిందిగా ప్రజలనుకోరారు.

కార్మికుల జీతాలు హెచ్చిస్తే ప్రయాణపు ఖర్చు పెరుగుతుందా?

రైల్వేబోర్డు దుష్ప్రచారానికి చెంపపెట్టు

అఖిల భారత రైల్వే వనివారల సంఘం కోరిన ప్రధాన కోర్కెలు యివి.

- రిట్రెంచిమెంటు వనికిరాదు.
- జీతాలు హెచ్చించాలి.
- న్యాయమైన అధిక ధరల అలవెన్సు యివ్వాలి.

రైల్వేలలో వనిచేసే ఉంపరికి వనివారందరూ 3 తరగతులుగా విభజింపబడ్డారు.

1. మందుగుండు సామగ్రిని తయారు చేయడానికి నియమించబడిన 8000 మంది మొదటి తరగతికి చెందుతారు. ఇప్పుడు అవని అవుచేయబడ్డందువల్ల, వారందరు బర్తరఫ్ చేయబడతారు.

2. పెర్మనెంటు వేకెన్సీలలో నియమింపబడిన 75,000 మంది 2 వ తరగతికి చెందుతారు. ఈ వేకెన్సీలలో 100 కి 70 యిండ్లకు తిరిగివచ్చిన సైనికులకిస్తారు. అంటే 52500 మందిని రిట్రెంచిచేయడం తప్పదు.

3. యుద్ధావసరాలకు గాను తాత్కాలికంగాలలో నియమించబడిన 2½ లక్షలమంది 3 వ తరగతికి చెందుతారు. వీరందరినీకూడా రైల్వేబోర్డు బర్తరఫు చేయబోతూంది.

వీరందరిని వనుల్లో ఉంచుకొనేటందుకు అఖిలభారత రైల్వే వనివారలసంఘం 16 పక్కాని సూచనలు చేసింది. వాటిప్రకారం, ఇండియాలో పెద్దరైల్వే వరిశ్రమను స్థాపించాలి. రైల్వే వేగన్లు, ఇంజన్లు, అన్నీ యిక్కడే తయారుచేయాలి. కొత్తప్రదేశాలలో రైల్వేలైన్లు వేయాలి. 3 వ తరగతి ప్యాసింజర్లకు మేలురకమైన పెట్టెలు తయారు చేయాలి. ఇలాగే యింకా చాలా వున్నాయి.

రైల్వేబోర్డు ధిక్కారం

కాని, రైల్వేబోర్డు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల తొత్తుగనుక, సైసూచనలను 1946 అక్టోబరులోనే త్రోసివేసింది. వాటినంగీకరించడం తమ "పాలసీ" కాదన్నారు, బొమ. విజమే: జాతీయ పరిశ్రమలను ప్రోత్సహించడము వారి "పాలసీ" కాదు: లండన్‌లోవున్న బ్రిటిష్ పెట్టుబడిదార్లకు ఏటేటా వచ్చేలాభాలను గాకుండా చేయడం వారి "పాలసీ" కాదు.

ఇక మిగతాకోర్కెలవిషయం. రైల్వేబోర్డు వాటి నంగీకరిస్తే, ప్యాసింజర్ల టిక్కెట్టు రేట్లు ఇప్పుడున్న వాటికంటె 100 కి 40 చొ॥ హెచ్చించవలసి వస్తుందని బెదరిస్తున్నారు. అసలు విషయం ఏమో వరిశీలిద్దాం.

జీతాల పెంపుదల

ఇప్పుడు రైల్వేలకు వచ్చే ఆదాయంలో రు 38 కోట్లు మాత్రమే కార్మికులకు జీతాల క్రింద యిస్తున్నారు. గత 16 సంవత్సరాలనుంచి దాదాపు యింత మొత్తమే ఖర్చుపెడుతున్నారు. కార్మికుల సంఖ్య అప్పటికి ఇప్పటికి 7½ లక్షలనుంచి 9 లక్షలకు పెరిగింది. అంటే, సగటున ఒక్కొక్కనికి యిచ్చే జీతం రు 41 ల నుంచి రు 35 లకు తగ్గింది. ఈ రు 35 లు అయినా అందరికీ లభించదు. కార్మికులలో ఎక్కువమంది జీతం రు 11 ల నుంచి రు 18 లు మాత్రమే!

యుద్ధకాలంలో జీవితావసరవస్తువులధరలు 100 కి 147 చొప్పున పెరిగాయి. దానిప్రకారం నెలకు ప్రతి కార్మికునికి రు 45 అయినా అదనంగా యివ్వాలి. కాని, ప్రభుత్వం రు 12 మొదలు రు 20 వరకు మాత్రమే అలవెన్సు యిస్తోంది. చౌకధరలకు ఆహారపదార్థాలు అందజేస్తున్నాముకదా – అని అధికారులు చెప్పవచ్చు. అయినప్పటికీ నెలకు రు 26½ నుంచి రు 34½ వరకు మాత్రమే అధికధరల అలవెన్సు లభిస్తోంది.

డబ్బుసమస్య

ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఏటేటా రు 27 కోట్లు అలవెన్సులక్రింద, యితర సహాయాలక్రింద ఖర్చుపెట్టబడిందని చెబుతున్నారు. ఐతే, యుద్ధకాలంలో రైల్వేలమీద మొత్తం రు 400 కోట్లు లాభాలు వచ్చాయి. ఈ లాభాలలో కొంతభాగం కార్మికుల అలవెన్సుల క్రింద యివ్వరాదా?

- సంవత్సరానికి రు 28 కోట్లు చొప్పున బ్రిటిష్ షాహుకార్లకు వడ్డీరూపంలో వెళ్తోంది. ఆ వడ్డీని యిక ఆపుచేయవచ్చు. వారు పెట్టిన పెట్టుబడికి అనేకరెట్లు వడ్డీరూపంలో యిదివరకే రాబట్టుకున్నారు.
- రైల్వేబోర్డు పెద్ద పెద్ద ఉద్యోగస్తులకిచ్చే జీతాలన్నీ కొంత తగ్గిస్తే, మరో రు 2 కోట్లు కలిసివస్తాయి.
- రైల్వేల వరిపాలనలో యిప్పుడున్న అంధగొందితనాన్ని విద్మూలిస్తే, మరికొంత సొమ్ము కూడబెట్టవచ్చు.

కాబట్టి అసలుసమస్య, కార్మికులకు జీతాలు ఎక్కువచేస్తే టిక్కెట్టురేట్లు ఎక్కువవుతాయా, కావా అనేదికాదు. ప్రజల ఉపయోగార్థం రైళ్ళను నడిపితే, ఇటుకార్మికులకు జీతాలుఎక్కువచేయవచ్చు; అటు టిక్కెట్టురేట్లూ తగ్గించవచ్చు.

సమ్మెచేస్తామని చెప్పలేదు. కార్మికులు వెంటనే ప్రభుత్వం ఒక పరిష్కారసభను నియమించవలసిందని కోరారు. కాని ప్రభుత్వము వసేమి వీలులేదంటూంది. కాబట్టి, సమ్మెచేయడం కార్మికులకు యిష్టమైకాదు. కార్మికుల్ని సమ్మెకు రెచ్చగొట్టేది యీ మాసుల ప్రభుత్వం.

ఆహారసమస్య విషమరూపం దాల్చుతున్న యీ రోజుల్లో, కార్మికులు సమ్మెచేయడం బాధ్యతారహితమైన చర్య అంటూ, రైల్వేబోర్డు వెర్రికేక లేస్తూంది. దేశాన్ని కరువు కాటకాలనుంచి రక్షించడం యెలాగో రైల్వే కార్మికులకు తెలుసు: బెంగాల్ కరువురోజుల్లో ఆహారసమస్యను పరిష్కరించలేక 35 లక్షల ప్రాణాలను బలిగొన్న ఢిల్లీ విరంకుశాధికారవర్గంకాదు, కార్మికులకు నీతిబోధ చేయవలసింది.

అందువల్ల, బ్రిటిష్ విరంకుశాధికారులు చెప్పే మాయమాటలు నమ్మక కార్మికుల కోర్కెలను బలపరచవలసిందిగా ప్రజల్ని కోరుతున్నాము.

— డి. యస్. వైద్య.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ మహాసభ

ఏలూరు మే 27

తొమ్మిదవ ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్సుమహాసభ విన్న, మొన్న ఏలూరులో శ్రీ విజయకుమార్‌గారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రరాష్ట్రంలోని వలుతావులమండి ప్రతినిధులు వచ్చారు. ఈ సభా సందర్భంలో వైజ్ఞానిక ప్రదర్శనాలూ, వైజ్ఞానికమహాసభ కూడ జరిగాయి. ఆరువేల మంది స్త్రీ, పురుష ప్రేక్షకులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనాల్లో డాక్టరు రాజారావు దళంవారి "ఐక్యతా నృత్యం" ప్రతి ప్రేక్షకుని ఆకర్షించి, అఖిలమైన స్వాతంత్ర్య సమస్యను పరిష్కరించేమార్గం బహు తేలిగ్గా ప్రజాహృదయాల్లో హత్తుకొనేటట్టు చేసింది. వారి 'నవోదా' నృత్యంకూడ ప్రజా ప్రశంసల నందింది.

మహాసభాధ్యక్షులు విజయకుమార్ గారిలా మాట్లాడారు

"ఆంధ్రరాష్ట్ర అచ్చుపనివారల మహాసభ తరఫున కాంగ్రెసు మంత్రివర్గానికి హృదయపూర్వకమైన అభినందనాలను తెలియజేస్తున్నాము. కాంగ్రెసు మంత్రులు ప్రజలకు అందజేసిన ప్రణాళికను అమలుజరిపి, కార్మికుల స్థితిని బాగుపర్చుటకై కావలసిన పనులను వెంటనే ప్రారంభించాలి.

కాంగ్రెసు ప్రభుత్వం కార్మికులకు సౌకర్యాలు కలిగించి నప్పుడే కార్మికులు హృదయ పూర్వకంగా భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగల్గుతారు.

సమ్మెలెందుకు వస్తున్నాయి?

కార్మికులు సమ్మె ఎందుకు చేస్తున్నారు? యుద్ధకాలంలో పెట్టుబడిదారులు తమ యంత్రాల ద్వారా కార్మికులను దోచుకుని లక్షలు కోట్లు సంపాదించారు. వారి లాభాలకు మితిలేదు. కాని, కార్మికునికిమాత్రం దారిద్ర్యబాధతప్పలేదు. జీవితావసరాల ధరలు నానాటికి పెరిగిపోవటం వలనమూ దానికి తగినట్టుగా కూలి దొరకకపోవుటచేతనూ యుద్ధకాలంనుంచీ కార్మికుని బాధలు రోజు రోజు ఎక్కువవు తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులను పనినుండి తొలగించివేయటం మిల్లులుమూసివేయటమూ జరుగుతూంది. కార్మికునకు యిక ఏమార్గంలేక తన అస్తిత్వంకొరకు సమ్మెచేయాల్సిన అవసరం ఏర్పడుతూంది.

భారత దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెసు లీగులు పరస్పరమూ ద్వేషించుకుంటూ యదార్థ పరిస్థితులను గమనించకుండా దేనికదే బ్రిటిష్ సామ్రాజ్యతత్వం వైపు చూస్తున్నవి.

ఈ పరిస్థితిని బాగా అర్థం చేసుకుని బ్రిటిష్ ప్రభుత్వం తన పెత్తనాన్ని శాశ్వతంగా నిలబెట్టుకొనేందుకు తన అవార్డును ప్రకటించింది. ఇందులో భారతదేశ స్వాతంత్ర్య ప్రసక్తి ఏమీలేదు. సామ్రాజ్యతత్వపు సైన్యాలను వుపసంహరిస్తామని లేదు. జాతులకు స్వయంనిర్ణయాధికారం గుర్తించబడలేదు. బ్రిటిష్ తాబేదారులైన సంస్థానాధీశులకు మాత్రం సంపూర్ణ స్వేచ్ఛను కలిగించింది.

"ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెసు లీగు కమ్యూనిస్టుపార్టీలు విభేదాలను మరచిపోయి ఐక్యకంఠంతో ప్రజాఉద్యమాన్ని సంఘటిత పరుస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఢీకొనడమే నేటి ప్రధానసమస్య. అందుకై కార్మికలోకం తన పాత్ర నిర్వహించాలి."

ప్రతినిధుల సభలో తీర్మానాలు

25 వ తేదీన వై. యం. హెచ్. ఎ. భవనంలో ప్రతినిధుల సమావేశం జరిగింది. 80 మంది ప్రతినిధులు గాను, మరో 80 మంది సౌహార్దప్రతినిధులుగానూ సమావేశంలో పాల్గొన్నారు. బ్రిటిష్ మంత్రుల ప్రతిపాదనల్లోని బూటకాన్ని ఖండిస్తూ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని గుర్తించ వలసిందనీ, ఇండియానుండి విదేశ సైన్యాలను తొలగించ వలెననీ ఒక తీర్మానం చేశారు. ప్రెస్ కార్మికులంతా ఐక్య సంఘం కోసం కృషి చేయాలని హెచ్చరించారు.

1. ప్రెస్ కార్మికుల జీవితపు పరిస్థితిని తెలుసుటకు ఎడ్జుడి కేటర్ని (మధ్యవర్తిని) నియమించాల్సిందని కాంగ్రెసు ప్రభుత్వాన్ని కోరారు.

2. ప్రతి కార్మికునకు కనీసం రు. 60 ల జీతం ఉండాలనీ, రు. 16 లు కరువుభత్యం యివ్వాలనీ, సంవత్సరానికి రు. 2 లు యింక్రిమెంటు ఉండాలనీ, తీర్మానించారు.

3. సంవత్సరానికి 15 రోజులు క్యాజుయల్ సెలవు ఒకనెల సిక్కులీవు కావాలని తీర్మానించారు.

కొత్తకార్యవర్గం

నూతన కార్యవర్గానికి శ్రీ బవిసెట్టి అప్పారావుగారిని అధ్యక్షులుగానూ, చింతపల్లినగరయ్య, వెలగా వీరయ్యగార్లను ఉపాధ్యక్షులుగనూ, యల్. భోగారావుగారిని ప్రధాన కార్యదర్శిగనూ, జి. జయరాం, డి. అప్పలస్వామిగార్లను సహాయ కార్యదర్శులుగనూ, యన్. వెంకటేశ్వర్లుగారిని కోశాధికారిగనూ ఎన్నుకొన్నారు. మల్లికార్జునరెడ్డిగారిని రాష్ట్ర ఆర్గనైజరుగా ఏర్పాటు చేశారు. బి. రంగయ్య, వై. సుబ్బారావు పరుచూరి బైరాగిరావు, జంపని పేరయ్య, చింటా నారాయణరావుగార్లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

> **జాడ తెలిపిన వారికి బహుమతి**
>
> వెంకట్రామయ్య అనే 25 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి మతిస్థిమితము లేక వారంరోజులనాడు ఎక్కడికో వెళ్ళిపోయాడు. ఎంత వెదకినను కనబడుటలేదు. సన్నగా, ఎర్రగా వుంటాడు. పిలకజుట్టు. ఎవరికైనా కనబడినట్లయితే యీ దిగువ అడ్రెసుకు తెలియపర్చినయెడల నా సంతోషముకొలది బహుమతి యివ్వగలవాడను.
>
> ఇట్లు,
> మోటూరి వెంకటసుబ్బయ్య
> కృష్ణాపురం,
> బోరగుడి (పోస్టు)
> (వయా) వుయ్యూరు, కృష్ణా

మలయాలో ప్రజాఉద్యమాభివృద్ధి

మొన్న మార్చినెల్లో నెహ్రూ పండితుడు మలయాకెళ్ళాడు. అక్కడ బ్రిటిష్ సామ్రాజ్యవాదపు ప్రతినిధి మౌంటుబేటన్ అతిధిగా కొద్దిరోజులున్నాడు. మనదేశంలోని జాతీయపత్రికలన్నీ ఈ విషయాన్ని, ఫొటోలతో సహా గొప్పగా ప్రచురించాయి అంతే కాని మలయాలోని వివిధస్థితులనేమీ తెలుపలేదు.

1945 సెప్టెంబరులో బ్రిటిష్, ఇండియా సేనలు పెనాంగ్, సింగపూర్ మొదలయిన కొన్ని రేవుపట్టణాలలో దిగాయి. జపానువారినుండి మలయాను విముక్తి చేశామని చాటుకొన్నారు.

కాని, అంతకుముందే మలయా ప్రజల పాసిస్టు వ్యతిరేక సైన్యం దేశంలోపలిభాగంలో తిరుగుబాటుచేశారు. ఇంచుమించు ప్రతిపట్టణంలోనూ ప్రజాపాలనసంఘాలేర్పడ్డాయి. యుగోస్లావియాలో టిటో సేనలు, ఫ్రాన్సులో గెరిల్లా సేనలవంటివే ఇవికూడా. మూడేళ్ళపాటు జపాను ఫాసిస్టుమూకలను ప్రతిఘటించి స్వాతంత్ర్యపోరాటం సాగించింది. దేశంలోని అన్ని జాతుల అన్నివర్గాల ప్రజలు అన్నదమ్ముల్లాగా ఆసేనలో సంఘటిత మయారు.

జపాను ఓడిపోయిన వెంటనే ఈ జాతీయ సైన్యం దేశమంతటా ప్రజాసంఘాలను నెలకొల్పి, వాటిద్వారా ప్రజాస్వామికప్రభుత్వాన్ని అమలుజరిపింది. ఎన్నో సంవత్సరాలనుండీ మోస్తూవచ్చిన పరాయి సామ్రాజ్యవాద దాస్యాన్ని తొలిగించు కుంది మలయా.

బ్రిటిష్‌సామ్రాజ్యవాదులకిది సహించరానిదయింది. దేశంలో అడుగుపెట్టీ పెట్టగానే బ్రిటిష్ అధికారులు మలయాజాతీయసైన్యాన్ని నిరాయుధం చేశారు; ప్రజా ప్రభుత్వాన్ని రద్దుచేశారు; మార్షల్ లాను అమలుజరిపారు.

జపానువారితో యుద్ధంచేయవలసిన అవసరమున్నంతవరకు బ్రిటిష్‌వారు తమతో ఎంతో మంచిగాఉంటూ, ఆ అవసరం తీరిపోగానే ఇలా తమమీదనే కత్తిదూయడం మలయా ప్రజలకు దిగ్భ్రాంతి కలిగించింది. మలయాను బ్రిటిష్‌వారు విడిచిపెట్టరనీ, ఇంకా దారుణమైన విధానాన్ని నుపరించి మలయాను శాశ్వతంగా తమకిందనే ఉంచుకోడానికి ప్రయత్నిస్తున్నారనీ ఈ ప్రజలు స్పష్టంగా గ్రహించారు.

వీరనుకున్నట్లుగానే బ్రిటిష్‌వారు మలయాలో ప్రధానజాతులయిన చైనా, భారతీయ, మలయా ప్రజల్లో చీలికలుతేవానికి ప్రయత్నిస్తున్నారు. జపానువారితో చేతులు కలిపిన "మలయా జాతీయ సంఘ"మనే చైనా వ్యతిరేక సంస్థను పునరుద్ధరించారు. నెహ్రూకిచ్చిన ఆతిధ్యంద్వారా భారతీయులనుబుట్టలో వేసుకోజూచారు.

ఈ సామ్రాజ్యవాద కుతంత్రాలు సాగే కాలం కాదిది. మలయా భారతీయులు ఆ దేశాన్ని మాతృదేశంగా భావిస్తూ, ఇతర ప్రజలతో అన్నదమ్ముల్లాగా ఉండడానికి ఉద్యమం సాగిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన "భారత ప్రజాస్వామిక సంఘటన" దీనికి నాయకత్వం వహిస్తుంది. ఇక మలయా ప్రజలు "జాతీయ పక్షమ"ని ఒక పార్టీనిపెట్టి నూతన చైతన్యంతో స్వాతంత్ర్యోద్యమం సాగిస్తున్నారు ఈ పార్టీ. మలయా కమ్యూనిస్టుపార్టీ గాఢమైన సఖ్యతతో కృషిచేస్తూంది.

యుద్ధానికి పూర్వం తీవ్రమైన నిషేధాల ఫలితంగా కమ్యూనిస్టుపార్టీ చాలాఅప్రధానంగా ఉండేది. జపానువారి ఆక్రమణను ప్రతిఘటించడంలో కమ్యూనిస్టుపార్టీ నిర్వర్తించిన పాత్ర, దానికీనాడు మలయా రాజకీయ రంగంలో ప్రధాన స్థానాన్ని చేకూర్చింది. ప్రజల విశ్వాసాన్ని చూరగొంది: ప్రజాపార్టీ అయింది.

మలయా ట్రేడ్ యూనియన్ ఉద్యమం కూడా దినదినాభివృద్ధిపొంది ఈనాడు 30 వేల సభ్యత్వంతో బలమయిన విప్లవోద్యమంగా ముందుకు పోతూంది.

యుద్ధానంతర పరిస్థితులలో మలయాలో కరువు కాటకాలు మితిమీరు తున్నాయి. ధరలు పెచ్చుపెరుగుతున్నాయి. వీటి నెదుర్కోవలసిందని ప్రజలు బ్రిటిష్ మిలిటరీ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. కాని, ఈ సందర్భంలో జరిగిన ఒక కార్మిక ప్రదర్శనంపై తుపాకులు కాల్చడమే ఆ బ్రిటిష్ అధికారులు ఇవ్వగలిగిన జవాబు. అంతేకాదు, అనేక ప్రదేశాల్లో ప్రజాస్వామిక పత్రికలపై దాడి కూడా చేశారు.

ఇప్పుడీ ఫాసిస్టు వ్యతిరేక ప్రజానాయకులపై తప్పుడు కేసులు బనాయించి శిక్షింపజూస్తున్నారు. గెరిల్లా నాయకుడిగా ప్రఖ్యాతి పొందిన మాన్‌క్వాంగ్ వీరిలో ఒకడు. జపాను కిరాతకులతో చేతులు కలిపిన పీటులను వీరిపై సాక్ష్యాలకు ఉపయోగిస్తున్నారు, బ్రిటిష్ అధికారులు.

మలయా ప్రజలకిప్పుడు ఫిబ్రవరి 15 జాతీయ పర్వదినమయింది. 1942 లో ఆ నాడు సింగపూరు జపానువశమయింది ఆ నాడే మలయాలో జపాను వ్యతిరేక స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమయింది.

మొన్న ఫిబ్రవరి 15 న బ్రిటిష్ అధికారులీ ఉద్యమాన్ని నిషేధించారు. అయినా అనేక ప్రదేశాలలో సభలు, ఉత్సవాలు జరిగాయి. పోలీసులు తుపాకులు కాల్చారు. ఎందరినో చంపారు. పదిమంది కార్మిక నాయకులను, కమ్యూనిస్టులంటూ చుంకింగు అధికారులకు అప్పగించారు.

మార్చి 31 న మలయాలో మిలిటరీ ప్రభుత్వము రద్దయిందని, బూటకపు సివిల్ ప్రభుత్వాన్ని అమలు జరిపారు. కొత్త బానిస రాజ్యాంగ చట్టాన్ని ఆచరణలోకి తెచ్చారు.

వివిధప్రజాసంస్థల నాయకత్వాన మలయాలోని వివిధ జాతులవారూ ఏకముఖంగా దీనిని ఎదుర్కొని స్వాతంత్ర్య సమరం సాగిస్తున్నారు.

పెత్తనం నిల్పుకోడానికి సామ్రాజ్యవాదుల కొత్తప్లాను

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, ఈనాడు అనేక దేశాలకు "నూతన రాజ్యాంగాలు" అంటూ ఏర్పాటు చేస్తున్నారు. యుద్ధానంతరం వలసదేశాల్లో ఏర్పడిన విప్లవ చైతన్యాన్ని అణచడానికే, ఈ కొత్త ప్రతిపాదనలన్నీ.

టాన్సు జోర్డానుకు "స్వతంత్రం" ఇచ్చామన్నారు. ఇండియాకు ఒక "యూనియన్" ప్రసాదించారు. సిలోన్‌కు ఒక రాజ్యాంగ చట్టం యేర్పరిచారు. ఇదీ ధోరణి.

అలాగే మొన్న జనవరిలో, మలయాకు బ్రిటిష్ కార్మిక సామ్రాజ్యవాదులు ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించారు.

కొత్తసూచనలు

పైకి ప్రజాస్వామ్య హక్కులిచ్చినట్లు కనపడినా, ఈ కొత్తసూచనలు, మలయాపై బ్రిటిష్ పెత్తనం మరింత బిగియడానికే గావించబడ్డాయి.

ఇపుడు మలయా యూనియన్‌నుంచి సింగపూర్‌ను వేరుచేస్తున్నారు. ఇప్పుడు ప్రకటించిన శ్వేతపత్రం ప్రకారం, మలయా యూనియన్‌లో, సంస్థానాల ఫెడరేషన్, రక్షణక్రింద వున్న సంస్థానాలు పెనాంగ్, మలాక్కా, వెల్లెస్లీ, డిండింగ్ మొదలగు ప్రదేశాలు వుంటాయి. సింగపూర్ మరొక ప్రత్యేక భాగంగా వుంటుంది.

విభజన ఉద్దేశ్యం ఏమిటి?

ఇలా విభజన చేయడంలో ఉద్దేశాలు యివి:–

1. తూర్పు ఆసియా దేశాలలో తమ వలస దేశాలపై సామ్రాజ్యవాద పెత్తనం నిలబెట్టుకోడానికీ; ఈ ప్రాంతమంతటా విజృంభించుతున్న స్వతంత్ర ఉద్యమాన్ని అణచడానికి, సింగపూర్‌ను మిలిటరీ కేంద్రంగా వుపయోగించుకోవాలని బ్రిటిషు సామ్రాజ్యవాదుల ఎత్తు.

2. మలయా అంతకూ, ఆగ్నేయ ఆసియా అంతటికీ సింగపూర్ మంచి రేవు పట్టణం. బ్రిటిషు గుత్తవ్యాపారస్థులు సింగపూర్‌పై ఆర్థిక పెత్తనం అంతా తమ చేతులలో ఉంచుకోగల్గుతారు. ఆ విధంగా మలయా ఆర్థికాభివృద్ధి వీరి చెప్పుచేతుల్లో వుండవలసి వస్తుంది.

3. బెంగాల్ స్వాతంత్ర్యోద్యమంలో కలకత్తా ఎలా ముందంజవేసిందో, మలయాకు సింగపూర్ అలాంటిది. సింగపూర్‌ను వేరుపరచడమంటే, ముందడుగువేస్తున్న జాతీయోద్యమాన్ని తక్కిన దేశంలోని ఉద్యమంతో సంబంధం లేకుండా చేయడం అన్నమాట. ఆ విధంగా మలయా జాతీయోద్యమాన్ని చీల్చి విడివిడిగా అణచివేయగలమని సామ్రాజ్యవాదులు ఆశించుతున్నారు.

ఇలా జాతీయోద్యమాన్ని చీల్చాలని తలుస్తున్నారు. కాని తమ పెత్తనం విషయంలో అలాకాదు. సింగపూర్‌కు, మలయా యూనియన్‌కు ఇద్దరు గవర్నర్లుంటారు. వారిద్దరిపైన ఒక గవర్నర్ జనరల్ ఉంటాడు. ఇతనికి పరిపాలనాధికారాలు వుండవట. కాని "రెండు ప్రాంతాలనుసమన్వయపరచి ఎట్టివిధానం అవలంబించాలో సూచించుతూ వుంటాడట." అంటే సామ్రాజ్యవాదుల కావలాకుక్కలాగా పనిచేస్తాడన్నమాట. సామ్రాజ్య క్షేమాల కనుగుణ్యంగా తమ పాలసీని ఇద్దరు గవర్నర్లపైన రుద్దుతాడన్నమాట.

గవర్నరు ప్రత్యేకాధికారాలు

గవర్నర్లచేతిలోకి అన్ని అధికారాలు అప్పగించాలి. ఈ గవర్నర్లు తొత్తులతో "సలహాదార్ల సంఘాలను" ఏర్పరుచుతారు. వీటి ద్వారా ప్రజలచే ఎన్నుకోబడే శాసనసభలు ఏర్పడుతాయట. అయితే సలానా అప్పుడనిలేదు. మున్ముందు అని అస్పష్టంగా వదిలేశారు. ఈ విధంగా మలయాభవిష్యత్ రాజ్యాంగ చట్టాన్ని అంతా తమ చేతులలో పెట్టుకున్నారు. వోటింగ్‌హక్కు అందరికీ ఉండదనీ, గవర్నర్లకు ప్రత్యేకాధికారాలు వీటో హక్కులు ఉంటాయనివేరేచెప్పనక్కరలేదు, అంటే బ్రిటిషువలస రాజ్యం గానే మలయా వుంటుంది.

సుల్తానుల హక్కులు

సంస్థానాధీశులైన సుల్తాన్‌ల హక్కులను రద్దు చేస్తానని బ్రిటిషు ప్రభుత్వం అంటుంది. వారి శాసనసభ హక్కులను రద్దుచేస్తుందికూడా. కాని మలయా సంస్థానాధీశుల కేంద్ర సలహాసంఘం అంటూ ఒకటి ఏర్పడుతుంది. గవర్నర్ అధ్యక్షత వహించుతూ వుంటాడు. మతమూ, గవర్నర్ అంగీకరించిన ఇతరవిషయా లేవైనా ఈ సలహాసంఘం చర్చించవచ్చు. అంటే దాని అర్థం దేశంలో ఏదైనా ఒక అభివృద్ధికరమైన చట్టం చేసినప్పుడల్లా ఈ సంస్థానాధీశుల 'సలహాసంఘం' అడ్డుపడుతూ ఉండవచ్చు.

మలయాలో నివసించుతున్న భారతీయులకు చైనీయులకు పౌరహక్కు ఇస్తామని శ్వేతపత్రం ప్రకటించుతుంది. కాని ఇందులోను ఒక పేచీవుంది. తప్పకుండా పదేండ్లు నివసించితేనే పౌరహక్కు లభించుతుందంటున్నారు. అంటే జాతీయోద్యమంలో ముందంజవేసే వారినెవరైనా, ఈ వంకతో పౌరహక్కు నిరాకరించి, మలయా వాసివికాదు. పొమ్మనడానికి ప్రభుత్వానికి అవకాశం లభించుతుంది. (మలయాస్వాతంత్ర్యోద్యమంలో చైనీయులు నాయకత్వం వహిస్తున్నారు)

ఇది బానిస ప్రణాళిక

అందుచే ఈ శ్వేతపత్రం మలయాకు స్వాతంత్ర్యం ఈయదు. ఇది బానిస ప్రణాళిక. మలయా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి రిట్ చెప్పినట్లు, "అది బ్రిటిషు పెట్టుబడిదారుల గుత్తవ్యాపారులనుమాత్రమే సంతృప్తిపరుచుతుంది."

—"పీపుల్సు ఏజ్" నుంచి

సస్యాభివృద్ధికి సోవియటు రైతు దీక్ష

మానవజాతి స్వాతంత్ర్య రక్షణకోసం జరిగిన రెండవ ప్రపంచయుద్ధంలో సోవియటు రైతు అమోఘమైన పాత్రను నిర్వహించారు. విజయసాధనలో వీరసైనికులకి వెన్నెముకగా నిలబడ్డారు. నాలుగేళ్ళపాటు సాగిన భయంకరమైన యుద్ధంలో సైన్యానికి సోవియటు ప్రజానీకానికి ఏలాంటి ఆహార కొరతా రానివ్వకుండా కాపాడారు. ఫ్యాక్టరీలకు కావలసినముడిసరకులను ఎక్కువగా సప్లయి చేశారు. సోవియటు ఆర్థిక, సామాజిక వ్యవస్థయొక్క విశిష్టతనూ, సజీవత్వాన్ని ప్రపంచానికి ప్రదర్శించారు.

చరిత్రలో ఇంతవరకు ఏదేశమూ కని విని ఎరుగని ఒత్తిడిని సోవియటు ఆర్థిక, సామాజిక వ్యవస్థలు మొన్నటి యుద్ధకాలములో ఎదుర్కొన్నాయి. ఆ ఒత్తిడికి సోవియటు రైతు జీవనం విచ్ఛిన్నం కాకుండా కాపాడడమేకాక, విజయసాధనకు ప్రధానముగా తోడ్పడగలశక్తి నిచ్చింది సమిష్టి వ్యవసాయ విధానం. ఈ విధానం ఆచరణలోకి వచ్చింది ఒక్క సోవియటు దేశంలోనే. సారవంతమైన విశాలభూములను సోవియటు ప్రభుత్వంసమిష్టి వ్యవసాయసంస్థలకిచ్చిందో ఏమ్మాత్రంలు లేకుండా. ఈ భూములను శాశ్వతంగా అనుభవించే హక్కు సోవియటు రాజ్యాంగం ఈ సంస్థలకు ప్రసాదించింది. యుగయుగాల రైతుల స్వప్నాలను నిజం చేసింది.

రైతులే భూమికి హక్కుదారులు

సోవియటు వ్యవస్థ ఏర్పడకపూర్వం రష్యాలో మధ్యతరగతి, పేదరైతుల చేతుల్లో మొత్తం 33,67,50,000 యకరాల భూమి మాత్రమే ఉండేది. విపరీతమైన శిస్తుల భారంతో ఈ రైతులకు జీవనం గడవడమే కష్టంగా ఉండేది సోవియటు వ్యవస్థ ఏర్పడడంతో భూమికి రైతే హక్కుదారుడయాడు. 1941లో యుద్ధం ప్రారంభమయిన నాటికి మొత్తం 92 కోట్ల 70 లక్షల యకరాలు సమిష్టివ్యవసాయసంస్థల క్రిందకు వ్యక్తిగత వ్యవసాయదారుల క్రిందకు వచ్చింది.

అంతే కాదు. అంతకుపూర్వం రైతులోకం కలలోనైనా ఆశించి ఎరుగని సౌకర్యాలను సోవియట్ ప్రభుత్వం కలిగించింది. ఆధునిక శాస్త్రవిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను రైతుల అందుబాటులోకి తెచ్చింది. 1938 నాటికి దేశంలో అయిదు లక్షల ట్రాక్టర్లు (దున్నేయంత్రాలు). దున్నడానికి, కోతకు పనికివచ్చే 1,28,000 యంత్రాలూ లెక్కలేని ఇతర వ్యవసాయకయంత్రాలూ సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేస్తుండేవి. ట్రాక్టర్ల సప్లయిచేసే కేంద్రాలు, యుద్ధం ప్రారంభమైనవాటికి ఏడు వేలకుపైగా ఉండేవి.

విజ్ఞానాభివృద్ధికి అవకాశాలు

ఈ యంత్రాల నుపయోగించడం సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లోనేసాధ్యం. వ్యక్తిగత వ్యవసాయదారులకు వీటిని ఉపయోగించుకోవడం తలకుమించిన భారమవుతుంది.

వీటి ఉపయోగంవల్ల రైతులకు కలిగే లాభం వలసాయం ఎక్కువకావడమొక్కటే కాదు. ఆరుగురు చేయవలసిన పనిని ఒక్క యంత్రాలట్రాక్టరు చేస్తుంది. 12 గురు మనుష్యులు చేయగల పనిని ఒక గొలుసుట్రాక్టరు చేస్తుంది. ఇక కోతలవిషయంలో 47 గురు చేసే పనిని ఒక కోతయంత్రంచేస్తుంది.

సోవియటు వ్యవస్థకు పూర్వం మధ్య, పేదతరగతి రైతు సగటున 9½ టన్నుల ధాన్యం పండించేవారు. దీనిలో అధికభాగ భూస్వాములకే పోయేది కాని సోవియటు సమిష్టి వ్యవసాయ క్షేత్రంలోని రైతు, ఆధునిక యంత్రాల సాయంతో, సగటున తొమ్మిది టన్నులవరకు పండిస్తున్నారు. 1913 లో రష్యాలో రైతులు మొత్తం రెండుకోట్ల 16 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే అమ్మకానికి తేగలిగేవారు; 7 లక్షల 40 వేలటన్నుల ప్రత్తిని మాత్రమే పండించేవారు. 1940 లో సోవియటు రైతులు 3 కోట్ల 83 లక్షల టన్నుల ధాన్యాన్ని మార్కెట్‌కు తేగలిగారు; 27 లక్షల టన్నుల ప్రత్తిని పండించారు. ఈ అదనపు పంటను, పైన వివరించిన ప్రకారం, చాల తక్కువశ్రమతో సాధించగలుగుతున్నారు.

వ్యవసాయదారుడంటే భూమాతను అహోరాత్రులూ తన చెమటతో అభిషేకంచేసే కష్టజీవిగా మనకళ్ళఎదుట ప్రత్యక్షమవుతాడు. కాని సోవియటులో, దేశానికి అన్నదాతయైన రైతు అటువంటివాడు కాదు. సోవియటు ప్రభుత్వం అతని శ్రమను తగ్గించి, విజ్ఞానాభివృద్ధికి, జీవితాన్ని ఆనందమయం చేయుగల వినోదాలకూ కావలసినంత వ్యవధిని కలిగించింది.

ఇక సోవియట్‌గ్రామాలు-సమిష్టి వ్యవసాయవిధానంలో వాటి స్వరూపాలే మారిపోయాయి. వ్యవసాయ యంత్రకేంద్రాలు, శాస్త్రపద్ధతులపై నడుపబడుతూన్న గోశాలలేగాకుండా, ఆధునిక పాఠశాలలు క్లబ్బులు, సినిమాలు, నాటకశాలలు లైబ్రరీలు, శిశుపోషణాలయాలు మొదలయినవాటితో అవి విశ్వకళ్యాణం. నచ్చుతోరణంగా మారిపోయాయి.

జారుకాలంలో 1914—1915 లలో సోవియటు గ్రామపాఠశాలలన్నీ కలిపితే రెండు లక్షలమంది విద్యార్థులుండేవారు. సోవియటులో 1938-39 లో ఈసంఖ్య 2 కోట్ల 20 లక్షలు అవాని వ్యవసాయకళాశాలల్లో విద్యార్థుల సంఖ్య 7,400 1938-39 లో రెండులక్షలు. సోవియటు వ్యవస్థలో రైతులోకం ఆర్థికంగా, వైజ్ఞానికంగా ఎంత అభివృద్ధి పొందిందో దీనిబట్టే ఊహించవచ్చు.

హిట్లరు నాజీమూక సోవియటుపై పడినప్పుడు, తనకు అష్టయిశ్వర్యాలను చేకూర్చి, ఆనందమయ జీవితాన్ని ప్రసాదించిన ఈ వ్యవస్థపైనే దాడి - అని సోవియటు రైతు లోకం గుర్తించింది. ఇతరదేశాల్లోని పీడిత రైతులోకానికి ఒక్క ఆశాకిరణమయినా లేకుండా చేయడానికి ప్రయత్నమని గ్రహించింది. అటువంటి దుష్టశక్తిని నాశనం చేయడానికి నడుం బిగించింది

70 వేలకు పైగా సోవియటు గ్రామాలను నాజీమూకలు సర్వనాశనం చేశారు. 98 వేల సమిష్టివ్యవసాయక్షేత్రాలు ధ్వంసమయాయి. 70 లక్షల గుర్రాలు, ఒకకోటి 70 లక్షల పశువులు, కోట్లకొలది గొర్రెలు, పందులు, జర్మనులచేత కొల్లగొట్టబడ్డాయి. అయినా సోవియటురైతు చలించలేదు. అనుపమించిన దీక్షతో విజయసాధనకు కృషిచేశారు. దిగ్విజయం సాధించారు. ప్రపంచ రైతులోకానికి ఆదర్శప్రాయమయ్యారు.

కొత్తవిజయాలకు కార్యక్రమం

సోవియటు వ్యవస్థలో అభివృద్ధికి అంతులేదు. శ్రమకు తగిన ఫలితంపొందే సామ్యవాదదశనుండి, శక్తికొలది శ్రమ అవసరాలకు తగిన ప్రతిఫలంపొందే కమ్యూనిస్టు వ్యవస్థకు సోవియటు పురోగమిస్తూంది. ఈపురోగమనానికి నాజీ దురాక్రమణ అడ్డుతగిలింది. సోవియటు ప్రజ ఈ అడ్డంకిని తుడిచిపెట్టేసి, తమ పురోగమనాన్ని తిరిగి ప్రారంభించారు. స్టాలిన్ నాయకత్వంక్రింద, సోవియటు ప్రభుత్వం నాలుగవ పంచవర్ష (1946-1950) ప్రణాళికను తయారుచేసింది. ఉత్సాహంతో ప్రజలు దానిని కొనసాగిస్తున్నారు.

నాజీ దురాక్రమణ ఫలితంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో వ్యవసాయాన్ని యుద్ధానికి పూర్వపు స్థాయికి తెచ్చి, ఆ తరువాత దానిని మించిపోవడం సోవియటు రైతులుతీసుకున్న కార్యక్రమం. అన్ని ప్రాంతాలకన్నా ఎక్కువ నష్టానికి గురిఅయిన యుక్రేన్ రాష్ట్రంలో యుద్ధానికి పూర్వం సాగుబడి అయిన భూమిలో మరింత 76 పంతులు 1945 నాటికి తిరిగి సాగుబడిలోకి వచ్చేశాయి.

ఈ ఏడు ఇంకా ఎక్కువ భూమిలో నాటువేశారు. యుక్రేన్‌లో విరుడుకన్నా 62½ లక్షల యకరాలు ఎక్కువభూమిలో నాటువేశారు. అదేవిధంగా క్యూబన్, రాస్టావ్ ప్రాంతాల్లోకూడా విరుడుకన్నా ఎక్కువ సేద్యం జరిగింది.

మధ్య ఆసియా ప్రత్తిపంటకు ప్రసిద్ధి అక్కడ కూడా విరుడుకన్నా అదనంగా సేద్యం జరుగుతూంది.

ఈ విధంగా దేశంమొత్తంమీద ఈ పంటకు ఒకకోటి 67½ లక్షల యకరాల్లో ఏప్రిల్ పదవతేదీకి దున్నడంపూర్తిఅయింది అంటే విరుటికన్న ఈ రోజు 72½ లక్షల యకరాలు ఎక్కువన్నమాట. అదే విధంగా మొత్తంమీద విరుడుకన్నా ఈ సంవత్సరం రెండు లక్షల పదివేల యకరాలు అదనంగా ప్రత్తిపంటక్రిందకు వస్తాయి. ఇతరపంటల్లో కూడా క్రిందటి సంవత్సరంకన్నా ఈ సంవత్సరం ఎంతో అభివృద్ధి అప్పుడే కనబడుతూంది.

ఈ అయిదేళ్ళలో సాధించదలచుకున్న విషయంలో ఇది బహూ స్వల్పం అని చెప్పవచ్చు.

1950 నాటికి 11 కోట్ల 25 లక్షల యకరాలను అదనంగా సాగుబడిలోకి తేవడం కొత్త పంచవర్ష ప్రణాళిక లక్ష్యం రైతులఆశయం. అంటే యుద్ధపూర్వం జర్మనీ, ఫ్రాన్సు దేశాల్లో సాగుబడిక్రింద ఉన్నంత భూమిని ఇప్పుడున్న దానికన్నా ఎక్కువగా సాగుబడిలోకి తెస్తారన్నమాట. ఈ ఐదేళ్ళ ధాన్యోత్పత్తిని ఏటేటా 12 కోట్ల 70 లక్షల టన్నులు, బీటుదుంప (పంచదార తీయడానికి ఉపయోగించేది) ఉత్పత్తి 2 కోట్ల 60 లక్షల టన్నులు, ప్రత్తిఉత్పత్తి 31 లక్షల టన్నులుచేస్తారు. మొత్తం పంటలను యుద్ధానికిపూర్వం (1940 లెక్కలు) పంటలకన్నా నూటికి 27 పంతులు పెంచబూనుకున్నారు. ఇదేవిధంగా గుర్రాలను అప్పటికన్నా నూటికి 46 పంతులూ, పశువులను నూటికి 39 పంతులు, గొర్రెలను 75 పంతులూ పెంచడానికి కార్యక్రమం తీసుకున్నారు.

సోవియటు ఫ్యాక్టరీలు బ్రహ్మాండమైన ఈ కార్యక్రమానికి చేయూత నిస్తున్నాయి.

వెనుకటి ట్రాక్టర్లకన్నా ఇంచుమించు రెండింతలు శక్తిగల కొత్త ట్రాక్టర్లను 3,25 000లను తయారుచేయడానికి ఈపంచవర్ష ప్రణాళిక నిర్ణయించింది. విత్తునాటే యంత్రాలను లక్షకు పైగా తయారుచేస్తారు. ఈ విధంగా వ్యవసాయక యంత్రాలను అధికంగా ఉత్పత్తిచేసి. 1950 నాటికి సాగులో ఉన్నభూమినంతటినీ ట్రాక్టర్లచేత దున్నించడానికి. కుప్పనూర్పిళ్ళలో సగానికి పైగా యంత్రాలద్వారానే జరిపించడానికి పంచవర్ష ప్రణాళిక నిర్ణయించింది.

1913లో యంత్రాలద్వారా వ్యవసాయం నూటికి ఒకపంతు మాత్రమే ఉండేది 1938 లో మరింత 70 పంతులకు పెరిగింది. 1950 నాటికి ఇంచుమించు నూటికి నూరుపాళ్ల కాబోతూంది.

కార్మికసోదరుడు చేయ నిర్ణయించిన ఈ సహకారంతో సోవియటు రైతు ఘనమైన కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించగల దానికి ఏలాంటి సందేహమూ లేదు. ఇదివరకే ఎంతో ఉన్నతస్థితికిపోయిన సోవియటు గ్రామ జీవనం మరింత శోభాయమానం అవుతుంది.

ఆంధ్రరాష్ట్ర మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

బెజవాడ, మే 26

యీ నెల 22వ తేదీని రాష్ట్ర మునిసిపల్ అండ్ లోకలుబోర్డు ఎంప్లాయీస్ యూనియన్ కార్యనిర్వాహకవర్గం బెజవాడలో రాఘు నాగయ్యగారి అధ్యక్షతన సమావేశమై యీ దిగువ కనిన కోర్కెలను జూలై 10వ తేదీలోపుగా మద్రాసు గవర్నమెంటు అంగీకరించకపోతే, జనరల్ స్ట్రయిక్ చేయాలని నిర్ణయించడమైనది.

జూన్ 27 వ తేదీని అన్ని బ్రాంచి సంఘాలు సమ్మెనోటీసివ్వాలని నిర్ణయం తీసుకోవడమైనది.

(1) కనీసజీతం రు 45 లు ఆరంభంచేసి ప్రతి సంవత్సరం 1—0—0 యింక్రిమెంటుతో యివ్వాలి.

(2) స్థావు ప్రతి పట్టణంలోను ఆధునం స్థాపుచేసి పట్టణ ఆరోగ్యాన్ని కాపాడాలి.

1. యిండ్ల పద్ధతిని కాకుండా మనిషికి 40 దొడ్లకు మించని పని యివ్వాలి.

2. స్వీపర్లు - డ్రయివ్ కూలీల స్థాపును పెంచాలి.

(3) యిండ్ల వసతి ఏర్పాటుకు ప్రత్యేక యిండ్లు కట్టించాలి.

(4) సంఘాన్ని గుర్తించడం. ఎట్టి షరతులు లేకుండా సంఘాన్ని గుర్తించాలి.

(5) నరసాపురంసమ్మెపరిష్కారం. నరసాపురం కార్మికుల సమ్మెను పరిష్కరించాలి. ఎట్టి మినహాయింపులు లేకుండా వర్కర్లు అందరినీ పనిలోనికి తీసుకోవాలి. సమ్మెకాలంలో జీతాలు యివ్వాలి.

(6) దుస్తులు అమలు పర్చాలి.

(7) ప్రస్తుతం యిచ్చే సగం జీతం సెలవు నిండు జీతంమీద యివ్వాలి. క్యాజియల్ లీవు 15 రోజులు ప్రివిలేజి లీవు 1 నెల యివ్వాలి. స్త్రీలు గర్భిణీ సెలవు 2 మాసాలనుండి 3 మాసాలకు పెంచాలి.

(8) ప్రతి ఆదివారం పూర్తిరోజు సెలవు యివ్వాలి.

(9) 5 సంవత్సరాలు సర్వీసువున్న కార్మికులకు సంవత్సరానికి 1 నెల జీతం గ్రాట్యుటీగా యివ్వాలి.

(10) ఎ. ప్రతి పట్టణంలో వర్కర్లకు ప్రత్యేకంగా యిన్ - పేషెంటు హాస్పిటల్ ఏర్పరచాలి.

బి. వర్కర్ల బిడ్డలకు ప్రత్యేక విద్యా సౌకర్యం కలుగచేయాలి.

సి. చదువుకున్న వారికి ఉద్యోగాలు యివ్వాలి.

(11) కంట్రాక్టు పద్ధతిరద్దుపర్చి వర్కర్లుందరిని పర్మినెంటు చేయాలి.

(12) వర్కర్లకు సర్వీసు రూల్సు ఏర్పరచాలి.

(13) పనికి తగిన పనిముట్లు యివ్వాలి.

(14) సీనియారిటీ పద్ధతిని అమలులో పెట్టాలి.

జకోస్లోవేకియాలో కమ్యూనిస్టుల అఖండ విజయం

కమ్యూనిస్టులకు 100 కి 38 వోట్లు
అతివాదపక్షాల కూటమికి 100 కి 69 వోట్లు
సోషలిజం వైపుకు జకోస్లోవియా ముగ్గుతుంది

("జకోస్లోవేకియాను గమనించుతూవుండండి. ఇదివరకు ఒక్క సోవియట్‌లోనే సోషలిజం స్థాపించబడింది. ఇకమీదట సోషలిజం నెలకొల్పబడే రెండవ దేశం జకోస్లోవేకియా కానున్నది"—హారీ పాలిట్)

మే 26 వ తేదీన జకోస్లోవేకియా ఎన్నికలు జరిగాయి. కమ్యూనిస్టులు అత్యధిక సంఖ్యతో నెగ్గారు. యుద్ధకాలంలో నాజీలను ఎదిరించి మాతృదేశ విముక్తికి రణరంగంలో ముందునిలిచి పోరాడినందుకే వీరికి ఈవిజయం సంభవించింది.

యుద్ధానంతరం ఎన్నికలు జరగడం ఇదే మొదటిసారి ప్రస్తుత ప్రభుత్వం, నాజీస్టుల నుండి దేశాన్ని విముక్తిచేస్తున్న రోజులలో ఏర్పడింది. జక్ రాష్ట్రానికి చెందిన నాల్గు పార్టీలు, స్లావ్‌రాష్ట్రానికి చెందిన రెండు పార్టీలు కలిసి తాత్కాలిక సంయుక్త ప్రభుత్వాన్ని ఏర్పరిచాయి. అందులో జక్‌రాష్ట్రం పార్టీలివి: కమ్యూనిస్టుపార్టీ, సోషల్ డెమాక్రటిక్‌పార్టీ, నేషనల్ సోషలిస్టు (బీనెస్) పార్టీ, కాథలిక్ పీపుల్సుపార్టీ. స్లావాక్ పార్టీలివి. కమ్యూనిస్టుపార్టీ డెమాక్రటిక్‌పార్టీ.

1945 సెప్టెంబరులో తాత్కాలికంగా జాతీయఎసెంబ్లీ ఏర్పడింది. ఈ అసెంబ్లీకి సభ్యులను ఈ ఆరుపార్టీలు నామినేట్ చేశాయి. ప్రెసిడెంటువారి సభ్యత్వాన్ని ధృవపరిచారు. శాసనసభలు రెండులేవు ఒకే శాసనసభ. (ఫ్రాన్సులో ఒకే శాసనసభ సం అభ్యుదయ వర్గాలింకా కృషిచేస్తున్న సంగతి జ్ఞప్తికి తెచ్చుకోవాలి.)

కమ్యూనిసుల ప్రముఖపాత్ర

తాత్కాలిక ప్రభుత్వంలో కమ్యూనిస్టులకు ప్రముఖపాత్ర లభించింది. ఉపప్రధాని; అంతరంగిక— విద్యా— ప్రచార— వ్యవసాయ సాంఘిక క్షేమమంత్రులూ; స్లోవేకియా ఉపప్రధాని; విదేశాంగ ఉపమంత్రి— వీరంతా కమ్యూనిస్టులే. ఇంతేగాక దేశరక్షణమంత్రి కమ్యూనిస్టుసానుభూతిపరుడు ఇందుకుకారణం లేకపోలేదు. యుద్ధకాలంలో ఆత్మబలిదానం ద్వారా కమ్యూనిస్టుపార్టీ బలపడింది. జెక్ రాష్ట్రంలో 10 లక్షలు, స్లోవాక్ రాష్ట్రంలో 3 లక్షలూ పార్టీ సభ్యత్వం వుంది. అంటే మొత్తం జనాభాలో 100 కి 11½ మంది పార్టీ సభ్యులన్నమాట.

దేశపునర్నిర్మాణం

యుద్ధకాలంలో జకోస్లోవేకియా జర్మన్లు దోపిడీచేశారు. స్మశానతుల్యం చేశారు. తాత్కాలిక ప్రభుత్వం దేశపునర్నిర్మాణానికి తీవ్రచర్యలు తీసుకొంది.

ప్రజావ్యతిరేక పార్టీలను, దేశద్రోహం చేసిన-శత్రువులతో సహకారం చర్పిన పార్టీలను నిషేధించింది.

జర్మన్లు, హంగేరియన్లు, దేశద్రోహుల ఆస్తులను లాగివేసింది. పెద్ద పెద్ద జర్మన్ భూస్వాములు, జకోస్లోవాక్ భూస్వాముల భూములను లాగివేసింది లక్ష 30వేల జక్‌రైతు కుటుంబాలకు కుటుంబానికి సగటున 25 ఎకరాలచొప్పున భూమిపంచిపెట్టింది. బ్యాంకులను, ప్రయివేటు ఇన్సూరెన్సు కంపెనీలను, గనులను, ముఖ్య పరిశ్రమలను ప్రభుత్వపరంచేసింది. మొత్తం మీద 100 కి 70 పరిశ్రమలు ప్రభుత్వపరం అయాయి. (బ్రిటిషు కార్మిక ప్రభుత్వం 100 కి 20 మాత్రమే పరిశ్రమలను ప్రభుత్వపరంచేయ తలపెట్టింది.) చాలచోట్ల పనిచేసే కార్మికులే పరిశ్రమలకు యాజమాన్యం వహించుతున్నారు. ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో ప్రముఖపాత్ర వహించిన కమ్యూనిస్టుపార్టీ అఖండ విజయం సంపాదించుటలో ఆశ్చర్యంలేదు.

ఎన్నికల పద్ధతి

ఇప్పుడు ఎన్నికలలో ఈ క్రింది పార్టీలు పోటీ చేశాయి.

జక్ రాష్ట్రాలయిన బొహీమియా మొరేవియాలలో, (1) కమ్యూనిస్టు (2) సోషల్ డెమాక్రాట్ (3) నేషనల్ సోషలిస్టు (బీనెస్) (4) కాథలిక్ పార్టీలు.

స్లోవేకియాలో (1) కమ్యూనిస్టుపార్టీ (2) సోషల్ డెమాక్రటిక్ పార్టీ (3) ఫ్రీడంపార్టీ (4) డెమాక్రటిక్ పార్టీలు పోటీచేస్తున్నాయి

ప్రజావ్యతిరేక దేశద్రోహ పార్టీలను ప్రభుత్వం నిషేధించింది. అందుచే, ఈ ఆరు పార్టీలకు కూడా వోటుచేయ నిరాకరించే వారు కొందరుండవచ్చు. అలాంటివారు ఖాళీ వోటు కాగితాన్ని పెట్టెలలో వేయవచ్చు. దీనివల్ల ప్రస్తుత ప్రజాస్వామ్య ప్రభుత్వానికి విముఖులెందరో తేలిపోతుంది.

ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిని (వోట్లదామాషానుబట్టి) శాసనసభ్యుల ఎన్నికలు జరుగుతాయి. అనేక జిల్లా సమోజక వర్గాలు ఏర్పరచి, వాటిలో వచ్చిన మొత్తం వోట్లను, దామాషానుబట్టి విభజించి సభ్యులను ఎన్నుకొంటారు

జక్‌రాష్ట్రాలకు 200 సీట్లు, స్లావాక్‌కు 100 సీట్లు వుంటాయి. మొత్తం వోట్లను 300 బెట్టి భాగించుతారు, అలా ఇన్నివేల వోట్లకు ఒకసీటు అంటూ నిర్ణయిస్తారు, ఉదాహరణకు 20 వేలకు ఒక సీటు అనుకొందాం. ప్రేగు పట్టణంలో 7 లక్షల వోట్లున్నాయనుకొందాం. అప్పుడు ప్రేగ్‌కు 35 సీట్లు వస్తాయి. వివిధ పార్టీలకు వచ్చిన వోట్ల ప్రకారం సీట్లను పంచుకొంటారు.

ఇలా భాగించినప్పుడు కొన్ని వోట్లు మిగలవచ్చు. ఆ మిగిలిన వోట్లను ఇతర సమోజక వర్గాలలో మిగిలిన వోట్లతో కలుపుకోవచ్చు. ఉదాహరణకు ప్రేగులో ఒక పార్టీకి 2 లక్షల 65 వేల వోట్లు వచ్చాయనుకొందాం. 20 వేలకు ఒక సీటు చొప్పున ఆ పార్టీకి 13 సీట్లు వస్తాయి. ఇంకా 5 వేల వోట్లు మిగులుతాయి. ఇతర నియోజకవర్గాలలో 15 వేల వోట్లు మిగిలితే, అవీ ఇవీ కలిపితే మరొక సీటు వస్తుంది.

ఈ పద్ధతివలన, బ్రిటన్ అమెరికాలలో కంటే ఎక్కువ ప్రజాస్వామ్యం లభించుతుంది. బ్రిటన్ అమెరికాలలో ఏ పార్టీకి మెజారిటీ వుంటే అదే పెత్తనం చేస్తుంది. కాని ఈ ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతివల్ల, ఏ మెజారిటీ పార్టీ ఒక్కదానియొక్క పెత్తనమో ప్రబలం కాకుండా, అన్ని పార్టీలకు సరియైన ప్రాతినిధ్యం లభించుతుంది.

వోటింగు రహస్య పద్ధతిని జరుగుతుంది. తప్పనిసరిగా అందరూ వోటు చేయాలి వోటుచేయనివారు శిక్షింపబడతారు 18 ఏండ్లు దాటినవారంతా వోటు చేయవచ్చు. వోటర్లు ఏ ఒకవ్యక్తికో వోటుచేయరు. ఆయా పార్టీలు నిర్ణయించిన అభ్యర్థుల జాబితాలలో, ఒకదానికి వోటుచేస్తారు.

ఫలితాలు

మా లండన్ విలేఖరి మైకేల్ కారిట్, మే 28 వ జకోస్లోవేకియా ఎన్నికల ఫలితాలను ఈ క్రింది విధంగా ఉన్నాయని కేబిల్ పంపాడు.

కమ్యూనిస్టుపార్టీ	బొహీమియా, మొరేవియాలలో	22,05,658
	స్లోవేకియాలో	4,90,257
నేషనల్ సోషలిస్టుపార్టీ	బొహీమియా, మొరేవియాలలో	12,98,917
కాథలిక్ పార్టీ	..	11,26,777
సోషల్ డెమాక్రటిక్ పార్టీ	..	8,62,494
	స్లోవేకియాలో	49,983
స్లోవేకియా డెమాక్రటిక్ పార్టీ	..	9,88,275
స్లోవేకియా ఫ్రీడంపార్టీ	..	67,575

మొత్తం జక్‌రాష్ట్రాలలో (బొహీమియా మొరేవియా) పోలయిన వోట్లు 54,93,846 స్లోవేకియాలో పోలయినవి 15,96090. మొత్తం 70 89,936 వోట్లు పోలయ్యాయి. ఇందులో కమ్యూనిస్టులకు 26,95,095 వోట్లు వచ్చాయి.

అంటే, కమ్యూనిస్టుపార్టీకి జక్‌రాష్ట్రాలలో 100 కి 40 పైన, స్లోవేకియాలో 100 కి 30 చొప్పున వోట్లు వచ్చాయి. మొత్తం 100 కి 38 వచ్చాయి.

అతివాదపార్టీలయిన కమ్యూనిస్టు, సోషల్ డెమాక్రట్ నేషనల్ సోషలిస్టు (బీనెస్) పార్టీలకు 100 కి 69 వోట్లు వచ్చాయి. మితవాదపార్టీలకు, అంటే, జకోస్లోవేకియాలోని కాథలిక్‌పార్టీకి, స్లోవేకియాలోని డెమాక్రటిక్, ఫ్రీడంపార్టీలకు కలిసి 100 కి 31 వోట్లు వచ్చాయి.

ముఖ్యంగా ఈ ఎన్నికలలో గమనింపదగింది ఏమిటంటే, బీనెస్‌పార్టీ బలంగా వుంటూవచ్చిన ప్రేగ్‌లో (జక్‌రాజధానీనగరం) బీనెస్‌పార్టీకంటె, కమ్యూనిస్టుపార్టీకి 18 వేల వోట్లు ఎక్కువవచ్చాయి.

దేశాన్ని పునర్నిర్మించవలసిన క్లిష్ట పరిస్థితిలో, మెజారిటీవచ్చినపార్టీయొక్కటే మంత్రివర్గాన్ని ఏర్పరచబూనుకోడం లేదు. అన్ని పార్టీలు కలిసి మునుపటిలాగానే సంయుక్త మంత్రివర్గాన్ని ఏర్పరుచుతాయి.

యూరప్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు నూతన ప్రపంచాన్ని నిర్మించుకొంటున్నాయి అలాంటి ప్రభుత్వాలలో జకోస్లోవేకియా అగ్రస్థానం వహించుతోంది. బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి హారీపాలిట్ చెప్పినట్లు జక్ ప్రజలకు తమ భవిష్యత్తుపై మంచి ఆత్మవిశ్వాసంవుంది. ఆఉత్సాహం ఆవిశ్వాసం ప్రపంచ ప్రజలందరికి ఆదర్శప్రాయమైంది.

సామ్రాజ్యవాదుల అటం విధానం
శాస్త్రవేత్తల ఖండన

ఇటీవల బ్రిటిష్ శాస్త్రపరిశోధకుల సంఘం వారు ఈ దిగువ తీర్మానంచేశారు :

"బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు అటం పరిశోధనరహస్యాలను సోవియటుకు తెలుపకుండా తమ గుత్తసొమ్ముగా ఉంచు కొంటున్నారు. ఇది ఖండించతగిన విషయము."

అంతే కాకుండా ఈ పరిశోధనను మిలిటరీ ఉపయోగం కోసమే కొనసాగించడాన్ని కూడా ఖండించారు.

బ్రిటిష్ ప్రభుత్వం 'అటంపరిశోధకసంస్థ' నొకదానినిస్థాపించింది. ఇదిప్రభుత్వోద్యోగుల చట్టానికిలోబడి పనిచేయాలి, యుద్ధకాలంలో అటం పరిశోధనలో పనిచేసిన పందమంది బ్రిటిష్ శాస్త్రవేత్తలను ఇందులో చేరమని ప్రభుత్వం కోరింది. ఎనభైమంది చేర నిరాకరించారు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను గురించి ఇతర శాస్త్రవేత్తలతో చర్చించాలని చూస్తారు. కొత్త విషయాన్ని కనిపెడితే దానిని మరుగుపరచడం వారికిష్టముండదని వీరిలో ఒక ప్రముఖుడన్నాడు. అలాంటివారిని పోలీసు,నిఘాకింద, ప్రభుత్వ చట్టాలక్రింద అణగిఉండమంటే కష్టం. అటం పరిశోధనపై ఎంత అభిలాష ఉన్నా, యీ నిర్బంధాలను సహించలేక, ఇతర పరిశోధనల చూచుకుంటున్నామని అతనన్నారు.

అటం ఆయుధాల విషయంలో సామ్రాజ్యవాదులవలంబిస్తున్న విధానం ఎంత ప్రమాదకరమో ప్రపంచ ప్రజలకు వివరించడానికి సుప్రసిద్ధ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ ఒక కమిటీని స్థాపించాడు.

ఇరాన్‌లో
అభివృద్ధినిరోధకుల ఆట కట్టు

మిత్రరాజ్య సమితిలో ఇరాన్ ప్రతినిధి అయిన డాక్టరు హుస్సేన్ ఆలా బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదులతో కలిసి దేశానికి ద్రోహం చేస్తున్నాడని అజర్‌బైజాన్ ప్రధాని పిషెవరీ, ఇతర ఇరాన్ ప్రజా నాయకులు ఖండించారు. సుల్తానే ప్రభుత్వ విధానానికే ఇతను విరుద్ధంగా ప్రవర్తింప నారంభించాడు. ఇకమీదట ప్రభుత్వ అనుమతిలేనిదే ఏలాంటి ప్రకటన చేయకూడదనీ, భద్రతా సంఘంతో ఇక నేలాంటి సంబంధమూ పెట్టుకోకూడదనీ సుల్తానే అతనికి ఉత్తరువులు పంపాడు.

అంతే కాకుండా ఇరాన్ మంత్రివర్గంలోని అభివృద్ధి నిరోధకులను తొలగించడానికి కూడా సుల్తానే నిశ్చయించాడు.

ఇరాన్‌లో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమినంతటినీ రైతులకు పంచి ఇవ్వవలసిందని సుల్తానే ఆజ్ఞాపించాడు.

సవరణ

ఈ సంచిక 8 వ పేజీ, మొదటికాలం, రెండవ పేరాలో 40 లక్షల 80 వేల టన్నులకు 49 లక్షలనీ, 20 లక్షల 80 వేల టన్నులకు 28 లక్షలనీ, మూడవ పేరాలో 80 లక్షల 70 వేల టన్నులకు 87,26,600 టన్నులనీ చదువుకోవాలి.

ఐదవపేరాలో 40 లక్షల 90 వేలను 49 లక్షలనీ. 50 లక్షల 20 వేలకు 52 లక్షలనీ చదువుకోవాలి.

శాంతిస్థాపనకు వ్యతిరేకంగా ఆంగ్లో అమెరికన్ కూటమి

మాలొటావ్ ఖండన

సోవియటు యూనియనుతో, యూరప్‌లో నెలకొంటున్న ప్రజాస్వామిక వ్యవస్థకూ వ్యతిరేకంగా బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్య వాదులొక కూటమిగా ఏర్పడి సాగిస్తున్న కుతంత్రాలను సోవియటు విదేశాంగమంత్రి మొలొటావ్ తూర్పార బట్టారు

ప్రపంచంపై మిలిటరీ పెత్తనం చెలాయించాలన్న దృష్టితో అమెరికా సామ్రాజ్య వాదులు ప్రపంచమంతటా కీలకస్థానాల్లో మిలిటరీ కేంద్రాలను స్థాపించుకోడానికి కృషి చేస్తున్నారన్నారు

ఐస్లాండులో ఇలాంటి ప్రయత్నమే సాగుతున్నదన్నారు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రయత్నాలకు మద్దతు నిస్తున్నారన్నారు

పారిస్‌లో జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశం గురించి ఇలా అన్నారు :

"పరిష్కారంకాని సమస్యలన్నిటినీ శాంతి సమావేశంలోకి తెచ్చి, దానిని వివాదాలకు రంగంగా చేయాలని సామ్రాజ్యవాదుల పన్నాగం. సోవియట్‌యూనియన్ దీనిని తీవ్రంగా ప్రతిఘటించింది. శాంతి ఒడంబడికలను గురించి అగ్రరాజ్యాల మధ్య పరిష్కారం కుదరనిదే శాంతి సమావేశం జరుపకూడదని వాదించింది."

"అమెరికా ప్రతినిధి మొదట్లో ఈసూచనను బలపరిచాడు. కాని, బ్రిటిష్ ప్రతినిధి ఆక్షేపణ తెలిపేసరికి అమెరికా ప్రతినిధి తన వైఖరిని మార్చేసుకున్నాడు. ఇటలీ కాలనీల విషయంలో బ్రిటన్ అమెరికాలు ముందుగానే కూడబలుక్కొని వ్యవహరించారన్నది స్పష్టమయింది.

"ఈ సమస్యపై బ్రిటిష్‌వారు తమ సూచనలను తెలిపారు ఇవి ఆచరణలోకి వస్తే ఇటలీ కాలనీలన్నీ బ్రిటను క్రింద కివచ్చేస్తాయి ఈ కాలనీలను స్వతంత్రరాజ్యాలుగా ప్రకటించాలట. కాని, బ్రిటిష్ సేనలను తొలగించరట ఇటలీ కాలనీ అయిన సోమాలిల్యాండుకు. మిత్రరాజ్య మయిన అబిసీనియాలోనుంచికూడా కొంత ప్రదేశాన్ని కలిపి దానినంతటినీ బ్రిటన్ ధర్మకర్తృత్వంక్రింద ఉంచాలట. ఈవిధంగా మధ్యధరా, ఎర్రసముద్రాల తీరమంతటా ఏకచ్ఛత్రాధిపత్యం సంపాదించి, తన వలస సామ్రాజ్యాన్ని విస్తరించుకోజూచింది బ్రిటన్.

"అమెరికా ప్రతినిధి ఈప్లానుకు ఆక్షేపణ తెలుపలేదు. పైగా ఆక్షేపించినవారిని. బ్రిటిష్ ప్రతినిధితో కలిసి ఎదుర్కొన్నాడు." అని మొలటావ్ తూర్పారబట్టాడు.

యుద్ధ నష్టపరిహారం

ఇటలీ ఫాసిస్టు మూకలు అల్బేనియా, గ్రీసు, యుగోస్లావియా, సోవియటు దేశాలపై దాడిచేసి కలిగించిన అపారనష్టాన్ని జకడు పేర్కొన్నాడు.

"అయినప్పటికి ఇటలీలో ఫాసిజం కూలిపోవడమూ, ప్రజాస్వామిక పరిణామానికి పునాదు లేర్పడడం గుర్తించి, యుద్ధ నష్ట పరిహారం విషయంలో సోవియటు ఇటలీపట్ల ఎంతో ఔదార్యం చూపింది. దురాక్రమణకు శిక్ష జరగవలసిందే అన్న మాత్రాన్ని బల పరచడానికి ఇటలీనుంచి ఆ కొద్దిపాటి నష్ట పరిహారాన్నయినా కోరుతూంది. కాని, యుగోస్లావియా, గ్రీసు, అల్బేనియాలకు తగిన నష్ట పరిహారం ఇచ్చుకోవలసిందని పట్టు బట్టింది.

"శత్రుమూకలు తమ దేశంలోకి చొరబడి వాళ్ళ బీభత్సం చేయడమంటే ఏమిటో తెలిసిన ప్రభుత్వాలు మా కోరికలను ప్రతి . . . చాయి. మా కోరికలను . . . ఏన ఈ బ్రిటన్, అమెరికాప్రభుత్వాలే ఇటలీలో తమ సేనలనుంచి. వాటికయే ఖర్చులను ఇటలీ సోవియటు కివ్వవలసిన నష్టపరిహారాన్ని సునాయాసంగా చెల్లించగలదు." అని మొలటావ్ అన్నారు.

ఇటలీ కాలనీలు: బ్రిటన్ తంత్రం

ఇటలీ కాలనీలనుగురించి చెబుతూ ఇలా అన్నారు :

"ట్రిపోలిటానియాను ఒక్క సోవియటు క్రిందగాని, ఇటలీ సోవియటు సంయుక్త ధర్మకర్తృత్వం క్రిందగాని ఉంచాలనిమేము పట్టుబట్టలేదు. వెనుకటి ఇటలీకాలనీలను, ఈనాడు ప్రజాస్వామిక పరిణామం పొందుతున్న ఇటలీ ధర్మకర్తృత్వంక్రిందనే ఉంచి నట్లయితే, మిత్రరాజ్యసమితి సహకారంతో త్వరలో వాటికి సంపూర్ణ స్వాతంత్ర్యలభించే లాగు చేయడానికి అవకాశముంటుందని సోవియటు సూచించింది. ఫ్రాన్సు ఈ సూచనను బలపరిచింది.

తిన్న ఈ దేశాలను బ్రిటన్ అమెరికా పెట్టుబడిదారులు తమ గుప్పెట్లోకి తెచ్చుకోవాలను కున్నారు. శాంతి ఒడంబడికల వేరిట ఈ దేశాలకు ఆర్థిక సంకెళ్ళను తగిలించజూచారు. సోవియటు ప్రతినిధులం ఈకుట్ర సాగనివ్వకుండా చూచాం." అని మొలటావ్ అన్నారు.

బ్రిటన్ అమెరికాల కూటమి

"బ్రిటన్ అమెరికా ప్రభుత్వాల కూటమి ఈనాడు సాగిస్తున్నది శాంతి స్థాపనకోసం కృషికాదు. సోవియట్ యూనియన్ మీద కుట్రలే వారు సాగిస్తున్నది. తమ అభిప్రాయాలను సోవియటుపై రుద్దాలనుకుంటున్నారు. ఆత్మగౌరవంగల ఏ దేశమూ ఇందుకు సమ్మతించదు" అనిచెప్పి ఇలా ముగించారు.

"సోవియటు యూనియన్ ప్రపంచ రాజకీయాల్లో ప్రముఖస్థానం అలంకరిస్తూంది. ఆ స్థానంలోనుంచి దానిని తొలగించడానికి కుట్రలు సాగుతున్నాయి. దూరదృష్టిలేని మందబుద్ధులకే అలాంటి కుట్రలు చెల్లును. ఇవి విఫలంకాక తప్పవు."

బైరన్సు కుంటి సమాధానం

మొలటావ్ విమర్శకు అమెరికా విదేశాంగ మంత్రి బైరన్సు జవాబు చెప్ప బోయాడు: అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు ఒక కూటమిగా ఏర్పడ్డాయన్నమాట అబద్ధమన్నాడు

ఐస్లాండులో తాము మిలిటరీ కేంద్రాన్ని ఏర్పరుచుకోవడం బ్రిటన్ సోవియటులకు ముందుగానే తెలిపారట.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి బెవిన్ మంగళవారం కామన్సు సభలో మొలొటావ్‌కు జవాబు చెబుతాడట.

బాల్కన్ దేశాలపై కుట్ర

బాల్కన్ దేశాల విషయంలో సామ్రాజ్యవాదులు పన్నదలచిన కుట్రను మొలటావ్ వివరించారు.

"యుద్ధ పరిస్థితులవల్ల ఆర్థికంగా దెబ్బ

మునిసిపల్ కార్మికుల సమ్మె ...

కరువుభత్యం మాట మంత్రు లాలో...

మద్రాసు మే 31

ఈ వేళ తిరిగి లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశమైనప్పుడు. ప్రశ్నోత్తరాల సమయంలో మునిసిపల్ పనివారల యిబ్బందులనుగూర్చి పలువురుసభ్యులు ప్రశ్నలడిగారు. ఆరోగ్యశాఖామంత్రి రుక్మిణీ లక్ష్మీపతిగారు జవాబు చెప్పారు.

అన్నాప్రగడకామేశ్వరరావుగారు, రాష్ట్రంలోని మునిసిపల్ పనివారలు తమయిబ్బందుల్ని తొలగించకపోతే సమ్మెచేయడానికి తీర్మానించుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసా— అని, అలా సమ్మె రాకుండా చేయడానికి, కార్మికుల యిబ్బందుల్ని తొలగించడానికి, ప్రభుత్వం ఏయే చర్యలు తీసుకొనబోతూందని. ప్రశ్నించారు.

రుక్మిణీ లక్ష్మీపతిగారు కార్మికుల కరువుభత్యం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోందని జవాబు చెప్పారు. (మునిసిపల్ పనివారల కోర్కెలు 14 వ పేజీలో ఉన్నాయి)

కాశేశ్వరరావుగారు లేచి, కమ్యూనిస్టులు దేశంలో సమ్మెలను రెచ్చగొట్టడానికి మునిసిపల్ పనివారల సంఘాలచేత గొంతెమ్మ కోర్కెలు కోరేటట్లు చేస్తున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసా — అని ప్రశ్నించారు.

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కమ్యూనిస్టుల నాయకత్వంక్రింద ఉన్న కార్మికుల్ని ఒక విధంగాను, ముస్లింలీగు నాయకత్వం క్రింద ఉన్నవారిని మరోవిధంగాను చూస్తుందా ప్రభుత్వం?

కామ్రేడ్ ఆనందన్ ...నియాం... వరం మద్రాసు నగరంలో ...పనిచేసే మునిసిపల్ పనివారలకు ఆదివారం అలవెన్సును హెచ్చించినట్లే యితర పట్టణాలలో కూడా ఆ రేటు ప్రకారం హెచ్చు చేసేటట్లు చూస్తారా. అని మరొక ప్రశ్న అడిగారు.

ఇలాగే నాగప్ప, వెంకటాచలం పిళ్లై, మొదలైన సభ్యులు కూడా ప్రశ్నలడిగారు. రుక్మిణమ్మగారు సూటిగా జవాబు చెప్పలేదు. స్పీకరులేచి, కార్మికుల విషయంలో ఎట్టి వివక్షత చూపబడదని సమాధానం చెప్పారు.

★

రాష్ట్రాల గ్రూపులు

అస్సాం మంత్రి ప్రకటన

షిలాంగు, మే 31

అస్సాం మంత్రి రెవరెండు నికొలస్‌రాయిగారిలా ప్రకటించారు.

"టారిఫ్‌లు, సుంకాలు మొదలైన సమాన విషయాలను చర్చించుకునేందుకు, అస్సాం బెంగాలుతో గ్రూపుకావడానికి అస్సాం రాష్ట్రానికి అభ్యంతరముండదు. వ్యాపార విషయంలో అస్సాం బెంగాలులో కలవక తప్పదు. ఇందువల్ల రాజ్యాంగసభకేమీ స్వతంత్రభంగంకాదు."

బ్రిటిష్ ప్రభుత్వపు బూటకత్వం

ఈజిప్టునుంచి తమ సేనలను ఉపసంహరించుకుంటామని బ్రిటిష్ ప్రభుత్వం చే... ప్రకటనలోని బూటకత్వం రోజురోజు... స్పష్టమవుతూంది. ఈజిప్టులో సాగుతూన్న సంప్రతింపులు ఇటీవల ఆగిపోయాయి. సేనలను ఎంతకాలంలో తొలగించాలి అన్న విషయంపై అభిప్రాయ భేదాలువచ్చి ఆగిపోయాయని ప్రచారంచేసింది.

కాని, అసలుకారణం అదికాదు, సూ... కాలువ ప్రదేశాన్నంతటినీ తమ మిలి... పెత్తనం క్రిందనే ఉంచుకోవాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కోరారు. ఈజిప్టు ప్రతినిధులు ఇందుకు నిరాకరించారు సూయజ్ రక్షణ బాధ్యత ఈజిప్టుకే ఉండాలన్నారు.

అంతేకాదు. ఈజిప్టుతోకొత్తఒడంబడికకు బ్రిటిష్ వారొక చిత్తుప్రతిని తయారుచేశారు. 'అక్బార్ అల్‌యామ్' అనే జాతీయ పత్రిక దీనిని బయటపెట్టింది. ఒక్క ఈజిప్టు రక్షణకే కాకుండా ఎడమట ఆసియాఖండంలోకి సం... పోయే మిలిటరీ కేంద్రాన్ని బ్రిటిష్‌వారు ఈజిప్టులో నిర్మించ జూస్తున్నారని ఇది వెల్లడి చేసింది. బ్రిటన్‌కు అవసరం వచ్చినప్పుడు ఈజిప్టునౌకా విమానాశ్రయాలు, రేడియో కేంద్రాలు, రైల్వేలు, రోడ్లు మొదలయిన వాటినన్నిటినీ బ్రిటిష్ మిలిటరీ ఉపయోగానికి విడిచిపెట్టాలట. ఈజిప్టు పత్రికలపై సెన్సార్ నిషేధం అమలు జరపాలట.

ఈజిప్టు బారకాసుల్లో నుంచి బ్రిటిష్ సైనికులు వెళ్ళిపోయినా, బ్రిటిష్ యుద్ధ సామగ్రిని ఉంచడానికి, వాటిని జాగ్రత్తగా చూస్తుండడానికి ఈజిప్టు ప్రభుత్వం ఒప్పుకోవాలని ఈ చిత్తు సంధిపత్రంలో ఒక షరతు. ఈజిప్టు సైనికులకు తగు తర్ఫీదు నివ్వడానికి బ్రిటిష్ నిపుణులనే నియమించాలటకూడా.

ఈ షరతులతో బ్రిటిష్‌సామ్రాజ్యవాదులు తృప్తిపడలేదు. వీటిపై మళ్ళా ఆలోచించారు. ఈ ఆలోచనల ఫలితంగా, సూయజ్ కాలువ రక్షణకు బ్రిటిష్ సైనికులను ఉంచి తీరాలని బ్రిటన్ కోరవచ్చునని పై పత్రిక సూచించింది. అంతేకాకుండా, ఈజిప్టు స్వాతంత్ర్యానికి భంగంకలిగే పరిస్థితు లేర్పడిందీలేనిదీ నిర్ణయించేఅధికారం పూర్తిగా బ్రిటనుకేఉండాలనీ, అలా నిర్ణయించినవెంటనే బ్రిటిష్ సేనలు ఈజిప్టులో ప్రవేశించడానికి ఈజిప్టుప్రభుత్వం అంగీకరించాలనీ కూడా బ్రిటిష్ ప్రభుత్వం కోరుతుందని పై పత్రిక తెలిపింది.

స్వాతంత్ర్యానికి, ఆత్మగౌరవానికి భంగకరమైన ఇలాంటి వైఖరిని ఈజిప్టు ప్రజలు ఏకగ్రీవంగా ఎదుర్కొన్నారు అందువల్లనే ఈజిప్టు ప్రధాని సిద్దీకీపాషా, తాను బ్రిటిష్ అభిమాని అయినప్పటికీ, కొత్త ఒడంబడిక కుదిరినా కుదరకపోయినా బ్రిటిష్ సే... వెంటనే తొలగిపోవాలనికోరకతప్ప... ఈజిప్టును సంపూర్ణ స్వాతంత్ర్య రాజ్యంగా భావించి వ్యవహరించాలంటున్నారు. యుద్ధం వచ్చినప్పుడే ఈజిప్టుప్రభుత్వంతో ఆలోచించి బ్రిటిష్ సేనలు రావాలి గాని, యుద్ధ పరిస్థితులేర్పడ్డాయని సాకుచెప్పి రాకూడదనిచెప్పారు.

నిమ్నజాతులు— సవర్ణుల తగాదా

బొంబాయి, మే 31

వర్లిప్రాంతంలోసవర్ణహిందువులకు నిమ్న జాతులకు జరిగినతగాదాలోమొత్తం 5 మంది చనిపోయారు.

6 మందికి బాకుపోట్లు తగిలాయి. పోలీసులు ఈసందర్భంలో 33 గురిని అరెస్టు చేశారు. మొత్తం 58 మంది గాయపడ్డారు. వర్లికి ఒకమైలులోఉన్న డిలిస్లీగ్ తగాదాలు ఆరంభమయ్యాయి.

షెడ్యూల్డుకాస్టు ఫెడరేషన్ కార్యదర్శి రాజభోజ్ నిమ్నజాతులకు రక్షణనివ్వాలని కాంగ్రెస్‌మంత్రులను కోరారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Moghlrajpuram, Bezwada
Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE